నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సూర్య 19వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 31 అక్టోబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 10

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, బహుళ పక్షం, కార్తీక మాసం దశమి తె.3.42 వరకు, ధనిష్ఠ మ.2.35, వర్జ్యం రా.9.45 నుంచి 11.21 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.04 వరకు తిరిగి మ.12.14 నుంచి 1.01 వరకు

## అభివృద్ధి చేయని పార్టీలు
# మనకెందుకు?

● ఆర్జేడీ-కాంగ్రెస్‌లది '5-కే' సర్కార్ అంటూ విమర్శలు ● బయటకు కలిసి ఉన్నట్టు కనిపించినా అంతర్గతంగా కొట్లాడుకునే నేతలు ● బీహార్‌ను ఆర్జేడీ-కాంగ్రెస్ ఎప్పటికీ అభివృద్ధి చేయలేవు : బీహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



6లో

ఆర్జేడీ, కాంగ్రెస్ బిహార్‌ను ఎప్పటికీ అభివృద్ధి చేయలేవని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆ పార్టీలు దశాబ్దాలుగా బిహార్‌ను పాలించినా కేవలం ద్రోహం, తప్పుడు వాగ్దానాలు మాత్రమే ఇచ్చాయని ఆరోపించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముజఫర్‌పూర్‌లో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, ఆర్జేడీ-కాంగ్రెస్‌పై ఈ మేరకు విరుచుకుపడ్డారు. రెండు పార్టీల మధ్య ఉన్న సంబంధం నీళ్లు, నూనె లాంటిదని విమర్శించారు. 'బిహార్ మధురమైన భాషను, సంస్కృతిని ప్రపంచంలోని ప్రతి మూలకు వ్యాప్తి చేయడం, గౌరవాన్ని పెంచడం, అభివృద్ధి చేయడం ఎన్డీఏ, బీజేపీకి అతి పెద్ద ప్రాధాన్యత. వికసిత్ భారత్ కోసం వికసిత్ బిహార్ చాలా అవసరం.

## రూటు మార్చారని బీమా ఇవ్వరా?




● ప్రమాద బాధితుడి పరిహారం నిలపకూడదు ● మీరు వాహన యజమాని నుంచి రికవరీ చేసుకోండి ● సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

వివరాలు-6లో

## యువతకు ఉద్యోగాల గేట్ వేగా
# 'నైపుణ్యం' పోర్టల్

● ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు ● నైపుణ్యాభివృద్ధితో పాటు ఉన్నత విద్యకు సహకారం ● శిక్షణ పూర్తయితే స్కిల్ టెస్టింగ్, ధృవపత్రాల జారీ ● ఆర్టీఐహెచ్‌తో విద్యార్థుల ఆవిష్కరణల అనుసంధానం ● నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు


వివరాలు-2లో



యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూనే, వారి ఉన్నత విద్యకు సహకరించేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే వారి కోసం రూపొందించిన 'నైపుణ్యం' పోర్టల్ ఉద్యోగాల గేట్ వేగా ఉండాలని అధికారులకు సూచించారు. 2029 కల్లా 20 లక్షలు ఉద్యోగాలు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని సాకారం చేసేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇకపై ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించాలని అధికారులను సీఎం ఆదేశించారు. నవంబర్‌లో జరిగే భాగస్వామ్య సదస్సులోగా 'నైపుణ్యం' పోర్టల్ ప్రారంభించి, అందుబాటులోకి తీసుకురావాలని సీఎం సూచించారు.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు

● ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించినా.. దక్కని ఫలితం ● సెన్సెక్స్ 592.67 పాయింట్లు నిఫ్టీ 176.05 పాయింట్లు నష్టం ● డాలరుతో రూపాయి మారకం విలువ రూ 88.70లు



5లో

## ట్రంప్ వ్యాఖ్యలను ఖండించే ధైర్యం లేదా

● అదానీ, అంబానీ, ప్రధానిదే భారత్ అనుకుంటున్నారు ● నలంద ఎన్నికల ర్యాలీలో రాహుల్ గాంధీ ● ప్రధాని మోడీపై విమర్శల వర్షం



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## గత 6 నెలల్లో వైద్యం, ఓపీ మరియు
# ఐపి సేవల్లో పురోగతి

● 42 నిమిషాల నుండి 26కు తగ్గిన ఓపీ సేవల సమయం ● నూతన మూల్యాంకన వ్యవస్థ ద్వారా జిల్లాలకు ర్యాంకులు ● అగ్రస్థానంలో తూర్పుగోదావరి, కడప, తిరుపతి జిల్లాలు ● వెనుకబడ్డ వైఎస్సార్, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాలు ● గత 6 నెలల పనితీరును సమగ్రంగా సమీక్షించిన మంత్రి ● నిరంతర పర్యవేక్షణ సత్ఫలితాలిస్తోందన్న మంత్రి సత్యకుమార్ యాదవ్



2లో

కూటమి ప్రభుత్వం జూన్ 2024లో అధికారంలోకొచ్చినప్పట్నించి ప్రభుత్వ వైద్య రంగాన్ని మెరుగుపరచడానికి చేపట్టిన ప్రయత్నాలు సానుకూల ఫలితాల్ని ఇస్తున్నాయని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) మొదటి 6 నెలల్లో (ఏప్రిల్-సెప్టెంబర్) ఈ దిశగా చేసిన ప్రయత్నాలు, మార్పులను ఉన్నతాధికారులతో మంత్రి సమగ్రంగా సమీక్షించారు.

## రీల్ హీరో కాదు...
# రియల్ హీరో


● స్టార్ డమ్..ప్రోటోకాల్ పక్కన పెట్టిన ఉప ముఖ్యమంత్రి ● మోకాలు వరకు ఫ్యాంట్ మడత పెట్టి బురద నీటిలో రైతులతో పరిశీలన ● ఆదుకుంటానని హామీ



2లో

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ రీల్ హీరో కాదు. రియల్ హీరో అనే విషయాన్ని గతంలో అనేకసార్లు నిరూపించారు. గిరిజన ప్రాంతాల పర్యటనలో గిరిజనులతో కలిసి బురదలో ప్రయాణం చేశారు. ఆ ప్రయాణం తరువాత బురద రోడ్లు తారు రోడ్లు అయ్యాయి. గిరిజన మహిళల కాళ్లకు చెప్పులు వచ్చాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ ప్రజాప్రతినిధి గిరిజన ప్రాంతాల్లోని మారు మూల ప్రాంతాల్లో పర్యటించలేదు.

## అంతా ఇంతే!



మళ్లీ వస్తుందా సార్...

## పర్చూరులో జలవిలయం..
# అండగా మేమున్నాం

● ప్రజలకు భరోసా.. తక్షణ చర్యలకు ఆదేశాలు ● మిగిలిన బర్లీ కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటాం ● వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రులు పార్థసారథి, గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి

మొంథా తుఫాను ప్రభావంతో బాపట్ల జిల్లాలోని పర్చూరు నియోజకవర్గం తీవ్రంగా దెబ్బతింది. పలు గ్రామాలు వరద ముంపుకు గురై ఇళ్లు, పంట పొలాలు నీటమునిగిపోయాయి. రోడ్లు, కాలువలు దెబ్బతిన్నాయి. పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించడానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కలిసి గురువారం వరద ప్రభావిత ప్రాంతాలను పర్యటించారు.



2లో

## రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయా..?

● ఇక డైరెక్ట్‌గా కాంట్రాక్టర్‌కే ఫోన్ చేయొచ్చు! ● ఇక నుంచి కాంట్రాక్టర్, సెక్రటరీ, ఇంజినీర్ల పేర్లు, నంబర్లతో బోర్డులు ● మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



6లో

దేశంలో రోడ్ల ఆధ్వాన్న నిర్వహణపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున దుమారం చెలరేగుతున్న నేపథ్యంలో కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు.

## చైనాపై ఆంక్షల సడలింపులు

● జిన్‌పింగ్‌తో ట్రంప్ చర్చలు ● ఆ వెంటనే టారిఫ్‌ల నుంచి చైనాకు ఊరట..! ● చైనాపై టారిఫ్‌లను 10 శాతం మేర తగ్గిస్తున్నట్టు ట్రంప్ ప్రకటన



6లో


## బాధితులు పూర్తిగా
# కోలుకోనేలా చర్యలు

● సాధారణ జీవితాన్ని కొనసాగించేలా చూస్తాం ● రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టింది ● మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయులు



2లో


తుఫాను ప్రభావ పరిస్థితి నుంచి బాధితులు పూర్తిగా కోలుకొని సాధారణ జీవితాన్ని కొనసా గించేలా అవసరమైన అన్ని చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిం దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు.



మీరు ఉనికిలో ఉండాలని కోరుకునే వాటిని సృష్టించండి."
- జేన్ ఆస్టెన్



"మీ మనస్సులోని భయాల ద్వారా నెట్టబడకండి. మీ హృదయంలోని కలల ద్వారా నడిపించబడండి."
- రాయ్ టి. బెన్నెట్



"రేఖల వెలుపల రంగు వేయండి. ప్రపంచానికి మీ క్రూరమైన ఆలోచనలు అవసరం."
- జార్జ్ ఆర్వెల్

# యువతకు ఉద్యోగాల గేట్ వేగా 'నైపుణ్యం' పోర్టల్

● ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు ● నైపుణ్యాభివృద్ధితో పాటు ఉన్నత విద్యకు సహకారం ● శిక్షణ పూర్తయితే స్కిల్ టెస్టింగ్, ధృవపత్రాల జారీ ● ఆర్టీఐహెచ్‌తో విద్యార్థుల ఆవిష్కరణల అనుసంధానం ● నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, అక్టోబర్ 30 : యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూనే, వారి ఉన్నత విద్యకు సహకరించేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే వారి కోసం రూపొందించిన 'నైపుణ్యం' పోర్టల్ ఉద్యోగాల గేట్ వేగా ఉండాలని అధికారులకు సూచించారు. 2029 కల్లా 20 లక్షలు ఉద్యోగాలు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని సాకారం చేసేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇకపై ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించాలని అధికారులను సీఎం ఆదేశించారు. నవంబర్‌లో జరిగే భాగస్వామ్య సదస్సులోగా 'నైపుణ్యం' పోర్టల్ ప్రారంభించి, అందుబాటులోకి తీసుకురావాలని సీఎం సూచించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన వారికి ఇక నుంచి అధికారికంగా ధ్రువపత్రాలు జారీ చేయాలన్నారు. గురువారం సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు సమీక్షకు హాజరయ్యారు. నైపుణ్యం పోర్టల్, జాబ్ డ్యాష్ బోర్డ్, వివిధ కోర్సులు, ఉద్యోగావకాశాలు తదితర అంశాల గురించి సమీక్షలో చర్చించారు.

**క్లస్టర్ల ఆధారంగా నైపుణ్య శిక్షణ : లోకేష్**

క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా ప్రయత్నిస్తున్నామని... స్పేస్, ఆక్వా, క్వాంటం లాంటి రంగాల్లో సంస్థలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ చేపట్టినట్టు మంత్రి లోకేష్ ముఖ్యమంత్రికి తెలిపారు. మొత్తం 15 క్లస్టర్ల ద్వారా పరిశ్రమలకు మానవ వనరుల్ని అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని సీఎంకు వివరించారు. ఈ విధానంపై ఆస్ట్రేలియాలో అధ్యయనం చేసి అమలు చేస్తున్నామన్నారు. దేశ విదేశాల్లో ఉద్యోగాలు ఎక్కడ లభిస్తున్నాయో అందరికీ తెలిసేలా నైపుణ్య పోర్టల్ అభివృద్ధి చేయడమే కాకుండా... నైపుణ్య కల్పనలో దేశ, విదేశాలకు చెందిన సంస్థలను సంప్రదించాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. విశ్వవిద్యాలయాలు, జాతీయ-అంతర్జాతీయ విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఏ లబ్ది పొందకుండా నిరుద్యోగులుగా ఉన్నవారికి ప్రయోజనం చేకూర్చేలా నైపుణ్యం పోర్టల్ తీర్చిద్దాలన్నారు. అభ్యర్థులు ఏ రంగంలో తమకు ఉద్యోగం, ఉపాధి కావాలని కోరుకుంటున్నారో... ఆ అవకాశాన్ని పొందేలే వివరాలు పోర్టల్‌లో పొందుపరచాలని సీఎం సూచించారు.

**అన్ని శాఖలు, విభాగాల డేటా అనుసంధానం :**

ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 1,44,000 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నైపుణ్యం పోర్టల్ నుంచి ఏఐ ద్వారా అభ్యర్థులు తమ రెజ్యూమ్ రూపొందించుకునే వెసులుబాటు కల్పించినట్టు వెల్లడించారు. వాట్సప్ ద్వారా ఉద్యోగావకాశాల గురించి సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అన్ని శాఖలు, విభాగాల డేటా బేస్ సమీకృతం చేసి నిజమైన నిరుద్యోగులను గుర్తిస్తున్నామని అధికారులు వివరించారు. ఎక్కడ, ఏ రంగంలో శిక్షణ అందిస్తున్నాం, జాబ్ మేళాలు ఏ ప్రాంతంలో నిర్వహిస్తున్నాం, ఏయే సంస్థల్లో ఎలాంటి ఉద్యోగ ఖాళీలు ఉన్నాయనే దానిపై పోర్టల్ నుంచి అభ్యర్థులకు సమాచారం అందేలా తీర్చిదిద్దామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఉద్యోగార్థులు ఇంటర్వ్యూలకు సిద్ధమయ్యేలా ఏఐ సిమ్యులేటర్ సైతం నైపుణ్యం పోర్టల్‌లో అందుబాటులో ఉందన్నారు.

**విదేశీ భాషల్ని నేర్చుకునేలా శిక్షణ**

'పోర్టల్‌లో ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, ఇంజినీరింగ్ కళాశాలలు, యూనివర్సిటీలు, వివిధ విద్యా సంస్థలతో పరిశ్రమలు, సంస్థలను అనుసంధానించాలి. విద్యా సంస్థలకు ఫ్యూచర్ ట్రెండ్స్ తెలిసేలా చేయాలి. ప్లేస్మెంట్ వివరాలనూ ట్రాకింగ్ చేసేలా ఉండాలి. స్కిల్ టెస్టింగ్‌కు కూడా అవకాశం కల్పించాలి. పాఠశాల స్థాయిలో విద్యార్థుల నూతన ఆవిష్కరణలను మరింత ఉన్నతీకరించేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అనుసంధానించాలి. విదేశాల్లో ఉద్యాగావకాశాలు సులభంగా పొందేందుకు వీలుగా ఆయా దేశాల స్థానిక భాషలను నేర్చుకునేలా శిక్షణ అందించాలి. ఏపీ ఎన్ఆర్టీ ద్వారా ఉద్యోగ సమాచారం పొందేలా చూడాలి. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఏపీలో యువత అందరికీ ఏ రంగంలో నైపుణ్యం కావాలో దానికి సంబంధించిన శిక్షణ... అలాగా ప్రస్తుతమున్న సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునేలా పున:శిక్షణ, ఉత్తమ శిక్షణ అందించాలి.' అని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

# రీల్ హీరో కాదు...రియల్ హీరో

● స్టార్ డమ్..ప్రోటోకాల్ పక్కన పెట్టిన ఉప ముఖ్యమంత్రి ● మోకాలు వరకు ఫ్యాంట్ మడత పెట్టి బురద నీటిలో రైతులతో పరిశీలన ● ఆదుకుంటానని హామీ



ఎం.గణేశ్, ఏపీ స్టేట్ బ్యూరోఇన్చార్జి : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ రీల్ హీరో కాదు. రియల్ హీరో అనే విషయాన్ని గతంలో అనేకసార్లు నిరూపించారు. గిరిజన ప్రాంతాల పర్యటనలో గిరిజనులతో కలిసి బురదలో ప్రయాణం చేశారు. ఆ ప్రయాణం తరువాత బురద రోడ్లు తారు రోడ్లు అయ్యాయి. గిరిజన మహిళల కాళ్లకు చెప్పులు వచ్చాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ ప్రజాప్రతినిధి గిరిజన ప్రాంతాల్లోని మారు మూల ప్రాంతాల్లో పర్యటించలేదు. అక్కడి సమస్యలను పట్టించుకున్నదీ లేదు. అయితే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ గిరిజన ప్రాంతాల్లో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్నప్పటికీ పర్యటించారు. నిఘా సంస్థలు అభ్యంతర వ్యక్తం చేసినా, దానిని పట్టించుకోలేదు. చెప్పులు లేకుండా తనతో పర్యటించిన గిరిజన మహిళల బాధలను స్వయంగా చూశారు. అమరావతి వచ్చిన వెంటనే రహదారి సౌకర్యం లేని ప్రాంతాలకు ఆ సౌకర్యం కల్పించారు. చెప్పులు లేని గిరిజన మహిళలకు తన సొంత నిధులతో చెప్పులు కొనుగోలు చేసి పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఓట్లు వేయడమే కాని తమ ప్రాంత శాసన సభ్యుడిని నేరుగా చూసిన దాఖలాలు ఆ ప్రాంత గిరిజనులకు కలగలేదు. అయితే స్టార్ డమ్ కలిగిన పవన్ స్టార్ ఆ ప్రాంతంలో సామాన్యుని వలే పర్యటించి అక్కడి వారిని ఆశ్చర్య పరిచారు. ఈ తరహా సంఘటన కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలో గురువారం చోటుచేసుకుంది. అక్కడ గిరిజన మహిళలు, గిరిజనులు ఉంటే ఇక్కడ మొంథా తుపాను బాధితులున్నారు. నీటిలో మునిగిన వరి పంటను, ఇప్పుడిప్పుడే పాలుపోసుకుంటున్న వరి గింజలను రైతులు చూపించారు. పంట చేతికి అంది రావడానికి మరో నెల రోజుల సమయం పడుతుందని, ఇప్పటికి తామంతా ఎకరానికిరూ.20 వేలకుపైగానే ఖర్చు చేశామని ఆవే దన వ్యక్తం చేశారు. మిగిలిన ప్రజాప్రతినిధులు, మంత్రుల పర్యటనల వలే రైతులు తమ పంట పొలాల్లోని వరి పనలను గట్టు మీదుకు తీసుకువచ్చి ఉప ముఖ్యమంత్రికి చూపించారు. అయితే సమస్యను సమగ్రంగా తెలుసుకునేందుకు, నేరుగా చూసేందుకు పవన్ కళ్యాన్ తన ఫ్యాంట్ ని మోకాలు వరకు మడిచి రైతులతోపాటు పంట పొలాల్లోకి అడుగు పెట్టారు. రైతులతోపాటు బురదలో పంట పొలాలను పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రితోపాటు మిగిలిన ప్రజాప్రతినిధులు తప్పని సరి పరిస్థితుల్లో పంట పొలాల్లోకి అడుగు పెట్టి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరి, శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ఇతర అధికారులు పవన్ తోపాటు పంట పొలాల్లోకి దిగి పరిస్థితులను పరిశీలించారు.

# గత 6 నెలల్లో వైద్యం, ఓపీ మరియు ఐపి సేవల్లో పురోగతి



● 42 నిమిషాల నుండి 26కు తగ్గిన ఓపీ సేవల సమయం ● నూతన మూల్యాంకన వ్యవస్థ ద్వారా జిల్లాలకు ర్యాంకులు ● అగ్రస్థానంలో తూర్పుగోదావరి, కడప, తిరుపతి జిల్లాలు ● వెనుకబడ్డ వైఎస్సార్, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాలు ● గత 6 నెలల పనితీరును సమగ్రంగా సమీక్షించిన మంత్రి ● నిరంతర పర్యవేక్షణ సత్ఫలితాలిస్తోందన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, అక్టోబర్ 30 : కూటమి ప్రభుత్వం జూన్ 2024లో అధికారంలోకొచ్చినప్పట్నించి ప్రభుత్వ వైద్య రంగాన్ని మెరుగుపరచడానికి చేపట్టిన ప్రయత్నాలు సానుకూల ఫలితాల్ని ఇస్తున్నాయని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) మొదటి 6 నెలల్లో (ఏప్రిల్-సెప్టెంబర్) ఈ దిశగా చేసిన ప్రయత్నాలు, మార్పులను ఉన్నతాధికారులతో మంత్రి సమగ్రంగా సమీక్షించారు. వివిధ శాఖల పనితీరు, పథకాల అమలుకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని తెప్పించుకున్న మంత్రి అనుకూల, ప్రతికూల అంశాల్ని నిశితంగా గమనించారు. గతేడాది అధికారంలోకొచ్చిన వెంటనే వైద్యారోగ్య రంగంలో నెలకొన్న పరిస్థితుల్ని గమనించి, ప్రభుత్వం చేపట్టిన దిద్దుబాటు చర్యల ఫలితాలపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. నిరంతరం పర్యవేక్షణతో వ్యవస్థలో జవాబుదారితనం కోసం చేసిన కృషి మంచి ఫలితాల్ని ఇవ్వడం పట్ల ఒక ప్రకటనలో మంత్రి హర్షాన్ని వ్యక్తం చేశారు. అయితే వ్యవస్థ పూర్తి ప్రక్షాళన కోసం చేయాల్సినది ఇంకా చాలా ఉందని, ఈ దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అన్నారు. వైద్య సిబ్బంది హాజరు, ఓపీ మరియు ఐపి సేవల్లో పురోగతి, డయాగ్నొస్టిక్ సేవల రాశిలో ప్రగతి, ఆరోగ్య పథకాల అమలులో వచ్చిన మార్పు ఆశాజనకంగా ఉన్నాయని మంత్రి అన్నారు.

**మొదటిసారిగా మూల్యాంకన వ్యవస్థ**

అధికారంలోకొచ్చినప్పట్నించి గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా సంక్రమించిన లోపాలు, సమస్యలను సవరించడంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టి పెట్టారు. క్రమశిక్షణారాహిత్యం, జవాబుదారితనం లోపించడంపై ఆందోళన చెందిన మంత్రి మార్పుకోసం వివిధ విభాగాల పనితీరు, పథకాల అమలు మదింపు కోసం ఒక పటిష్టమైన, సమగ్రమైన మూల్యాంకన వ్యవస్థను గతేడాది నవంబరులో ప్రవేశపెట్టారు. దీని ఆధారంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి 6 నెలల కాలంలో వివిధ జిల్లాల పనితీరు, పథకాల అమలు, డివిజన్లకు ర్యాంకులివ్వాలని మంత్రి ఆదేశించారు. ఈ మూల్యాంకనం ఆధారంగా వాటిని మంత్రి సమీక్షించారు.

**వైద్య సిబ్బంది హాజరు**

ఈ 6 నెలల కాలంలో ప్రభుత్వ వైద్యులు, ఇతర సిబ్బంది హాజరు ఈ ఏడాది ఏప్రిల్‌లో 83 శాతం నుంచి సెప్టెంబరు నాటికి 92 శాతానికి పెరిగినట్లు గమనించిన మంత్రి హర్షాన్ని వెలిబుచ్చారు. ఈ కాలంలో సగటు హాజరు 87 శాతంగా నమోదైంది. నర్సులు, పారా మెడికల్ సిబ్బంది హాజరు 90 శాతానికి పైగా ఉండగా...వైద్యుల హాజరు 82 శాతం మాత్రమే ఉండటాన్ని గమనించిన మంత్రి తగు చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారుల్ని ఆదేశించారు.

**జిజిహెచ్‌లలో హాజరు**

డాక్టర్లు, ఇతర సిబ్బంది హాజరులో విశాఖపట్నంలోని కెజిహెచ్( 93.13 శాతం) , కర్నూలు జిజిహెచ్( 92.71 శాతం), రాజమహేంద్రవరం జిజిహెచ్(91.46 శాతం) హాజరుతో అగ్రస్థానంలో నిలిచాయి. తక్కువ హాజరు నమోదైన జిజిహెచ్‌లుఃనెల్లూరు జిజిహెచ్(66.44 శాతం), ఏలూరు జిజిహెచ్(76.30 శాతం), గుంటూరు జిజిహెచ్(77.84 శాతం). హాజరు విషయంలో తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర మెడికల్ కాలేజీ (100 శాతం), కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజ్(99.92 శాతం), విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీ (95.30 శాతం)తో ముందు వరుసలో ఉన్నాయి. దాదాపు 80 శాతం హాజరుతో విజయవాడలోని సిద్దార్థ మెడికల్ కాలేజీ, శ్రీకాకుళంలోని ప్రభుత్వ వైద్య కళాశాల మరియు గుంటూరు జిఎంసి వెనుకబడ్డాయి. కొత్తగా స్థాపించిన 6 ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో హాజరుపై దృష్టి పెట్టాలని మంత్రి అన్నారు. డిఎంఇ మరియు అనుబంధ సంస్థలు, నర్సింగ్ కళాశాలల్లో హాజరు తక్కువగా ఉండడంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

**త్వరగా ఓపీ సేవలు**

ఈ 6 నెలల కాలంలో 20 శాతానికి పైగా వృద్ధితో ప్రభుత్వ వైద్య శాలల్లో మొత్తం 4 కోట్లకు పైగా ఓపీ సేవలు అందించబడ్డాయి. ముఖ్యంగా ఓపీ సేవలందించడానికి ఇంతకుముందు సగటున రోగికి 42 నిమిషాలు పట్టగా ఈ సమీక్షా కాలంలో అది 26 నిమిషాలకు తగ్గడంపై మంత్రి సంతోషాన్ని వెలిబుచ్చారు. ఓపీ మరియు అభా రిజిస్ట్రేషన్ కౌంటర్లను ఈ కాలంలో భారీగా పెంచడం వల్ల ఇది సాధ్యమైందని ఆయన గమనించారు. 2024లో జిజిహెచ్‌ల్లో కేవలం 80 ఓపీ కౌంటర్లు మాత్రమే ఉండగా ఈ ఏడాది సెప్టెంబరు నాటికి అవి 150కి పెరిగాయి. అభా కౌంటర్లు 53 నుండి 116కు పెరిగాయి. ఈ సమీక్షా కాలంలో మొత్తం 2.50 కోట్ల మేరకు ఎక్స్ రే, అల్ట్రాసౌండ్, ఇసిజి మరియు ల్యాబ్ టెస్టులు చేయబడ్డాయి. ఈ విషయంలో 6.10 శాతం వృద్ధి నమోదైంది.

**జిల్లాల పనితీరు**

పలు నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌ఎం) పథకాల అమలులో తూర్పు గోదావరి, కడప, తిరుపతి జిల్లాలు అగ్రస్థానంలో నిలవగా అల్లూరి సీతారామరాజు, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాలు వెనుకబడ్డాయి. డివిజన్ల పనితీరు ప్రకారం డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం, మాతా శిశు ఆరోగ్య విభాగం అగ్రస్థానంలో నిలవగా అసంక్రమణ వ్యాధుల విభాగం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం(ఆర్‌బిఎస్కే) వెనుకబడినట్లు మంత్రి గమనించారు. డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం కింద టిబి, కుష్టు, హెపటైటిస్, వ్యాధులు ప్రబలడంపై నిఘా, అంధత్వ నివారణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ దిశగా సత్ఫలితాలను సాధించడంపై మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

అసంక్రమిక వ్యాధులకు సంబంధించి భారీ స్థాయిలో స్క్రీనింగ్ జరుగుతున్నా ఈ వ్యాధులబారిన పడిన వారికి తగు చికిత్సలు అందించడంలో లోపం కనపడుతోందని, దీనిని సవరించాలని మంత్రి ఆదేశించారు. మొదటిసారిగా చేపట్టిన మూల్యాంకన వ్యవస్థ ఫలితాల ఆధారంగా వెల్లడైన లోపాలను సరిదిద్దుకోడానికి తగు చర్యలు చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.

# పర్చూరులో జలవిలయం.. అండగా మేమున్నాం

● ప్రజలకు భరోసా.. తక్షణ చర్యలకు ఆదేశాలు ● మిగిలిన బర్లీ కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటాం ● వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రులు పార్థసారథి, గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి



అమరావతి, అక్టోబర్ 30 : మొంథా తుఫాను ప్రభావంతో బాపట్ల జిల్లాలోని పర్చూరు నియోజకవర్గం తీవ్రంగా దెబ్బతింది. పలు గ్రామాలు వరద ముంపుకు గురై ఇళ్లు, పంట పొలాలు నీటమునిగిపోయాయి. రోడ్లు, కాలువలు దెబ్బతిన్నాయి. పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించడానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కలిసి గురువారం వరద ప్రభావిత ప్రాంతాలను పర్యటించారు. వరదలతో తీవ్రంగా ప్రభావితమైన పర్చూరు, కారంచేడు, చిన్నగంజాం మండలాల్లో రోడ్లు, పంటలను పరిశీలించిన వారు రైతులకు ప్రజలకు అండగా ఉంటామని ముందుకు సాగారు. గ్రామాల్లో ప్రజల పరిస్థితిని తెలుసుకొని వారికి భరోసా ఇచ్చారు. "ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని ఎవరూ ఆందోళన చెందకండి" అని మంత్రులు ఎమ్మెల్యే ఏలూరి హామీ ఇచ్చారు. రైతుల సమస్యలపై స్పందన పర్యటనలో అన్నంబొట్లపాలెం రైతులు తమ గ్రామానికి కలిసే బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి వెంటనే స్పందిస్తూ, రహదారుల శాఖ అధికారులతో చర్చించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.తిమ్మరాజుపాలెం వద్ద పైపులు నిర్మాణం తక్షణం ప్రారంభించాలని మంత్రి, ఎమ్మెల్యే ఏలూరిలు ఆదేశించారు. అలాగే, పర్చూరు సబ్‌స్టేషన్ వద్ద డ్రైనేజ్ పైపులు ఏర్పాటు చేయాలని రైతుల వినతిని పరిశీలించి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. పిడుగురాళ్ల ఓడరేవు హైవేకి సైడ్ డ్రెయిన్ నిర్మాణానికి ప్రభుత్వం దృష్టి సారించాలని నేతలు కోరారు. గర్నపూడి వద్ద బ్రిడ్జి నిర్మాణానికి స్థానిక నాయకులు వినతి చేశారు. దీనిపై మంత్రులు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు. అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్ల కొత్త ప్రణాళికలు పిడుగురాళ్ల ఓడరేవు హైవేపై రెండు అండర్‌పాస్‌ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రులు సూచించారు. నాగులపాలెం కారంచేడు హైవే వద్ద సర్వీస్ రోడ్లలో అవసరమైన చోట బ్రిడ్జిలు నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. అలాగే, కే.డబ్ల్యూ.డి. యుటీ నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. పొగాకు మండెల పరిశీలన నాగులపాలెం, పర్చూరు ప్రాంతాల్లో పొగాకు మండెలను మంత్రులు కొలుసు పార్థసారథి,గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ల బృందం పరిశీలించింది. రైతులతో చర్చించి, వానల వల్ల సంభవించిన నష్టాన్ని అంచనా వేయాలని వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రితో మాట్లాడి తక్షణమే మిగిలిన పొగాకును కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల కష్టాలు నివారించడమే లక్ష్యం "ప్రభుత్వం ప్రతి రైతు, ప్రతి కుటుంబంతో ఉంది. పర్చూరు వంటి వరద ప్రభావిత ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారాలు తీసుకురావడం మా కర్తవ్యం" అని మంత్రి పార్థసారథి ,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై సీఎం చంద్రబాబు వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు. అభివృద్ధి, రక్షణ రెండూ సమాంతరంగా కొనసాగిస్తాం" అన్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రత్యక్ష పరిశీలన మంత్రుల బృందం పర్చూరు, కారంచేడు మండలాల్లో పలు గ్రామాలను సందర్శించింది. పొలాల్లో నిల్వ నీరు, దెబ్బతిన్న కాలువలు, వాగులను పరిశీలించారు. వరద నీటితో పంటలు మట్టిలో కలిసిపోయిన రైతులను పరామర్శించారు. "రైతుల కష్టాలు మాకు తెలుసు... వారు నష్టపోయినంతవరకూ ప్రభుత్వం తోడుంటుంది" అని అన్నారు.

## రాష్ట్ర పండుగగా
# భక్త కనకదాస జయంతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస జయంతిని వచ్చే నెల ఎనిమిదో తేదీన రాష్ట్ర జయంతిగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్ర జయంతిని అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించనున్నామని, ఈ ఉత్సవానికి మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారని వెల్లడించారు. ఈ మేరకు గురువారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస తన కీర్తనలు, రచనలతో సమాజంలో అసమానతులపైనా, కుల వ్యవస్థపైనా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు కనకదాస చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. అటువంటి మహనీయుని జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం ఆనందకరమన్నారు. గతేడాది అనంతపురంలో భక్త కనకదాస రాష్ట్ర స్థాయి జయింతిని నిర్వహించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఈ ఏడాది అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో రాష్ట్ర స్థాయి భక్త కనకదాస జయంతిని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు రెండ్రోజుల్లో కూటమి ప్రభుత్వం విడుదల చేయనుందని తెలిపారు. వచ్చే నెల ఎనిమిదో తేదీన అన్ని జిల్లాల్లోనూ భక్త కనకదాస జయంతి నిర్వహించేలా ఆ ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొననున్నట్లు వెల్లడించారు.

**సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు**


అసంపూర్తిగా నిలిచిపోయిన బీసీ హాస్టళ్లు, గురుకులాల నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం రూ.60 కోట్లు మంజూరు చేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వం బీసీ హాస్టళ్లను గాలికొదిలేసిందన్నారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లించకపోగా, కనీసం హాస్టల్ మరమ్మతులకు కూడా రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. బీసీ బిడ్డల విద్యకు సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఇప్పటికే హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకంలో భాగంగా ఇంటిలో ఎంతమంది విద్యార్థులకు అందరికీ ఆ పథకాన్ని వర్తింపజేశామన్నారు. హాస్టళ్లలో భద్రతకు సీసీ కెమెరాలు, పరిశుద్ధమైన తాగునీటి కోసం వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామన్నారు. గురుకుల పాఠశాలల్లో పే ఫోన్లు ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు తల్లిదండ్రులతో విద్యార్థులకు ఫోన్ లో మాట్లాడే అవకాశం కల్పించామన్నారు. బీసీ హాస్టళ్ల నిర్మాణాలకు రూ.60 కోట్లు మంజూరు చేయడం ద్వారా సీఎం చంద్రబాబు బీసీ పక్షపాతి అని మరోసారి రుజువైందని ఆ ప్రకటనలో మంత్రి సవిత తెలిపారు.

## జగన్ రెడ్డి మళ్లీ అబద్ధాలతో
# ప్రజలను మోసం చేస్తున్నారు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి మళ్లీ అబద్ధాల తుపాను సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని వ్యవసాయ, సహకార, ఉద్యాన, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. తుఫాను ప్రభావం, పంటల నష్టంపై మాట్లాడే ముందు జగన్ తన పాలనలో రైతులకు చేసిన అన్యాయాలను గుర్తు చేసుకోవాలని మంత్రి సూటిగా ఎద్దేవా చేశారు. రైతు సంక్షేమం పేరుతో మాట్లాడే హక్కు జగన్ రెడ్డికి లేదు. ఆయన పాలనలోనే రైతులు కష్టాల బాట పట్టారు. ఉచిత పంట బీమా పేరుతో కోట్ల రూపాయల మోసం జరిగింది. బీమా కోసం రైతులు నెలల తరబడి తిరిగినా, ఒక్కరూపాయి పరిహారం కూడా అందలేదు. ఇప్పుడు బేషరతుగా బీభత్స గణాంకాలు చెప్పి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు అని మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. జగన్ పేర్కొన్న ఇ-క్రాప్, ఆర్బీకే, సచివాలయ వ్యవస్థలు కేవలం రాజకీయ ప్రదర్శనలేనని, నేల మీద వాటి ఫలితం శూన్యమని మంత్రి తేల్చిచెప్పారు. మీ పాలనలో రైతులు నష్టపోయినా, పరిహారం ఇవ్వలేదు. మిర్చి, మామిడి, పొగాకు కొనుగోళ్లు చేస్తామన్నారు కానీ ఒక్క రూపాయి చెల్లించలేదు. రైతుల చెమటను చెల్లని వాగ్దానాలతో తుడిచిన పాలన జగన్‌దే అని మంత్రి విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో త్వరితగతిన అంచనా పనులు జరిపి, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీలు, తక్షణ సహాయ చర్యలు, బీమా పరిహారాలు అందజేస్తోందని మంత్రి తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో రైతు కష్టానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. మాటలు కాదు చర్యలతో మేము నిరూపిస్తున్నాం అని ఆయన స్పష్టం చేశారు. రైతు కష్టసుఖాల్లో అండగా నిలవడం కూటమి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు అమ్ముడవుతున్న పంటలకు వెంటనే మార్కెట్ జోక్యాన్ని అందించేందుకు ప్రభుత్వం 2025%-%26 సంవత్సరానికి రూ.300 కోట్లను బడ్జెట్‌లో మంజూరు చేసిందన్న విషయం జగన్ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఇప్పటివరకు సుమారు రూ.800 కోట్ల వరకు పంటల మద్దతు ధరల కోసం ఖర్చు పెట్టాం అని మంత్రి వివరించారు. వైసిపి హయాంలో 2020లో మిర్చీ ధర రూ.12,000 ఉన్నా, మద్దతు ధరగా రూ.7,000 మాత్రమే నిర్ణయించి, ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని మంత్రి మండిపడ్డారు. %ఎ.ణ%. బర్లీ పొగాకు ధరలు పడిపోయినప్పుడు ప్రభుత్వం రూ.271 కోట్లు వెచ్చించి 20 వేల మిలియన్ కిలోల కొనుగోలు నిర్ణయం తీసుకుందని, అదనంగా వచ్చిన పంట కూడా మేమే కొనుగోలు చేశామన్న విషయాన్ని జగన్ గుర్తు పెట్టుకోవాలని అన్నారు. కోకో ధరలు తగ్గడంతో కిలోకు ?50 చొప్పున చెల్లించాం. తోతాపూరి మామిడి ధరలు తగ్గినప్పుడు ?260 కోట్లు వెచ్చించి ప్రతి కిలోకు అదనంగా ?4 చొప్పున చెల్లించాం. టమాటా రైతులకు ధరలు పెరిగినప్పుడు వినియోగదారులకు సరసమైన ధరలు అందించడానికి ?8 కోట్లు వెచ్చించి రైతుల వద్ద నుండి 1781 మెట్రిక్ టన్నులు సేకరించి రైతు బజార్ల ద్వారా విక్రయించాం. అలాగే ధరలు తగ్గినప్పుడు ?3.25 కోట్లతో సుమారు 2800 మెట్రిక్ టన్నుల టమాటా కొనుగోలు చేసి రైతులకు ఉపశమనం కలిగించాం.

# బాధితులు పూర్తిగా కోలుకొనేలా చర్యలు



అమరావతి- ఒంగోలుః తుఫాను ప్రభావ పరిస్థితి నుంచి బాధితులు పూర్తిగా కోలుకొని సాధారణ జీవితాన్ని కొనసాగించేలా అవసరమైన అన్ని చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. ఒంగోలు మండలం చెరువుకొమ్ముపాలెంలో ముంపునకు గురై పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందిన ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన బియ్యం, ఇతర నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమం గురువారం డీఎస్‌ఓ పద్మశ్రీ అధ్యక్షతన ఆ గ్రామంలో జరిగింది. మంత్రితోపాటు స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, పౌరసరఫరాల శాఖ ఎం.డి. ఢిల్లీ రావు, జాయింట్ కలెక్టర్ .ఆర్. గోపాలకృష్ణ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తుఫానుకు ముందు నుంచే భారీ వర్షాలు కురిసాయన్నారు. ముఖ్యమంత్రి శ్రీ.నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ.కే. పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి శ్రీ.నారా లోకేష్, హోం మంత్రి శ్రీమతి వి.అనిత, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు నిరంతరం పరిస్థితిని సమీక్షించడంతో జిల్లాస్థాయిలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమై సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టడం వలన తుఫాను సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని చెప్పారు. అయినప్పటికీ లోతట్టు ప్రాంతాలలో ఉంటున్న ప్రజలు ముంపునకు గురికావడం వలన వారిని పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన అల్పాహారము, ఆహారము పెట్టి, వైద్య సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. బాధితులు తమ గృహాలకు వెళ్లిన తర్వాత వారి జీవనానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిత్యవసర వస్తువులను, ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు.



కష్టం మధ్యలో
అవకాశం ఉంది."ఎ
ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



"రేపటి సాక్షాత్కారానికి ఏకైక
పరిమితి నేటి మన సందేహాలు."
ఎ ఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్



"ఏదైనా జరగవచ్చు, మీ మనస్సు
స్వేచ్ఛగా ఉండనివ్వండి."ఎ
జువాంగ్జీ

# మొంథాతో నష్టపోయిన రైతుకు పరిహారం

● త్వరలోనే తడిచిన పొగాకు కొనుగోళ్లు ప్రారంభిస్తాం ● సీఎం చంద్రబాబు అప్రమత్తతో తప్పిన పెను ముప్పు
● తుఫానుతో దెబ్బతిన్న విద్యుత్ కనెక్షన్లు పూర్తిగా పునరుద్ధరణ ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి / పర్చూరు:మొంథా తుఫానుతో నష్టపోయిన రైతాంగానికి సత్వర పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో సహచర మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి మంత్రి గొట్టిపాటి తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. పర్చూరు నియోజకవర్గ పరిధిలోని అన్నంబట్లవారి పాలెం, గర్నపూడి, తిమ్మరాజుపాలెం, అగ్రహారం, పర్చూరు, పర్చూరు టౌన్ లోని నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం అద్దంకి నియోజకవర్గ పరిధి జే.పంగులూరు మండలంలోని బూదవాడ, కోటపాడు, కొండమూరు గ్రామాల్లోని పంట పొలాలను అధికారులతో కలిసి తిరిగారు. పొలాలకు వెళ్లి తుఫానుతో నష్టపోయిన వరి, వేరుశనగ, వంగ, పత్తితో పాటు పలు ఉద్యానవన పంటలను పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా పంటలకు జరిగిన నష్టాన్ని అధ్యయనం చేసి యుద్ధ ప్రాతిపదికన నష్టం అంచనా నివేదిక సమర్పించాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రియల్ టైంలో పర్యవేక్షించి అధికార యంత్రాంగంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలను అప్రమత్తం చేయడంతో పెనుముప్పు తప్పింది అని గొట్టిపాటి పేర్కొన్నారు. వాగులు, వంకలు పొంగి పొర్లడంతో పంటలు నాశనం అయ్యాయని, రైతాంగం తీవ్రంగా నష్ట పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలు, పొలాలు గడిచిన నాలుగు రోజులూ తుఫాను వరదతో నిండి పోయాయని తెలిపారు. అమ్మకాలు చేయడానికి ఇళ్లలో ఉంచిన పొగాకు తడిచిపోయిందని చెప్పారు. ముఖ్యమంత్రితో పాటు వ్యవసాయ మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి త్వరలోనే తడిచిన పొగాకు కొనుగోళ్లను ప్రారంభిస్తామని రైతులకు మంత్రి గొట్టిపాటి భరోసా ఇచ్చారు. బాధిత రైతులతో మాట్లాడిన మంత్రి గొట్టిపాటి... నష్టపరిహారం నివేదికను వెంటనే ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చారు. అదే విధంగా సాధ్యమైనంత త్వరగా తుఫాను నష్టానికి సంబంధించి పరిహారం రైతులకు అందిస్తామన్నారు. అద్దంకి పట్టణంలోని నాలుగవ వార్డులో పర్యటించిన మంత్రి గొట్టిపాటి అక్కడి ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గతంలో సరిగా పూడికలు తీయకపోవడంతో వాగులు, వంకలు పొంగి పొర్లాయని మంత్రి గొట్టిపాటి అసహనం వ్యక్తం చేశారు. పల్నాడు, అద్దంకి వంటి ఎగువ ప్రాంతాల నుంచి పర్చూరు, బాపట్ల వంటి దిగువ పల్లపు ప్రాంతాలకు వరద నీరు చేరి పంట పొలాలను ముంచెత్తాయని తెలిపారు. బాపట్ల, ప్రకాశం, మచిలీపట్నంతో పాటు ఉత్తరాంధ్రలోని ప్రాంతాలు తుఫానుతో పెద్ద ఎత్తున నష్ట పోయాయని ఆయన పేర్కొన్నారు. అందుకే క్షేత్ర స్థాయిలో అధికారులతో పర్యటించి నష్టం అంచనా



నివేదిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. చాలా ప్రాంతాల్లో కూలిపోయిన చెట్లను తొలగించి, విరిగిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గృహ అవసరాలకు పూర్తి స్థాయిలో ఇప్పటికే విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. వ్యవసాయ, ఆక్వా, ఇతర అవసరాలకు సంబంధించిన కనెక్షన్లను కూడా గురువారం సాయంత్రానికి చాలా వరకు సరి చేశామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు నేతలు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ పర్ఫెక్ట్ హ్యాండ్లింగ్

● తుఫాన్ సహాయక చర్యల్లో ప్రతిబింబించిన సీబీఎన్ మార్క్ ● ఆర్టీజీ సెంటర్ నుంచి రియల్ టైమ్‌లో పర్యవేక్షణ, పరిష్కారం
● ఫైవ్ పాయింట్ ఫార్ములాతో పని చేసిన టీమ్ ఆంధ్రప్రదేశ్ ● మానిటర్, అలెర్ట్, రెస్క్యూ, రిహాబిలిటేషన్, నార్మల్సీ వంటి అంశాలపై ఫోకస్ ● రక్షణ - సహాయక చర్యల్లో పూర్తి స్థాయిలో టెక్నాలజీ వినియోగం ● ప్రభుత్వ ముందస్తు చర్యలతో తగ్గిన ఆస్తి, ప్రాణ నష్టం ● క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితుల్ని పరామర్శించిన సీఎం చంద్రబాబు ● రాష్ట్ర సచివాలయం నుంచి ఆదేశాలు..గ్రామ స్థాయిలో తక్షణం అమలు ● ఐదు రోజుల పాటు రాత్రి పగలు పనిచేసిన అధికార యంత్రాంగం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మానిటరింగ్, అలెర్ట్, రెస్క్యూ, రిహాబిలిటేషన్, నార్మల్సీ. మొంథా తుఫాను విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని బృందం అమలు చేసిన పంచసూత్ర ప్రణాళిక ఇదే. తుఫాన్ హెచ్చరికలు వచ్చిన నాటి నుంచి నిరంతరం మానిటర్ చేసుకోవడం... ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగాన్ని.. ప్రజలను అలెర్ట్ చేయడం, నీట మునిగిన ప్రాంతాల్లో ఉన్న వారిని ఆదుకోవడం, వారికి పునరావాసం కల్పించడం.. తుఫాన్ తగ్గాక.. సాధారణ పరిస్థితులు తీసుకురావడం. మొంథా తుఫాన్ సమయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని బృందం ఈ అంశాలపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది. దీనికి పూర్తి స్థాయి టెక్నాలజీని జోడించడం, క్షేత్రస్థాయిలో మంత్రులు, అధికారులు, ఉద్యోగులతో కూడిన బృందాలతో సమర్థవంతంగా పని చేయించడంతో మొంథా తుఫాను వల్ల కలిగే నష్టాన్ని చాలా వరకు నివారించగలిగింది. ప్రకృతి విపత్తును నివారించే అవకాశం లేదు కాబట్టి...నష్టాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలనే లక్ష్యంతో టీం ఆంధ్రప్రదేశ్ పని చేసింది. ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించుకునే దిశగా ఐదు రోజుల పాటు రాత్రి–పగలు తేడా లేకుండా అధికార యంత్రాంగం పనిచేసింది. ఇదే ఇప్పుడు సత్ఫలితాలను ఇచ్చింది. మొంథా తుఫాన్ ప్రభావం రాష్ట్రం మీద ఎక్కువగా ఉంటుందనే వాతావరణ హెచ్చరిక రాగానే సీఎం చంద్రబాబు అలెర్ట్ అయ్యారు. తుఫాన్ కదలికలను నిరంతరం మానిటర్ చేసుకోవడం... ఏయే ప్రాంతాల్లో ఎక్కువ తుఫాన్ ప్రభావం ఉండొచ్చనే విషయాలపై మానిటరింగ్ చేసుకోవడం... ఆ దిశగా క్షేత్ర స్థాయిలో ఉన్న వారిని అలెర్ట్ చేస్తూ... మొంథా తుఫాన్ తీరాన్ని తాకినా... ప్రజల జీవితాలను తాకకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంది ప్రభుత్వం. కొద్దిపాటి ప్రభావం ఉంటుందనుకున్న ప్రాంతాల్లోని వారిని కూడా పునరావాస శిబిరాలకు తరలించారు. లక్ష మందికి పైగా ప్రజలను పునరావాస శిబిరాలకు తరలించి అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. క్షేత్ర స్థాయి నుంచి రియల్ టైంలో సమాచారాన్ని తీసుకోవడం.. దాన్ని విశ్లేషించడం... వాటిని ఆయా విభాగాల బాధ్యులకు చేరవేసి.. సమస్యను పరిష్కరించేలా చూడడం వంటి ప్రక్రియను సీఎం చంద్రబాబు నేతృత్వంలో బృందం సమర్ధవంతంగా అమలు చేసింది. ఇక సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యటించి... బాధితులకు భరోసా ఇచ్చారు.

**అనుభవానికి టెక్నాలజీ తోడు :** ఇక ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేలా ప్రభుత్వం ఈ విపత్తు కాలంలో పని చేసింది. శిశువుల నుంచి వృద్ధుల వరకు.. అలాగే గర్భిణులను కూడా సంరక్షణ కేంద్రానికి తరలించింది. పశువుల ప్రాణాలను కూడా కాపాడేందుకు యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో సమాయత్తం చేశారు. దీనికి టెక్నాలజీని జోడించారు. దీంట్లో భాగంగా ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు వరుసగా 1.1 కోట్ల సందేశాలు పంపారు. అలాగే సాంకేతికతను జోడించి గ్రామాల్లో మైక్ ద్వారా ఎనౌన్సుమెంట్ చేసే విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఆర్టీజీ సెంటర్ నుంచే సెల్ ఫోన్ ద్వారా ఆ మైక్ ఎనౌన్సుమెంటును ఆపరేట్ విధానాన్ని రూపొందించడమే కాకుండా.. ఒకవేళ సెల్ ఫోన్ సిగ్నల్ లేకపోతే శాటిలైట్ ద్వారా ఆ వ్యవస్థ పని చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇలాంటి చర్యల వల్ల గతంతో పోల్చితే ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను పునరావాస శిబిరాలకు తీసుకురావడం సులువైంది. సహజంగా లంక గ్రామాల ప్రజలు తమ ఇళ్లను వదిలి రావడానికి ఇష్టపడరు. తుఫాన్లు వచ్చినా...ఇళ్ల పైకప్పులపైకి ఎక్కుతారు. కానీ ప్రభుత్వం ముందుగానే అలెర్ట్ చేయడంతోపాటు... క్షేత్ర స్థాయి సిబ్బంది కూడా ఇంటింటికీ వెళ్లి వారికి నచ్చచెప్పి తుఫాన్ షెల్టర్లకు తీసుకొచ్చింది. దీంతో ప్రాణ నష్టానికి స్థానం లేకుండా చేయగలగింది. ఇక టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని మరోసారి రుజువైంది. బాపట్ల జిల్లా పర్చూరు వాగులో కొట్టుకుపోతున్న షేక్ మున్నా అనే వ్యక్తిని డ్రోన్ల ద్వారా గుర్తించి పోలీసులు, అధికారుల బృందం అతణ్ని రక్షించింది. అలాగే ప్రభుత్వం వద్ద ఉన్న అలెర్ట్ మెకానిజం ద్వారా త్వరగా రెస్పాండ్ కావడం వల్లే బాపట్ల జిల్లాలోనే ఓ ప్రార్థనా మందిరానికి వెళ్లి చిక్కుకుపోయిన 15 మందిని రెస్క్యూ ఆపరేషన్ చేసి కాపాడారు. ఈ విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించినా.. వారి ప్రాణాలు దక్కేవి కాదు. ఇక గర్భిణులు, దివ్యాంగుల సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. టెక్నాలజీతో పాటు...ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎలా హ్యాండిల్ చేయాలనే అంశంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకున్న అనుభవం బాగా కలిసి వచ్చింది.

**లైవ్ ట్రాకింగ్, రియల్ టైం సొల్యూషన్స్ :** ఇక పంటలకు నష్టం వాటిల్లకుండా కూడా ప్రభుత్వం వీలైనంత మేరకు జాగ్రత్తలు తీసుకుంది. తుఫాను హెచ్చరికలు వచ్చినప్పటి నుంచి కాల్వల్లో గుర్రపు డెక్క తొలగించే అంశాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ విధంగా చేయడం ద్వారా వీలైనంత మేర పంట నష్టం తగ్గించే ప్రయత్నం చేసింది ప్రభుత్వం. ఇక డ్రైన్లు కూడా క్లీనప్ చేయడంతో... నగరాల్లో కూడా నీటినిల్వ లేకుండా చూడడంలో అధికార యంత్రాంగం సక్సెస్ అయింది. ఇక తుఫాన్ గాలులకు చెట్లు పడిపోయినా.. విద్యుత్ స్థంభాలు పడిపోయినా, వైర్లు తెగిపడినా వాటి కారణంగా ట్రాఫిక్ జాం కాకుండా, ప్రమాదాలు జరగకుండా.. వెంటనే వాటిని తొలగించడంతోపాటు.. విద్యుత్ వ్యవస్థను అతి తక్కువ సమయంలోనే పునరుద్దరించారు. దీనికోసం అవసరమైన సామాగ్రి, వాహనాలను ముందుగానే సిద్దం చేసుకున్నారు. వేలకొద్ది యంత్రాలను.. వాహనాలను ప్రణాళికాబద్దంగా వినియోగించుకున్నారు. ఇక సహాయక చర్యల నిమిత్తం జేసీబీలను కూడా భారీ ఎత్తున సిద్దం చేసుకుంది. వాటికి లైవ్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా అవసరమైన మేరకు వాటిని వినియోగించుకునే వెసులుబాటు కలిగింది. గతంలో వర్షాలు వచ్చినా.. వరదలు వచ్చినా.. బోట్లు కొట్టుకురావడం.. బ్యారేజీల గేట్లకు బలంగా తాకడం వంటివి జరిగేవి. కానీ ఈసారి అలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంట్లో భాగంగానే... నెల్లూరు జిల్లా కలెక్టర్ తనకు అందిన సమాచారంతో అలెర్ట్ కావడంతో భారీ బోటును చాకచక్యంగా ఒడ్డుకు చేర్చారు. లేకుంటే సంగం బ్యారేజీకి ఆ బోట్లు ఢీ కొట్టి..ప్రమాదం ఏర్పడేది. ఇవన్నీ ముందు జాగ్రత్తలు తీసుకోవడం, అలెర్ట్ మెకానిజం ఉండడం వల్ల తప్పిన ప్రమాదాలే. ఇక కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా నిరంతరం పర్యవేక్షించడంతోపాటు... గండ్లు పడితే వాటిని యుద్ధ ప్రాతిపదికన పూడ్చేందుకు అవసరమైన ఇసుక బస్తాలను సిద్దం చేశారు. అలాగే రాష్ట్ర సచివాలయంలో ఆర్టీజీ సెంటర్ ద్వారా వచ్చిన ఆదేశాలు గ్రామ సచివాలయ స్థాయిలో వెంటనే అమలు చేయగలిగేలా విజయవంతంగా ప్రభుత్వం పని చేసింది.త్వరితగతిన నష్టపరిహారం అందచేయడం... నష్టం అంచనాల రూపొందించడంఇక పునరావాస శిబిరాలను ముందుగానే సిద్దం చేశారు. ఎప్పుడు అవసరమైతే.. అప్పుడు సహాయ శిబిరాలను హడావుడిగా ఏర్పాటు చేసుకునే పరిస్థితికి స్వస్తి చెప్పాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వాతావరణ హెచ్చరికలు వచ్చినప్పట్నుంచి పునరావాస శిబిరాలను సిద్దం చేసుకోవాలని చెప్పడమే కాకుండా.. వాటిని అమల్లో పెట్టేలా చేశారు సీఎం. బాధితులకు ఆహారం, వసతి కల్పించడంతోపాటు.. కావాల్సిన మందులను కూడా పునరావాసంలో అందుబాటులో ఉంచారు. ఇలాంటి ఏర్పాట్లను సిద్దం చేయడంతోపాటు.. పునరావాస కేంద్రాల్లోని పరిస్థితులను కూడా ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అలాగే వైద్య బృందాలను సిద్దం చేశారు. బాధితులకు అందించే నిత్యావసర వస్తువులను.. ఆర్థిక సాయాన్ని కూడా ముందుగానే ప్రభుత్వం సిద్దం చేసుకుంది. ఇక పునరావాస శిబిరాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు... తుఫాన్ వెలిశాక.. ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు తీసుకురావడానికి కూడా ప్రణాళికలు సిద్దం చేసుకుంది. ఇక పంటనష్టం అంచనాలను కూడా త్వరితగతిన వేసి..కేంద్రానికి వీలైనంత త్వరగా నివేదికలు సమర్పించే వరకు పూర్తి స్థాయిలో ముందస్తు ప్రణాళికలతో ప్రభుత్వం వ్యవహరించింది.



# రియల్ టైమ్ మానిటరింగ్

## రియల్ టైమ్ సొల్యూషన్

● మొంథా తుఫాన్ పర్యవేక్షణలో హైఎండ్ టెక్నాలజీ వినియోగం ● వివిధ మార్గాల నుంచి వచ్చిన డేటాతో సమగ్ర విశ్లేషణ ● ప్రాణ, ఆస్తి నష్టాన్ని వీలైనంత మేర తగ్గించిన టెక్నాలజీ ● 602 డ్రోన్లు, 14,770 సీసీటీవీలతో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పర్యవేక్షణ ● 1.1 కోట్ల మెసేజీలతో ప్రభావిత ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేసిన ఆర్టీజీఎస్ కేంద్రం ● సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంతో టెక్నోక్రాట్లుగా మారి తుఫాన్ సహాయక చర్యలను పర్యవేక్షించిన ఐఏఎస్‌లు ● టెక్నాలజీతో మొంథా తుఫాన్ పర్యవేక్షణ చేసిన విధానాన్ని వివరించిన ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్

అమరావతి, అక్టోబర్ 30:ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అపార అనుభవం ఉంది. తుఫాన్ హెచ్చరికలు వచ్చినప్పట్నుంచి తుఫాన్ కదలికలను గమనించడం...ఆ మేరకు ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం.. ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవడమనే అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సాధారణంగా ఎప్పుడూ చేస్తూనే ఉంటారు. అయితే మొంథా తుఫాన్ విషయంలో కొంత భిన్నంగా వ్యవహరించారు. రాత్రింబవళ్లు పర్యవేక్షిస్తూనే ... టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించారు సీఎం చంద్రబాబు. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి రియల్ టైమ్ డేటాను అప్డేట్ చేసుకుంటూ...వచ్చిన సమాచారాన్ని విశ్లేషించుకుంటూ... రియల్ టైంలోనే సమస్యలను పరిష్కరించేలా పని చేశారు. డేటా డ్రివెన్ డిజాస్టర్ మేనేజ్మెంట్ మోడల్ ఆవిష్కరించారు. ఇంటిగ్రేటెడ్ ప్లానింగ్, టెక్నాలజీని అనుసంధానించి రియల్ టైమ్ లో సమన్వయం చేసుకోవడం.. నిర్ణయాలు తీసుకోవడం.. అవి అమలు అయ్యేలా చూసుకోవడంలో ఈ మోడల్ సక్సెస్ సాధించింది. సాంప్రదాయ పద్దతులను అనుసరించడంతోపాటు.. వివిధ శాఖల నుంచి ఆర్టీజీఎస్ సెంటర్ కు వచ్చిన సమాచారాన్ని అనుసంధానించి వ్యవస్థ ద్వారా తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో సహాయక చర్యలు తీసుకోవడం.. ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించగలిగింది ప్రభుత్వం. టెక్నాలజీ ద్వారా మొంథా తుఫాన్ సహాయక చర్యలను ఏ విధంగా మానిటర్ చేశారనే వివరాలను ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ మీడియాకు వివరించారు. సీఎం చంద్రబాబు తుఫాన్ హెచ్చరికలు వచ్చినప్పట్నుంచి తొమ్మిది సార్లు టెలీ కాన్ఫరెన్సులు, ఆర్టీజీ సెంటర్ నుంచి నిరంతరం సమీక్షా సమావేశాలు చేపట్టారు. అలాగే వివిధ విభాగాలు, క్షేత్ర స్థాయి అధికారులతో నిరంతరం టచ్ లో ఉన్నారు. కంట్రోల్ రూమ్ నుంచి వచ్చిన లైవ్ డేటాతో, అవసరమైన ప్రాంతాలకు సహాయక చర్యలు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసి... అమలు చేసేలా ప్రభుత్వం టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించింది. అవసరమైన చోట యంత్రపరికరాలను, మానవ వనరుల్ని సమర్ధంగా కేటాయించటంలోనూ టెక్నాలజీనే సాయపడింది. లిటెక్నాలజీ వనరుగా %-ూబౌూ=జు 2.0లి ూబౌూ=జు% 2.0 వ్యవస్థకు స్టేట్ డేటాలేక్ ద్వారా అన్ని విభాగాలను అనుసంధానం చేశారు. దీని ద్వారా రియల్ టైములో నిర్ణయాలు తీసుకోవడానికి వీలు ఉంటుంది. వర్షపాతం, గాలి, పిడుగుల వంటి వాటిపై హెచ్చరికలు చేసేలా అవేర్–2.0 వ్యవస్థ పని చేస్తుంది. ఈ వ్యవస్థ ద్వారా విపత్తు నిర్వహణను సమర్థవంతంగా చేపట్టవచ్చు. అలాగే రిజర్వాయర్ స్థాయిలు, ఇన్ఫ్లోలు, భూగర్భ జలాలు చెరువులకు సంబంధించిన రియల్ టైమ్ డేటా అందుబాటులో ఉంటుంది. దీంతో శాటిలైట్ ద్వారా వివిధ ప్రమాదాలకు సంబంధించిన హెచ్చరికలు జారీ చేసే అవకాశముంది. అవేర్–2.0 వ్యవస్థ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరించుకుని...ఏఐ ద్వారా విశ్లేషించి మొంథా తుఫాన్ కదలికలను కచ్చితంగా తెలుసుకోగలిగింది రాష్ట్రప్రభుత్వం. తద్వారా సహాయక చర్యలనూ వేగంగా చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న వ్యవస్థ ద్వారా 72 గంటల ముందే తుఫాన్ కదలికల్లో వచ్చిన మార్పులను గుర్తించగలిగారు. దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోగలిగారు.. అలాగే ఆయా ప్రాంతాల్లోని ప్రజలనూ అలెర్ట్ చేయగలిగారు. గాలుల వేగాన్ని అంచనా విషయంలో ఖచ్చితమైన సమాచారం రావడంతో... ఆయా ప్రాంతాల్లో ముందస్తుగానే చర్యలు తీసుకోవడానికి ఆస్కారం లభించింది. దీని ద్వారా ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని తగ్గించగలిగింది ప్రభుత్వం. లిఅలారంలా పని చేసిన అలెర్ట్ మెకానిజంలి ఇక వివిధ వ్యవస్థల ద్వారా రియల్ టైములో సేకరించిన సమాచారాన్ని విశ్లేషించడం... ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో పాటు ప్రజలకు కచ్చితమైన సమాచారాన్ని ఇవ్వాలి. విపత్తులకు సంబంధించిన సమాచారం ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి. ఈ విషయంలో ప్రభుత్వం టెక్నాలజీని పూర్తిగా వినియోగించుకుంది. వాస్తవాలను ప్రజలకు నేరుగా చేరవేయగలిగింది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అధికారులకు 1.1 కోట్లకు పైగా సందేశాలను ప్రభుత్వం పంపింది. ఫిర్యాదులు స్వీకరించడం.. ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి కూడా ప్రత్యేక వ్యవస్థలు పని చేశాయి. మనమిత్ర సుమారు 12,000కు పైగా ఫిర్యాదులు అందాయి. వీటిని క్షేత్రస్థాయిలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం పరిష్కరించింది. %×ఎ=ూ% సర్వేలు, మీడియా, సోషల్–మీడియా మానిటరింగ్ ద్వారా అధికారులు ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఇదే సమయంలో తప్పుడు సమాచారం వ్యాప్తిని నివారించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. లిడ్రోన్లు, సీసీటీవీ, వాహనాల లైవ్ ట్రాకింగ్‌లి ఏరియల్ సర్వేలు, వరద మ్యాపింగ్, రియల్ టైమ్ డేటా సేకరణ కోసం 602 డ్రోన్లను అందుబాటులో ఉంచారు. 14,770 సీసీటీవీ కెమెరాలను %=ు+ూ% నెట్వర్కు అనుసంధానించారు. 24 గంటల పాటు క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులను అంచనా వేయగలిగారు. అలాగే ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే.. వాటిని త్వరగా గుర్తించగలిగారు. ఇక మెషినరీ ట్రాకింగ్ యాప్ ద్వారా %జీజదీ%లు, క్రేన్లను లైవ్ ట్రాక్ చేయడానికి వీలు కలిగింది. అలాగే రోడ్బ్లాక్లు, వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలు ఉన్న చోట జేసీబీలు, క్రేన్లను తరలించేలా చర్యలు తీసుకోగలిగారు. ఇక అన్ని విభాగాల నుంచి వచ్చిన లైవ్ డేటాను అనుసంధానిస్తూ... సైక్లోన్ మానిటరింగ్ డాష్బోర్డ్ ఏర్పాటు చేశారు. ఇంటిగ్రేటెడ్ %+×ూ% మ్యాపింగ్ ద్వారా రోడ్లు, ఆసుపత్రులు, సహాయక కేంద్రాలు కీలకమైన మౌలిక సదుపాయాలు ఎక్కడున్నాయనే సమాచారాన్ని సేకరించగలిగారు. లిగ్రౌండ్ నెట్ వర్క్... గ్రౌండ్ రియాల్టీ...లి 5,803 గ్రామ, వార్డు స్థాయిలో కూడా కమాండ్ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసుకోగలిగింది. క్షేత్ర స్థాయి సిబ్బంది ద్వారా 2 కోట్లకు పైగా ప్రజలకు సేవలందించే ఏర్పాట్లను ముందుగానే చేసుకోగలిగింది.

# పుట్టలో పాలు పోసి

## మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు

## ఉప ముఖ్య మంత్రి పవన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల పరిశీలన అనంతరం తిరుగు ప్రయాణంలో మోపిదేవి సుబ్రహ్మణ్య క్షేత్రంలో వెలసిన వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. మధ్యాహ్న సేవలో పాల్గొన్నారు. తొలిసారి ఆలయానికి వచ్చిన పవన్ కళ్యాణ్కు వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి మొక్కి, ఆలయ ఆవరణలోని నాగ పుట్టను దర్శించుకున్నారు. సంప్రదాయం ప్రకారం ముందు పుట్టలో పాలు పోసి స్వామి మొక్కులు చెల్లించుకుని పడగలకు మొక్కారు. ప్రదక్షిణ చేసి అంతరాలయంలో వేయి పడగలతో లింగమూర్తిగా వెలసిన మూలవిరాట్టుకు పంచామృతాభిషేకం నిర్వహించారు. దేశం సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు చేశారు.

# బస్సు ప్రమాద దుర్ఘటనలో బాధితులకు ఆర్థిక సాయం

## రూ.40 లక్షలు అందించిన కావేరి ట్రావెల్స్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఈ నెల 24వ తేదీన చిన్నటేకూరు సమీపంలో జరిగిన బస్సు ప్రమాద దుర్ఘటన బాధితులకు కావేరి ట్రావెల్స్ యాజమాన్యం రూ.40 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. గురువారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో కావేరి ట్రావెల్స్ ప్రతినిధులు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి భరత్ , జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి , ఎస్పీ విక్రాంత్ పాటిల్ ,జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సమక్షంలో బస్సు దుర్ఘటనలో మరణించిన మరియు గాయపడిన వారికి చెక్కు రూపంలో మంత్రికి అందజేశారు.చిన్నటేకూరు సమీపంలో ఈ నెల 24 న జరిగిన కావేరీ బస్సు దుర్ఘటన లో మరణించిన వారికి రెండు లక్షల రూపాయల చొప్పున 17 మంది పెద్దవారు , ఇద్దరు చిన్న పిల్లలు మొత్తం 19 మందికి రూ.38 లక్షలు , తీవ్రంగా గాయపడిన నలుగురుకి రూ.50 వేల చొప్పున మొత్తం 2 రెండు లక్షలు మొత్తం రూ.40 లక్షల చెక్కును అందచేశారు.

# ప్రకాశం బ్యారేజికి పోటెత్తుతున్న వరద

## శుక్రవారం సాయంత్రానికి 6 లక్షల క్యూసెక్కుల నీరు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మొంథా తుపాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలు, ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన వరద నీటితో విజయవాడలోని ప్రకాశం బ్యారేజీకు వరద పోటెత్తింది. గురువారం బ్యారేజీకు 4.20 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. ఈ నేపథ్యంలో బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను ఉన్నతాధికారులు జారీ చేశారు. శుక్రవారం సాయంత్రానికి 6 లక్షల క్యూసెక్కులకు వరద నీరు చేరే అవకాశం ఉందని అంటున్నారు. ఇక పులిచింతల ప్రాజెక్ట్ నుంచి 4 లక్షల 90 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం కిందికి విడుదల చేశారు. మరో వైపు తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు మున్నేరు, కీసర, వైరా, కట్టలేరు ఉపనదులు పొంగి ప్రవహిస్తున్నాయి. దాంతో 2 లక్షల క్యూసెక్కుల వరద నీరు కృష్ణనదిలోకి వచ్చి చేరింది. ఇలా రెండు వైపుల నుంచి వస్తున్న వరద నీటితో ప్రకాశం బ్యారేజీకి వరద నీరు పోటెత్తింది. ఈ వరద నీటిని కిందికి విడుదల చేసేందుకు అధికారులు సన్నాహకాలు చేస్తున్నారు. అయితే ఇప్పటికే మొంథా తుపాన్ కారణంగా.. కృష్ణనది పరివాహక ప్రాంతంలోని పలు ప్రాంతాలు వర్షపు నీటిలో చిక్కుకుపోయాయి. ఆ జాబితాలో గ్రామాలు, పంట పొలాలు సైతం ఉన్నాయి. ఈ నేపథ్యంలో బ్యారేజీ నుంచి దిగువకు నీటికి విడుదల చేసేందుకు ఉన్నతాధికారులతో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు చర్చలు జరుపుతున్నారు. ఇక బ్యారేజీ దిగువనున్న లంక గ్రామాల ప్రజలను అధికారులు ఇప్పటికే అప్రమత్తం చేశారు.

# పంట నష్టపోయిన రైతులకు పరిహారం

● రెవెన్యూ మంత్రి అనగాని వెల్లడి ● మొంథా తుఫాన్ నష్టంపై రేపల్లెలో మంత్రి అనగాని సమీక్ష ● రూ.25 వేల పరిహారం
● తుఫాన్ నష్టాన్ని తగ్గించడం చారిత్రాత్మకమని వెల్లడి
● విపత్తు సమయంలోపత్తా లేని వైసిపి నేతలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మొంథా తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, హెక్టార్కు రూ. 25 వేల వరకు పరిహారం అందించే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రేపల్లెలోని మున్సిపల్ కార్యాలయంలో తుఫాన్ వరద ప్రభావంపై అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పంట నష్టానికి సంబంధించిన వివరాలను అధికారులు సేకరిస్తున్నారని వెల్లడించారు.




ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎదురైన మొంథా తుపాను ప్రభావాన్ని తగ్గించడానికి చేసిన కృషి ఒక చరిత్ర. గత ఆరు రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ మైక్రో లెవల్లో పరిస్థితిని పర్యవేక్షించారు. వారి కృషితోనే ప్రాణ, ఆస్తి నష్టాన్ని పెద్ద ఎత్తున నివారించగలిగాం. అనివార్య కారణాలతో ఇద్దరు మరణించడం బాధాకరం" అని అన్నారు.తుపాను సహాయక చర్యల్లో కూటమి పార్టీల నేతలు బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పాల్గొన్నారని, అయితే విపత్తు సమయంలో వైసీపీ నేతలు ఎక్కడా కనిపించలేదని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి బాధితులను పరామర్శించారని, కానీ గత ముఖ్యమంత్రి మాత్రం ఓ స్టేజీ ఏర్పాటు చేసి బాధితులను తన వద్దకే రప్పించుకున్నారని విమర్శించారు.

తుపాను వల్ల ఇళ్లు దెబ్బతిన్న వారిని, మత్స్యకారులను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. మత్స్యకారులకు అదనపు సహాయం అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న సహాయం పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

సూర్య
విజయవాడ
శుక్రవారం
31 అక్టోబర్ 2025


# సంపాదకీయం



## రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్' కి సమయామాసన్నమైంది!

ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు మరియు భౌగోళిక-రాజకీయాల నేపథ్యంలో భారతదేశం ఒక అత్యంత కీలకమైన మైలురాయి వద్ద నిలబడి ఉంది. ఒకవైపు పాకిస్తాన్, బంగ్లాదేశ్, చైనా మరియు అమెరికా వంటి దేశాలతో నాలుగు దిక్కుల నుండి వ్యూహాత్మక సవాళ్లు ఎదురవుతున్నాయి. ఇటువంటి యుద్ధ వాతావరణం నెలకొనే ప్రమాదకర పరిస్థితుల్లో, దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాల్సిన మరియు సుసంపన్నం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. 1.4 బిలియన్ల జనాభాతో ప్రపంచంలోనే అత్యధిక మానవ వనరులు కలిగిన భారతదేశం, ఈ సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవాలంటే, తన మేధో సంపత్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి.

ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన భారతీయ నిపుణులు నేడు దేశానికి అత్యవసరం. సుందర్ పిచాయ్ వంటి దిగ్గజాలు డిసెంబర్ 2025లో భారతదేశాన్ని సందర్శించడానికి సిద్ధమవుతున్నారన్న వార్తలు, అలాగే పెర్ప్లెక్సిటీ వంటి అనేక అంతర్జాతీయ ఏఐ కంపెనీలు భారత మార్కెట్ వైపు ఆసక్తి చూపడంఇవన్నీ భారతదేశం యొక్క సామర్థ్యాన్ని మరియు భవిష్యత్తు అవకాశాలను స్పష్టం చేస్తున్నాయి. ఈ సానుకూల వాతావరణాన్ని ఉపయోగించుకోవాలి. ఈ అంతర్జాతీయ దృష్టిని కేవలం పెట్టుబడులకే కాకుండా, జ్ఞానం మరియు నైపుణ్యాల బదిలీకి కూడా మళ్లించాలి.

సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్తతలు మరియు ప్రపంచ ఆర్థిక అనిశ్చితిని ఎదుర్కోవడానికి, దేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత వేగంగా వృద్ధి చెందాలి. దీనికి, విదేశాలలో ఉన్నత శిక్షణ పొంది, అపార అనుభవాన్ని గడించిన భారతీయ నిపుణులు తిరిగి స్వదేశానికి వచ్చి, తమ ఆవిష్కరణలతో మరియు నాయకత్వ నైపుణ్యాలతో ఇక్కడి స్టార్టప్లు, పరిశోధన మరియు అభివృద్ధి సంస్థలు, మరియు ప్రభుత్వ రంగాలకు కొత్త ఊపునివ్వాలి. వారు తమతో పాటు కేవలం సాంకేతికతనే కాకుండా, ప్రపంచ స్థాయి పని సంస్కృతిని, కొత్త ఆలోచనలను, మరియు అంకుర పరిశ్రమలకు అవసరమైన అంతర్జాతీయ నెట్వర్కు కూడా తీసుకొస్తారు. ఈ "మేధా సంపత్తి యొక్క పునరాగమనం"దేశ అభివృద్ధికి మరియు స్వావలంబనకు అత్యంత శక్తివంతమైన చోదక శక్తి అవుతుంది. తమ దేశం కోసం నిలబడాల్సిన సమయం ఇది.

భారతదేశం తన అద్భుతమైన జనాభా బలాన్ని, ముఖ్యంగా యువశక్తిని (కేవలం ఉద్యోగులుగా కాకుండా, ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను అందించే సృష్టికర్తలుగా మార్చాలి. దేశం యొక్క ప్రతిభ, విజ్ఞానం మరియు అంకితభావం ఒక్కటైతేనే, మనం అన్ని ఆర్థిక, సైనిక మరియు వ్యూహాత్మక సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, ప్రపంచ పటంలో భారతదేశాన్ని ప్రకాశవంతమైన ఆర్థిక శక్తిగా మరియు శాంతిదూతగా నిలబెట్టగలం. ఈ చారిత్రక అవసరాన్ని గుర్తించి, ప్రతి ప్రతిభావంతుడూ మాతృభూమికి తిరిగి వచ్చి, నూతన భారతదేశ నిర్మాణంలో భాగస్వామి కావాలి.

ప్రపంచ వ్యాప్తంగా అగ్రస్థానంలో ఉన్న మన భారతీయ నిపుణులను తిరిగి దేశానికి ఆహ్వానించడంలో నాయకత్వం వహించేవారి పాత్ర చాలా కీలకం. కేవలం దేశభక్తి అనే భావంతో మాత్రమే వారు తిరిగి రారుబీ తమ ప్రతిభకు ఇక్కడ సరైన గుర్తింపు లభిస్తుందనే నమ్మకాన్ని, సామర్థ్యానికి తగిన ప్రతిఫలాన్ని నాయకులు కల్పించాలి. భారతదేశం యొక్క ఆవిష్కరణలు, పరిశోధన మరియు అభివృద్ధి రంగాలకు ఈ ప్రవాస నిపుణుల అంతర్జాతీయ అనుభవం ఎంత అవసరమో నాయకులు స్వయంగా వారిని సంప్రదించి వివరించాలి. 'మీరు కేవలం ఉద్యోగం కోసం కాకుండా, మీ మాతృభూమి అభివృద్ధి కోసం, దేశ భవిష్యత్తు కోసం పాటుపడటానికి తిరిగి వస్తున్నారు' అనే బలమైన మరియు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని వారికి చేరవేయాలి. విజయం సాధించిన సుందర్ పిచాయ్ వంటివారి జీవితాలను స్ఫూర్తిగా చూపిస్తూ, ఇక్కడ కూడా వారికి గొప్ప ప్రభావం చూపడానికి స్వేచ్ఛ ఉంటుందని తెలియజేయాలి.

రెండవది, నాయకత్వం వహించేవారు విదేశాల నుండి తిరిగి వచ్చే వారి కోసం సాఫీగా సాగే వ్యవస్థను రూపొందించాలి. వారికి ఇక్కడ ఎదురయ్యే ప్రభుత్వపరమైన అడ్డంకులను, సంక్లిష్టమైన పన్ను విధానాలను మరియు జీవన ప్రమాణాల సమస్యలను పరిష్కరించడానికి నాయకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వారికి మరియు వారి కుటుంబాలకు నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు అభివృద్ధి చెందిన వసతులను (నిర్మాణాలను) కల్పించడానికి హామీ ఇవ్వాలి. ముఖ్యంగా, వారి కొత్త ఆలోచనలను ఆచరణలో పెట్టడానికి అవసరమైన మొదటి పెట్టుబడి మరియు స్వేచ్ఛా వాతావరణాన్ని కల్పిస్తామని వారికి ధైర్యం చెప్పాలి. ఈ తిరిగి వచ్చిన వారి అనుభవాన్ని ఇక్కడి యువతకు అందించే విధంగా మార్గదర్శక కార్యక్రమాలను (గురువుగా వ్యవహరించే పద్ధతులను) ఏర్పాటు చేయాలి. నాయకులు కేవలం ఆహ్వానించడం కాకుండా, వారి తిరిగి వచ్చే ప్రక్రియ ఎటువంటి సమస్యలు లేకుండా సాగేలా చొరవ తీసుకోవాలి.

నాయకులు ఈ నిపుణులకు దేశం యొక్క పెద్ద లక్ష్యాన్ని స్పష్టంగా వివరించాలి. ప్రపంచ వేదికపై భారతదేశం యొక్క స్థానం మరియు మన వ్యూహాత్మక సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడంలో వారి నైపుణ్యం ఎంత కీలకమో నొక్కి చెప్పాలి. 'మీరు ఇక్కడ చేసే పని దేశం యొక్క ఆర్థికాభివృద్ధిని మాత్రమే కాకుండా, దేశ రక్షణ మరియు స్వయం సమృద్ధిని కూడా ప్రభావితం చేస్తుంది' అని వారికి అర్థమయ్యేలా చెప్పాలి. ఈ విధంగా, వ్యక్తిగత లాభం కంటే దేశ సేవ అనే ఉన్నత లక్ష్యాన్ని సాధించడానికి వారిని ప్రోత్సహించాలి. వారికి భారతీయ సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని కల్పిస్తామని, వారిని దేశ నిర్మాణంలో ముఖ్య భాగస్వాములుగా చూస్తామని నాయకత్వం గట్టిగా హామీ ఇవ్వాలి.

విదేశాలలో స్థిరపడిన అత్యంత ప్రతిభావంతులు భారతదేశానికి తిరిగి వచ్చే ప్రయత్నంలో అనేక కీలక సమస్యలను ఎదుర్కొంటారు. ప్రధానంగా, వృత్తిపరమైన సవాళ్లు వారికి ఆందోళన కలిగిస్తాయి. ఇక్కడ ఉద్యోగ సంస్కృతి విదేశాలలో కంటే భిన్నంగా ఉండటం, రాజకీయ జోక్యం మరియు నిర్ణయాలు తీసుకోవడంలో నెమ్మది వంటివి వారు ప్రపంచస్థాయిలో అలవాటు పడిన వేగానికి, ప్రమాణాలకు అడ్డంకిగా మారతాయి. అలాగే, వారి ఆవిష్కరణలకులేదా పరిశోధనలకు అవసరమైన అత్యాధునిక మౌలిక వసతులు మరియు ప్రయోగశాలల కొరత కూడా వారిని నిరుత్సాహపరుస్తుంది. తమ నైపుణ్యానికి తగిన గుర్తింపు మరియు ప్రతిఫలం లభించకపోవచ్చు అనే ఆర్థికపరమైన భయం కూడా వారిని వెనక్కి లాగే ముఖ్య అంశం. ఈ సవాళ్లను అధిగమించి, మేధో సంపత్తిని తిరిగి ఆకర్షించడానికి నాయకత్వం మరియు ప్రభుత్వం క్రియాశీలక పాత్ర పోషించాలి. వృత్తిపరమైన సమస్యలకు పరిష్కారంగా, ప్రత్యేక ప్రతిభా మండళ్లను లేదా పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఈ కేంద్రాలలో ప్రపంచస్థాయి మౌలిక వసతులు మరియు స్వయంప్రతిపత్తి కల్పించాలి, తద్వారా వారు రాజకీయ జోక్యం లేకుండా, తాము కోరుకున్న ప్రమాణాలతో పని చేయగలుగుతారు. వేతనాలు మరియు ఇతర ప్రోత్సాహకాల విషయంలో వారికి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రత్యేక ప్యాకేజీలను రూపొందించాలి.

ప్రస్తుత ప్రపంచంలో భారతదేశం ఎదుర్కొంటున్న నాలుగు దిక్కుల సవాళ్లు మరియు దేశ ఆర్థిక వ్యవస్థకు అవసరమైన త్వరితగతి బలం నేపథ్యంలో, విదేశాలలో స్థిరపడిన ఉత్తమ భారతీయ మేధా సంపత్తి తిరిగి స్వదేశానికి రావడం అనేది దేశ భవిష్యత్తుకు జీవనాడి. సుందర్ పిచాయ్ వంటి ప్రముఖులు మరియు నూతన సాంకేతిక సంస్థలు భారతదేశం వైపు చూడటం మన శక్తికి నిదర్శనం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి, దేశ నాయకత్వం కేవలం భావోద్వేగాలను ప్రేరేపించడమే కాకుండా, వారికి అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన పని వాతావరణం, మెరుగైన మౌలిక వసతులు, న్యాయమైన పారితోషికం మరియు పరిశోధనలో పూర్తి స్వేచ్ఛను కల్పించాలి. ఈ ప్రతిభ పునరాగమనం ద్వారానే దేశం సాంకేతికతలో, ఆర్థికాభివృద్ధిలో ముందంజ వేయగలదు. తమ సామర్థ్యాన్ని మాతృభూమి సేవకు వినియోగించడం ద్వారానే, భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదగాలనే మన లక్ష్యాన్ని సాధించగలుగుతుంది.

# వాతావరణ సంక్షోభంలో ప్రతి నిమిషం ఒక ప్రాణం బలి

- వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సహకారంతో 70 సంస్థల విశ్లేషణ
- వేడి, గాలి కాలుష్యం, అడవి మంటలు, ఆహార భద్రతా లోపంపై సమగ్ర సర్వే
- ఐక్యరాష్ట్ర సంస్థల నుండి సర్వేలో పాల్గొన్న 128 మంది నిపుణులు
- . 2012 నుండి 2021 వరకు సగటున ప్రతి సంవత్సరం 5,46,000 మరణాలు
- ప్రపంచ సిఓ2 ఉద్గారాలకు కారణమైన 15 దేశాలు

డా. ముచ్చుకోట సురేష్ బాబు
9989988912

వాతావరణ చర్యల లోపం ప్రపంచ ఆరోగ్య అత్యవసర పరిస్థితిని పెంచుతోంది. భయంకరమైన వేడి ప్రతి నిమిషం ప్రపంచవ్యాప్తంగా ఒక వ్యక్తి ప్రాణాన్ని బలిగొంటోందని 2025 లాన్సెట్ కౌంట్డౌన్ ఆన్ హెల్త్ అండ్ క్లైమేట్ చేంజ్ నివేదిక తెలిపింది. యూనివర్సిటీ కాలేజ్ లండన్ నేతృత్వంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సహకారంతో, 70కి పైగా సంస్థలు, ఐక్యరాష్ట్ర సంస్థల నుండి 128 మంది నిపుణులు తయారుచేసిన ఈ సమగ్ర విశ్లేషణ, వేడి, గాలి కాలుష్యం, అడవి మంటలు, ఆహార భద్రతా లోపం నుండి ప్రతి సంవత్సరం మిలియన్ల మంది నివారించదగిన మరణాలను వెల్లడించింది %-% ఇవన్నీ శిలాజ ఇంధన ఆధారితత్వం, అపర్యాప్త అనుసరణ చర్యలతో వాతావరణాన్ని భ్రష్టుపట్టిస్తూ నివాసయోగ్యం చేస్తున్నాయి. "ఈ నివేదిక ప్రపంచమంతటా చేరుతున్న వినాశకరమైన ఆరోగ్య హాని దారుణమైన, తిరస్కరించలేని చిత్రాన్ని చిత్రిస్తోంది" అని పరిశోధకురాలు, రచయిత డాక్టర్ మరినా రొమనెల్లో అన్నారు. "వాతావరణ మార్పును తగ్గించడంలో, నివారించలేని మార్పులకు అనుగుణంగా మారడంలో మన ఆలస్యం వల్ల ప్రతి సంవత్సరం మిలియన్ల మంది అనవసర మరణాలు సంభవిస్తున్నాయి."వేడి సంబంధిత మరణాలు గణనీయంగా పెరుగుతున్నాయి, బలహీన వర్గాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 1990ల నుండి వేడి సంబంధిత మరణాల రేటు 23% పెరిగింది, జనాభా పెరుగుదలను కూడా పరిగణనలోకి తీసుకున్నా. 2012 నుండి 2021 వరకు సగటున ప్రతి సంవత్సరం 5,46,000 మరణాలు జరిగాయి. ప్రతి నిమిషం ఒక మరణం. శిశువులు, వృద్ధులు ప్రత్యేకంగా బాధితులు: ఒక సంవత్సరం లోపు పిల్లలు 1990ల కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ హీట్వేవ్ రోజులను ఎదుర్కొంటున్నారు. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు 2024లో రికార్డు స్థాయి హీట్వేవ్ రోజులను ఎదుర్కొన్నారు, 1986%-%2005 సగటుకు 304% పెరుగుదల. 2024 రికార్డు వేడి సంవత్సరం, మానవ కారణ వాతావరణ మార్పు వల్ల ప్రతి వ్యక్తికి 16 అదనపు ప్రమాదకరమైన వేడి రోజులు జోడించబడ్డాయి. గత నాలుగు సంవత్సరాల్లో ప్రజలు సంవత్సరానికి 19 ప్రాణాంతక వేడి రోజులను ఎదుర్కొన్నారు, వీటిలో 16 మానవ కారణ వేడిమికి చెందినవి. "ఇది నిజంగా ఆశ్చర్యకరమైన సంఖ్యలు, సంఖ్యలు పెరుగుతున్నాయి. ప్రతి వేడి సంబంధిత మరణం నివారించదగినది." నివేదికలో పాల్గొన్న సిడ్నీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆలీ జే తెలియజేశారు. ఆర్థిక నష్టం భారీగా ఉంది: 2024లో 639 బిలియన్ సంభావ్య కార్మిక గంటలు కోల్పోయాయి, 1.09 ట్రిలియన్ డాలర్లఆదాయం, వృద్ధుల వేడి సంబంధిత మరణాలకు రికార్డు 261 బిలియన్ డాలర్ల ఖర్చు. అతి తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు జిడిపిలో 6% కోల్పోయాయి. వీటికి తోడు కాలుష్యం, అడవి మంటలు, ఆహార భద్రతా లోపం సంక్షోభాన్ని ముమ్మరం చేస్తున్నాయి. శిలాజ ఇంధన దహనం వేడి మాత్రమే కాకుండా ప్రాణాంతక కాలుష్యాన్ని కూడా కలిగిస్తోంది. అడవి మంటల నుండి పిఎం2.5 2024లో రికార్డు 1,54,000 మరణాలకు కారణమైంది. అడవి మంటలు దాటి, శిలాజ ఇంధనాలు సంవత్సరానికి 25 లక్షల అకాల మరణాలకు దోహదపడుతున్నాయి. 2023లో కరువు, వేడి తరంగాలు 1981%-%2010 సగటుతో పోలిస్తే 1.24 కోట్ల మంది అదనంగా మధ్యస్థ లేదా తీవ్ర ఆహార భద్రతా లోపంలో పడ్డారు. శిలాజ ఇంధన సబ్సిడీలు ఆరోగ్యం, వాతావరణ సహాయాన్ని అధిగమిస్తున్నాయి. 2023లో ప్రభుత్వాలు నికర శిలాజ ఇంధన సబ్సిడీలకు %వి%956 బిలియన్ ఖర్చు చేశాయి %-% సిఓపి 29లో బలహీన దేశాలకు వార్షిక 300 బిలియన్ డాలర్ల హామీ కంటే మూడు రెట్లు ఎక్కువ. ఇది రోజుకు %వి%2.5 బిలియన్ సగటు, వేడి అడ్డంకుల వల్ల పని ఆటంకాల నుండి ప్రపంచ ఆదాయ నష్టాలతో సమానం. 93% ప్రపంచ సిఓ2 ఉద్గారాలకు కారణమైన 15 దేశాలు – సౌదీ అరేబియా, ఈజిప్టు, వెనిజ్వెలా, అల్జీరియా సహా – శిలాజ ఇంధన



సబ్సిడీలకు తమ జాతీయ ఆరోగ్య బడ్జెట్ల కంటే ఎక్కువ ఖర్చు చేశాయి. యూకే %వి%28 బిలియన్, ఆస్ట్రేలియా %వి%11 బిలియన్ ఇచ్చాయి. ప్రపంచంలోని 100 అతిపెద్ద చమురు, గ్యాస్ కంపెనీలు మార్చి 2025 వరకు ఉత్పత్తి పెంపు ప్రణాళికలు చేస్తున్నాయి, ఇవి పారిస్ ఒప్పందం 1.5ళీ%జ% లక్ష్యానికి అనుగుణమైన %జూ%2 కంటే మూడు రెట్లు ఉద్గారాలకు దారితీస్తాయి. టాప్ 40 బ్యాంకులు 2024లో శిలాజ ఇంధన రంగానికి ఐదేళ్ల గరిష్ఠ %వి%611 బిలియన్ రుణాలు ఇచ్చాయి, గ్రీన్ రంగానికి %వి%532 బిలియన్ కంటే ఎక్కువ. "శిలాజ ఇంధనాలకు ఆర్థిక సహాయం కొనసాగిస్తే, ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యం కాదు." ప్రగతి సూచికలు వెనుకడుగుల మధ్య సానుకూల మార్పులు ఆశను ఇస్తున్నాయి. 2010%-%2022 మధ్య బొగ్గు వాడకం తగ్గడం వల్ల సంవత్సరానికి 1,60,000 అకాల మరణాలు నివారించబడ్డాయి . దశాబ్దంలో రోజుకు 400 ప్రాణాలు. 2022లో పునరుత్పాదక ఇంధనం ప్రపంచ విద్యుత్లో రికార్డు 12%కి చేరింది. నివేదిక పునరుత్పాదక ఇంధనాలకు వేగవంతమైన మార్పు, ఆరోగ్య వ్యవస్థల బలోపేతం, సబ్సిడీలను ఆరోగ్య సంరక్షణ, శుభ్ర సాంకేతికతలకు మళ్లించాలని కోరుతోంది. నగర అనుసరణ, మొక్కల ఆధారిత ఆహారాలు వంటి పరిష్కారాలు సిద్ధంగా ఉన్నాయి. ఆరోగ్య రంగాలు, సమాజాలు ప్రభావాలను స్వయంగా చూస్తున్నాయి, తిరస్కరించలేనివి కావడంతో ముందుకు వస్తున్నాయి. మనం వాతావరణ పరిణామాల యుగంలో జీవిస్తున్నాం. హీట్వేవ్స్, వరదలు, కరువు, వ్యాధులు దూర హెచ్చరికలు కావని పర్యావణవేత్తల అభిప్రాయం. శిలాజ ఇంధన వ్యసనాన్ని అంతం చేయడం ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు అవసరమని లాన్సెట్ నివేదిక నొక్కి చెబుతోంది

# తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిన ఈపీఎఫ్ఓ సీబీటీ నిర్ణయాలు




శిరందాసు నాగార్జున,
- 9440222914

ఇటీవల బెంగళూరులో ఈపీఎఫ్ఓ సెంట్రల్బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) సమా వేశంలో ఈపీఎఫ్ కనీస పెన్షన్ను పెంచుతూ నిర్ణయం తీసుకోకపోవడం పెన్షన్ దారులను నిరుత్సాహపరిచింది. కనీస పెన్షన్ పెంచుతారని ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నరూ.1000లు మాత్రమే పెన్షన్ తీసుకునేవారు బోర్డు చర్యని తప్పుపట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వృద్ధులకు రూ.4000 సామాజిక పెన్షన్ అందజేస్తోంది. ఈ పరిస్థితుల్లో ఈపీఎఫ్ కనీస పెన్షన్ రూ.1000 మాత్రమే ఇవ్వడం చాలా అన్యాయం అని వారు వాపోతున్నారు. 10,15 ఏళ్లు ప్రైవేటు సంస్థల్లో చిరుద్యోగులుగా, కార్మికులుగా పనిచేసిన పీఎఫ్ పెన్షన్ దారులను కేంద్ర ప్రభుత్వం ఎంత చిన్నచూపుచూస్తోందో అర్థమవుతోందని మండిపడుతున్నారు. కనీసం పది సంవత్సరాలు సర్వీసు ఉన్నవారికి మాత్రమే ఈ పెన్షన్ లభిస్తుంది. ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ (ఈపీఎఫ్- 95) పరిధిలో 2014 నుంచి కనీస పెన్షన్ నెలకు రూ.1000 అందజేస్తున్నారు. ప్రస్తుత ద్రవ్యోల్బణానికి అనుగుణంగా కనీస పెన్షన్ రూ.9వేలకు పెంచాలని పలు ట్రేడ్ యూనియన్లు, పెన్షనర్ల అసోసియేషన్లు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నాయి. అంతకాకపోయినా, కొద్ది మొత్తంలోనై పెంచుతారని పెన్షనర్లు ఎంతోఆశగా ఎదురు చూశారు. వారి ఆశలపై నీళ్లు చల్లారు. ఓ పక్క నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరిగిపోతున్నాయి. మరో పక్క వృద్ధాప్యంలో కావలసిన ముందులకు కూడా ఆ మొత్తం సరిపోదు. ఈ కనీస పెన్షన్ వృద్ధాప్యంలో సరిపోదన్న విషయం సీబీటీకి తెలియనిదేమీకాదు. ప్రైవేటు సంస్థలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రత కోసం ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ)ని ఏర్పాటు చేశారు. పదవీ విరమణ తర్వాత, ఉద్యోగులు దాచుకున్న సొమ్ము చేతికి వస్తే, వృద్ధాప్యంలో కొంత ఆర్థిక చేయూతగా ఉంటుంది. ముఖ్యంగా ఈపీఎఫ్ పెన్షన్ చిరుద్యోగులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. 11 ఏళ్ల తర్వాత జరిగిన సీబీటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలుఈపీఎఫ్ లక్ష్యాలకు విఘాతం కలిగించే విధంగా ఉన్నా యి. సీబీటీ సమావేశనిర్ణయాలు పెన్షన్కు తిలోదకాలిచ్చే విధంగా ఉన్నాయని ప్రైవే టు ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీస పెన్షన్ రూ.1,000 నుండి రూ.7,500 కు పెంచాలని సీబీటీ సమావేశంలో ప్రతిపాదించారు, అయితే, ఈ ప్రతిపాదనను ఆమోదించలేదు. ఈ సమావేశం పీఎఫ్ ఉపసంహరణపై కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పీఎఫ్ ఉద్యోగి షేర్తోపాటు యాజమాన్యం షేర్ నుంచి వంద శాతం విత్ డ్రా చేసుకునే సదుపాయం కల్పించింది. ఈపీఎఫ్సంస్థలో చందదారుల నగదు నిల్వలు లక్షల కోట్ల రూపాయల మేర పేరుకుపోయాయి. ఆ మొత్తంపై వడ్డీ చెల్లించే భారం నుంచి తప్పించుకునేందుకు చందాదారులకు తిరిగి చెల్లించడానికి సీబీటీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు. ఈ నిర్ణయం ఈపీఎఫ్ లక్ష్యాలకు విరుద్ధం. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని కొన్ని చిన్న చిన్న సౌకర్యాలు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయాలకు మీడియా అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రచారం కల్పించడం కూడా అన్యాయంగా భావిస్తున్నారు. ఉద్యోగి, యాజమాన్యం సొమ్ము మొత్తాన్ని తీసుకునే సౌకర్యం కల్పిస్తే, చివరి దశలో చిరుద్యోగుల పరిస్థితి ఏమిటి? రూ.1000, రూ.2000 పెన్షన్తో కుటుంబం గడుస్తుందా? సీబీటీ ఇవన్నీ ఆలోచన చేసే ఈ నిర్ణయం తీసుకుందా? దేశాభివృద్ధికి వివిధ రంగాలలో పనిచేసిన వారు జీవిత చరమాంకంలో ఈ పెన్షన్తో బతకడం సాధ్యమేనా? దేశంలో కోట్ల మంది వృద్ధులకు రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక భద్రతా పెన్షన్ కింద ఇంతకు మించి ఇస్తున్నాయి. దేశంలో ఈపీఎఫ్ఓ చందాదారులు 7.8 కోట్ల మంది ఉన్నారు. ఈపీఎఫ్ పెన్షన్ పథకంలో 5.39 కోట్ల మంది ఉన్నారు. ఈఏడాది మార్చి 31 నాటికి దేశంలో పెన్షన్ పొందేవారు 81,48,490 మంది ఉన్నారు. వారిలో రూ.6వేలకు పైగా పెన్షన్ పొందేవారు ఒక్క శాతం కూడా లేరు. 0.65 శాతం మంది మాత్రమే ఉన్నట్లు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే లోక్సభలో చెప్పారు. కేవలం రూ.1500 పెన్షన్ పొందేవారు సగం మంది కంటే ఎక్కువే అంటే, 49,15,416 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. దాదాపు 37 లక్షల మందికి నెలకు రూ.1000 మాత్రమే అందజేస్తున్నారు. పెన్షన్ దారుల కుటుంబాలు, ట్రేడ్ యూనియన్లు, పెన్షనర్ల అసోసియేషన్ల డిమాండ్ల గురిం చి సీబీటీ పట్టించుకోలేదు. ఉద్యోగి పదవీ విరమణ చేసేనాటికి పొందే జీతంలో సగం పెన్షన్ గా ఇవ్వడం న్యాయం. ధర్మం. ఉద్యోగులు తాము పొదుపుచేసిన మొత్తాన్ని ఎంతో అత్యవసరమైతే తప్ప ఉపసంహరించుకోవడం మంచిదికాదు. అలా ఉపసంహరించుకుంటే, పదవీ విరమణ చేసిన తర్వాత ఆర్థిక భరోసా ఉండదు. ఈపీఎఫ్ఓ నుంచి ముందస్తు ఉపసంహరణకు తుది సెటిల్మెంట్ కోసం వేచి ఉండే కాలాన్ని గతంలో ఉన్న 2 నెలల నుంచి 12 నెలలకు పెంచడం, పింఛను నిధి (ఈపీ ఎస్) విత్ డ్రాకు వేచి ఉండే కాలాన్ని 2 నెలల నుంచి 36 నెలలకు పెంచడం సరైన నిర్ణయం కాదు. చిరుద్యోగులు తమ అత్యవసరాలు తీర్చుకోవడానికి నెలలు నెలలు వేచిచూడాలన్న నిబంధన సరైనది కాదు. ఇలాంటి నిర్ణయాల వల్ల ప్రైవేటు ఉద్యోగులు, పెన్షనర్లు తాము పొదుపు చేసుకున్న డబ్బుని అవసరమైన కాలంలో పొందలేని పరిస్థితి ఏర్పడుతుంది. అవసరాలు తీర్చ్కోవడం కోసం వారు అప్పులపాలు కావలసి వస్తుంది. ఆ రకంగా వారికి అన్యాయం చేసినట్లే లెక్క.ఈపీఎఫ్ఓకొత్త నిబంధనలు ఉద్యోగులకు శిక్ష విధిస్తు న్నట్లు న్నాయి. దాదాపు 30 కోట్ల మంది జీవితాలతో ఆడుకోవడంగా భావిస్తున్నారు. ప్రవేటు రంగంలోని కార్మికులకు ఉద్యోగ భద్రతలేదు. వారి ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియదు. ఈ కొత్త నిబంధనలు వారిని ఇంకా చిక్కుల్లో పడేసేవిధంగా ఉన్నాయని చందాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం బడా వ్యాపారుల కోసం రూ.లక్షల కోట్లు మాఫీ చేస్తోంది. పదవీ విరమణ చేసిన చిరు ఉద్యోగులు, కార్మికులకు ఇచ్చే పెన్షన్ని ప్రతిపాదించిన విధంగా కూడా ఇవ్వడానికి సిద్ధంగా లేదు. కేంద్ర ప్రభుత్వ అనుమతిలేకుండా సీబీటీ ఈ నిర్ణయం తీసుకోలేదు. కార్మిక వర్గానికి అన్యాయం జరగకుండా, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని కనీస పెన్షన్ని రూ.9వేలకు పెంచవలసిన అవసరం ఉంది. ఆ దిశగా కేంద్రం ఆలోచించి, నిర్ణయం తీసుకుంటుందని ఆశిద్దాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# అగ్రరాజ్యానికి లొంగని దేశం భారత్!



- దేశంపై ప్రతీకారం తీర్చుకునేలా అంతర్గత శక్తుల యత్నం
- చైనాలో మోదీ పై హత్యాయత్నం జరిగిందంటూ సంచలన కథనాలు
- దేశ విదేశాంగ విధానాలు, అంతర్గత భద్రత జాతీయ రాజకీయ గమనంపై ప్రభావితం
- భారత్-అమెరికా మధ్య ఉన్న వాణిజ్య వివాదాలు మరియు సుంకాల బెదిరింపులు
- ఆర్థికంగా ఎదిగిన చైనా, సైనిక శక్తిని పుంజుకున్న రష్యా మరియు ప్రాంతీయంగా బలపడుతున్న భారత్

తేజస్విని
హైదరాబాద్

(నిన్నటి సంచిక తరువాయి)

దీనిపై అమెరికా తరచుగా 'సిఏఏటిఎస్ ఏ)ఆంక్షలను ప్రయోగించే బెదిరింపులను ఉపయోగిస్తోంది. అంతేకాకుండా, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరుగుతున్నప్పుడు, రష్యా నుంచి తక్కువ ధరలకు ముడి చమురును భారీగా కొనుగోలు చేయడం ద్వారా తన ఇంధన భద్రతను భారత్ సురక్షితం చేసుకుంది, ఇది అమెరికా ఆంక్షల ప్రభావాన్ని తగ్గించడంతో ఆ దేశం అసంతృప్తి వ్యక్తం చేసింది. రెం డవ ప్రధాన అంశం, భారత్-అమెరికా మధ్య ఉన్న వాణిజ్య వివాదాలు మరియు సుంకాల బెదిరింపులు. వాణిజ్యం గణనీయంగా పెరిగినప్పటికీ, అమెరికా గతంలో భారత్కు కల్పించిన సాధారణ ప్రాధాన్యత వ్యవస్థ హోదాను రద్దు చేయడం ద్వారా మరియు భారతీయ ఎగుమతులపై అదనపు సుంకాలు విధించడం ద్వారా వాణిజ్యపరమైన ఒత్తిడిని పెంచింది. మరోవైపు, భారతదేశం 'ఆత్మనిర్భర్ భారత్' (స్వయం సమృద్ధి) పేరుతో దేశీయ పరిశ్రమలను ప్రోత్సహిస్తుండగా, అమెరికా తన ఉత్పత్తులకు భారత మార్కెట్లలో మరింత సులువుగా ప్రవేశం కల్పించాలని కోరుకుంటోంది.

వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని విడిచిపెట్టడానికి భారత్ అంగీకరించకపోవడంతో, అమెరికా కొన్ని పరోక్ష వ్యూహాలను అనుసరిస్తున్నట్లుగా విశ్లేషకులు చెబుతారు. ఇందులో రష్యా నుంచి రక్షణ పరికరాల కొనుగోలు అంశాన్ని తరచుగా లేవనెత్తుతూ, ఆంక్షల గురించి బెదిరించే 'కాట్సా కత్తి'ని ఉపయోగించడం, ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారత్ కీలకం అని చెబుతూనే, పాకిస్తాన్కు సైనిక, ఆర్థిక సహాయాన్ని అందించి భారత్పై అదనపు ప్రాంతీయ ఒత్తిడిని పెంచడం వంటివి ఉన్నాయి. అంతేకాకుండా, మానవ హక్కులు లేదా ప్రజాస్వామ్య ప్రమాణాలకు సంబంధించిన భారత అంతర్గత వ్యవహారాలను అంతర్జాతీయ వేదికలపై తరచుగా ప్రస్తావించడం ద్వారా భారత ప్రతిష్టను బలహీనపరచడానికి ప్రయత్నించడం జరుగుతోంది. అలాగే, కీలకమైన మరియు అధునాతన సాంకేతికత బదిలీ విషయంలో కావాలనే జాప్యం చేయడం లేదా ఆంక్షలు పెట్టడం ద్వారా భారత్ను అమెరికా రక్షణ పరికరాలపై మరింత ఆధారపడేలా చేయడం కూడా ఈ వ్యూహాల్లో భాగమే. ఈ అన్ని ఒత్తిళ్ల మధ్య కూడా భారతదేశం వెనకడుగు వేయకుండా, తన జాతీయ ప్రయోజనాల ఆధారంగానే ముందుకు సాగుతోంది. రష్యా తమకు దీర్ఘకాలిక, విశ్వసనీయ రక్షణ భాగస్వామి అని, ఈ సంబంధం కొనసాగుతుందని భారత్ పదే పదే స్పష్టం చేసింది. అంతేకాకుండా, బ్రిక్స్ కూటమి విస్తరణలో క్రియాశీలకంగా పాల్గొనడం, జి 20 వంటి వేదికలపై గ్లోబల్ సౌత్ (దక్షిణ ప్రపంచ దేశాలు) గళాన్ని బలంగా వినిపించడం ద్వారా అంతర్జాతీయంగా అమెరికా ఒత్తిడికి వ్యతిరేకంగా తన స్థానాన్ని పటిష్టం చేసుకుంటోంది. ఆయుధాల కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం కింద రక్షణ రంగంలో దేశీయ ఉత్పత్తిని భారీగా పెంచడం కూడా ఇందులో ఒక భాగమే.

నేడు భారతదేశం ఒక కీలక ప్రపంచ శక్తిగా ఉద్భవిస్తున్న తరుణంలో, అమెరికాతో దాని సంబంధం 'భాగస్వామ్యం-పోటీ' అనే సంక్లిష్ట ధోరణిని అనుసరిస్తోంది. ఒకవైపు చైనా దూకుడును నిరోధించడానికి భారత్ సహకారాన్ని అమెరికా కోరుకున్నప్పటికీ, భారత్ తన సొంత ప్రయోజనాల కోసం స్వతంత్రంగా వ్యవహరిస్తున్నప్పుడు అది ఇబ్బందికరంగా మారుతోంది. నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, బహుళ ధ్రువ ప్రపంచంలో ప్రధాన నిర్ణేతగా భారత్ రాజీ పడకుండా ముందుకు సాగుతోంది. ఇది దౌత్యపరంగా ఒక సవాలుతో కూడిన దశ అయినప్పటికీ, స్వయంప్రతిపత్తిని సాధించే దిశగా భారత్ తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్ ప్రపంచ క్రమాన్ని నిర్దేశించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

ప్రస్తుతం అమెరికా అనుసరిస్తున్న విధానాలను కేవలం రెండు దేశాల మధ్య సాధారణ వాణిజ్య లేదా రక్షణవివాదాలుగా చూడలేం. ఇవి ప్రధాని మోడీ యొక్క స్వతంత్ర నిర్ణయాలు మరియు బహుముఖ భాగస్వామ్య విధానాన్ని బలహీనపరిచే వ్యూహాత్మక ప్రయత్నాలుగా పరిగణించాలి. రష్యా నుంచి ఎస్-400 క్షిపణి కొనుగోలుపై 'కాట్సా ఆంక్షల కత్తిని వేలాడదీయడం, లేదా భారతదేశ అంతర్గత వ్యవహా రాలైన మానవ హక్కులు, ప్రజాస్వామ్య ప్రమాణాలపై అంతర్జాతీయ వేదికలపై విమర్శలు గుప్పించడం... ఇవన్నీ భారతదేశ నాయకత్వం అంతర్జాతీయంగా రాజీ పడాలి అనే సందేశాన్ని పంపుతున్నాయి. అమెరికా తన ఉత్పత్తులకు భారత మార్కెట్లలో మరింత సులువుగా ప్రవేశం కల్పించాలని కోరడం, మరియు కీలక సాంకేతికత బదిలీలో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేయడం వంటి వ్యూహాలు మోడీ ప్రభుత్వపు 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాన్ని దెబ్బతీయడానికి మరియు రక్షణ, సాంకేతిక రంగాలలో భారత్ను అమెరికాపై మరింత ఆధారపడేలా చేయడానికి చేసే ప్రయత్నాలుగా చూడవచ్చు. ఈ చర్యలు కేవలం విధానాలను కాకుండా, స్వయం ప్రతిపత్తిని కాపాడుకోవాలనే భారతదేశ వ్యూహాత్మక సంకల్పాన్ని నేరుగా లక్ష్యంగా చేసుకుంటున్నాయి. మోడీ ప్రభుత్వం ఏ ఒత్తిడికి లొంగకుండా జాతీయ ప్రయోజనాల ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటోందనే ధృఢ సంకల్పాన్ని ప్రపంచానికి చాటి చెప్పకుండా నిరోధించడానికి చేసే ప్రయత్నాలుగానే ఈ వైఖరిని నేడు విశ్లేషకులు చూస్తున్నారు.

సమకాలీన ప్రపంచంలో, దాదాపు 1.46 బిలియన్ల జనాభా మరియు నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం, ఏ ఇతర దేశం యొక్క ఒత్తిడికి లొంగకుండా వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని అనుసరిస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, భారత్ తన జాతీయ ప్రయోజనాల ఆధారంగానే విదేశాంగ విధాన నిర్ణయాలు తీసుకుంటోంది. దీనికి ఉదాహరణ, అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగిస్తూనే, పశ్చిమ దేశాల ఆంక్షలను ధిక్కరించి, తన దీర్ఘకాల మిత్రదేశమైన రష్యా నుండి చమురు మరియు రక్షణ వ్యవస్థలను కొనుగోలు చేయడం. ఈ విధానం ఏ ఒక్క శిబిరంలో చేరకుండా, అన్ని ప్రధాన శక్తులతో బహుముఖ భాగస్వామ్యం ఏర్పరచుకోవాలనే భారతదేశపు ధృఢ సంకల్పాన్ని ప్రపంచానికి చాటిచెబుతోంది. రష్యా ఎల్లప్పుడూ భారతదేశానికి క్లిష్ట సమయాల్లో అండగా నిలిచిన విశ్వసనీయ మిత్రుడు, మరియు ఈ బంధం బహుళ ధ్రువ ప్రపంచ వ్యవస్థలో భారతదేశపు స్వతంత్ర వైఖరికి మరింత బలాన్ని చేకూరుస్తోంది. భారతదేశం తన బలం మరియు పెరుగుతున్న ఆర్థిక ప్రాబల్యం కారణంగా, ఏ అగ్రరాజ్యం ముందు తలవంచే ప్రసక్తి లేదని మోడీ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

భవిష్యత్తులో అమెరికా యొక్క ఒత్తిడి లేదా ఆధిపత్య స్వభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే, భారతదేశం తన సామర్థ్యాలను పటిష్టం చేసుకోవడం మరియు తన దౌత్యపరమైన వ్యూహాలను మరింత పదును పెట్టడం అత్యవసరం. దీనికి ప్రధానంగా మూడు అంశాలపై దృష్టి సారించాలి. మొదటిది, దేశీయ సామర్థ్యాలను పెంచడం. రక్షణ రంగంలో 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని వేగవంతం చేసి, ఆయుధాల దిగుమతిపై ఆధారపడటాన్ని పూర్తిగా తగ్గించడం ద్వారా కాట్సా వంటి ఆంక్షల బెదిరింపుల నుంచి భారత్ బయటపడగలదు. ఆర్థికంగా, స్థానిక పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం అందించి, ప్రపంచ సరఫరా గొలుసులో భారతదేశాన్ని కీలక కేంద్రంగా మార్చడం ద్వారా వాణిజ్యపరమైన బెదిరింపుల ప్రభావాన్ని తగ్గించవచ్చు. రెండవది, బహుపాక్షిక వేదికల వినియోగాన్ని పెంచడం. బ్రిక్స్,ఎస్ సి ఓ ,జి 20 వంటి వేదికల్లో ప్రపంచ దక్షిణ నాయకుడిగా భారతదేశం తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవడం, తద్వారా అంతర్జాతీయంగా ప్రజాస్వామ్య ప్రమాణాలు లేదా మానవ హక్కులపై వచ్చే ఏకపక్ష విమర్శలను ఎదుర్కోవడానికి మిత్ర దేశాల మద్దతును కూడగట్టుకోవడం ముఖ్యం. మూడవది, భారతదేశ ఆర్థిక ఎదుగుదల యొక్క వేగాన్ని కొనసాగించడం. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక శక్తిగా భారత్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటే, ఏ అగ్రరాజ్యం కూడా దాని జాతీయ ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయాలు తీసుకోవడానికి సాహసించదు, ఎందుకంటే వారి ప్రయోజనాలు కూడా భారత మార్కెట్తో ముడిపడి ఉంటాయి. ఈ మూడు వ్యూహాల ద్వారా భారత్ తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని పటిష్టం చేసుకుంటూ, భవిష్యత్తులో ఎదురయ్యే ఏ ఒత్తిడినైనా సమర్థంగా తిప్పికొట్టగలదు.

# బిజినెస్

## హైదరాబాదు-విశాఖపట్నం రైలు, విజయవాడ హైవే నెట్‌వర్క్ అంచనా




భారత టెలికామ్ నియంత్రణ సంస్థ ఆంధ్రప్రదేశ్ లైసెన్స్ సర్వీస్ ప్రాంతంలో హైదరాబాదు %-% విశాఖపట్నం రైలు మరియు విశాఖపట్నం %-% విజయవాడ హైవే మార్గాలపై 2025 సెప్టెంబర్‌లో స్వతంత్ర డ్రైవ్ టెస్ట్ నిర్వహించింది. టెస్ట్‌లో నగర, విద్యాసంస్థలు, గ్రామీణ ప్రాంతాల వంటి వివిధ పరిస్థితుల్లో మొబైల్ నెట్‌వర్క్ పనితీరు కొలిచారు. మొత్తం 695.7 కి.మీ రైలు మరియు 363.2 కి.మీ హైవే రూట్లలో 2%+, 3+, 4+, 5+% సాంకేతికతలను పరిశీలించారు.

వాయిస్ సేవలలో, కాల్ సెటప్ సక్సెస్ రేట్, డ్రాప్ కాల్ రేట్, కాల్ సెటప్ టైమ్, మ్యూట్ రేట్ మరియు స్పీచ్ క్వాలిటీ కొలిచారు. ఫలితాల ప్రకారం, ఎర్టెల్ అత్యధిక కాల్ సక్సెస్ రేట్ (98.91%) మరియు అత్యల్ప డ్రాప్ రేట్ (0.00%) సాధించింది. బిఎస్ఎన్ఎల్ కాల్ సక్సెస్ రేట్ 49.02% మాత్రమే, డ్రాప్ రేట్ 17.60% ఉంది. ఆర్‌జెఐఎల్ మరియు విల్ మధ్యస్థ స్థాయి ఫలితాలు చూపించాయి.

డేటా సేవల్లో, డౌన్లోడ్ మరియు అప్‌లోడ్ వేగం, లేటెన్సీ, జిట్టర్, పాకెట్ డ్రాప్, వీడియో స్ట్రీమింగ్ డిలే వంటి అంశాలు కొలిచారు. డౌన్లోడ్ వేగంలో ఆర్‌జెఐఎల్ 172.40 ఎంబిపిఎస్, ఎయిర్‌టెల్ 106.60 ఎంబిపిఎస్, విల్ 31.14 ఎంబిపిఎస్, బిఎస్ఎన్ఎల్ 5.98 ఎంబిపిఎస్ సాధించింది. అప్‌లోడ్ వేగంలో ఎయిర్‌టెల్ 15.10 ఎంబిపిఎస్, ఆర్‌జెఐఎల్ 13.49 ఎంబిపిఎస్, విల్ 6.58 ఎంబిపిఎస్, బిఎస్ఎన్ఎల్ 4.39 ఎంబిపిఎస్ నమోదైంది.

లేటెన్సీ పరంగా, ఎయిర్‌టెల్ 24.30 ఎంఎస్, బిఎస్ఎన్ఎల్ 25.10 ఎంఎస్, ఆర్‌జెఐఎల్ 27.75 ఎంఎస్, విల్ 35.90 ఎంఎస్ ఉంది. ట్రాయ్ ఫలితాలు సంబంధిత టెలికామ్ సర్వీస్ ప్రొవైడర్లకు తెలియజేయబడినవి. మొత్తం, ఈ పరీక్షలు ప్రయాణీకులు, వ్యాపారులు మరియు గ్రామీణ ప్రాంత వినియోగదారులకు నెట్‌వర్క్ నాణ్యత గురించి అవగాహన కలిగించాయి.

### పీఎన్‌బీ మెట్‌లైఫ్ 360 బిజీ బీమా ఆవిష్కరణ ప్రారంభం

పీఎన్‌బీ మెట్‌లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ “360 బిజీ” అనే కొత్త డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఆవిష్కరించింది. ఈ ప్లాట్‌ఫామ్ కంపెనీలకు ఉద్యోగుల గ్రూప్ బీమా ప్రయోజనాలను సులభంగా నిర్వహించడానికి, అలాగే ఉద్యోగులకు స్మార్ట్ డిజిటల్ అనుభూతిని అందించడానికి రూపకల్పన చేయబడింది. చిన్న, మధ్య, పెద్ద స్థాయి సంస్థలు అందరూ దీని ప్రయోజనాలను పొందగలుగుతారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా గ్రూప్ టెర్మ్ లైఫ్, వాలంటరీ లైఫ్, క్రిటికల్ ఇల్‌నెస్ వంటి విస్తృత బీమా కవరేజ్‌లు ఒకే వేదికలో అందుబాటులో ఉంటాయి. సమీర్ బన్సల్ ప్రకారం, ఈ ఆవిష్కరణ ఉద్యోగులకు సాధికారతను ఇవ్వడమే కాకుండా, సంస్థలకు వేగవంతమైన మరియు అంతర్దృష్టి ఆధారిత బెనిఫిట్ మేనేజ్‌మెంట్‌ను సులభతరం చేస్తుంది. యజమానుల కోసం ఈ ప్లాట్‌ఫామ్ రియల్ టైమ్ డాష్‌బోర్డ్‌లను అందిస్తుంది, వీటితో ఉద్యోగుల బీమా కవరేజ్‌లను, ప్రయోజనాలను సమయానుకూలంగా పర్యవేక్షించవచ్చు. అలాగే రివార్డులు, సర్వేలు, పోల్స్ ద్వారా ఉద్యోగులతో ప్రత్యక్ష సంబంధం కొనసాగించవచ్చు. ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే కార్యక్రమాల ద్వారా శ్రేయస్సు మరియు ఉత్పాదకత పెరుగుతుంది. ఉద్యోగుల కోసం డిజిటల్ బెనిఫిట్ యాక్సెస్, తక్షణ బీమా టాప్-అప్, వ్యక్తిగత సిఫార్సులు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. పాలసీ వివరాలు, క్లెయిమ్‌లు, అప్‌డేట్‌లు అన్నీ ఆన్‌లైన్‌లో పొందగలిగేలా ఈ ప్లాట్‌ఫామ్ రూపొందించబడింది. యూపీఐ, ఆన్‌లైన్ బ్యాంకింగ్, జీతం సర్దుబాటు వంటి అనేక చెల్లింపు మార్గాలు అందుబాటులో ఉన్నాయి.

### హెచ్‌సిహెచ్ హైదరాబాద్‌లో రోబోటిక్స్ పునరావాస కేంద్ర ప్రారంభం



వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా హెచ్‌సిహెచ్ సువితాస్ రిహాబిలిటేషన్ సెంటర్, హైదరాబాద్‌లో అత్యాధునిక రోబోటిక్స్ అండ్ రికవరీ ల్యాబ్‌ను ప్రారంభించింది. ఈ కేంద్రం స్ట్రోక్ మరియు న్యూరో రిహాబిలిటేషన్ రంగంలో కొత్త మైలురాయిగా నిలుస్తోంది. రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు, డేటా విశ్లేషణ, మానవ సంరక్షణ సమన్వయంతో అత్యంత వేగవంతమైన మరియు సమర్థవంతమైన పునరావాసాన్ని అందించడమే దీని లక్ష్యం. తెలంగాణలో స్ట్రోక్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, 18 నుండి 45 ఏళ్ల వయస్సు గల వ్యక్తుల్లో కూడా ఈ వ్యాధి పెరుగుతోంది. జీవనశైలి, ఒత్తిడి, స్థూలకాయం, కోవిడ్ అనంతర సమస్యలు కారణాలుగా చెప్పబడుతున్నాయి. ఈ పరిస్థితిలో ప్రత్యేక పునరావాస సేవల అవసరం పెరుగుతుండగా, హెచ్‌సిహెచ్ రోబోటిక్స్ ద్వారా పునరావాసాన్ని శాస్త్రీయంగా, కొలిచే విధంగా, రోగి కేంద్రంగా మార్చుతోంది. ఈ ల్యాబ్‌లో గైట్ ట్రైనింగ్ సిస్టమ్స్, ఆర్మ్ మరియు హ్యాండ్ రిహాబిలిటేషన్ యూనిట్స్, ఎన్ఎంఈఎస్ పరికరాలు, వీఆర్ థెరపీ, గేమిఫైడ్ బ్యాలెన్స్ బోర్డ్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరికరాలు అమర్చబడ్డాయి. వీటి సహాయంతో రోగులు నడవడం, మాట్లాడటం, సమతుల్యం సాధించడం వంటి పనులను వేగంగా పునరుద్ధరించగలుగుతున్నారు. “గైటర్” అనే భారతదేశంలో తయారైన ప్రధాన రోబోటిక్ గైట్ ట్రైనర్ దేశీయ మెడికల్ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోంది. డా. గౌరవ్ ఠుక్రాల్, అంకిత్ గోయెల్ మరియు డా. బి.ఎన్.వి. రాజు లు ఈ కార్యక్రమంలో పాల్గొని, రోబోటిక్స్ మరియు ఏఐ సమన్వయంతో పునరావాస ప్రక్రియను శాస్త్రీయంగా, వేగవంతంగా, ప్రేరణాత్మకంగా మార్చడమే హెచ్‌సిహెచ్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ల్యాబ్ రోగుల జీవనాన్ని తిరిగి కదలికలోకి తెచ్చే, ఆశను నింపే కేంద్రంగా రూపుదిద్దుకుంది.

### జపాన్‌లో హోండా 0 ఆల్ఫా ఎలక్ట్రిక్ ఎస్యూవీ ప్రోటోటైప్ ఆవిష్కరణ



హోండా మోటార్ కంపెనీ జపాన్ మొబిలిటీ షో 2025లో తన నూతన తరం ఎలక్ట్రిక్ వాహనమైన “హోండా 0 ఆల్ఫా” ప్రోటోటైప్‌ను ప్రపంచానికి పరిచయం చేసింది. ఇది హోండా 0 సిరీస్‌లో భాగమై, స్మార్ట్ టెక్నాలజీతో రూపొందించిన అత్యాధునిక ఎస్యూవీగా నిలుస్తోంది. నగర మరియు ప్రకృతి వాతావరణాలకు అనుగుణంగా రూపకల్పన చేయబడిన ఈ వాహనం విస్తృత అంతర్గత స్థలాన్ని, అత్యుత్తమ సౌకర్యాన్ని అందిస్తుంది. జపాన్ మరియు భారతదేశంలో ప్రధానంగా 2027లో ఈ మోడల్ విక్రయాలు ప్రారంభం కానున్నాయి. హోండా 0 ఆల్ఫా రూపకల్పన “తక్కువ, తేలిక, తెలివైన” అనే అభివృద్ధి సూత్రాలపై ఆధారపడి ఉంది. తక్కువ ఎత్తుతో కూడిన సన్నని కేబిన్ రూపకల్పన ద్వారా, ప్రయాణికులకు విశాలమైన అంతర్గత స్థలం కల్పించబడింది. ముందుభాగంలో లైట్లు, ఛార్జింగ్ లిడ్, ఎంబ్లెమ్‌లన్నీ ఒకే బ్లాక్ ప్రాంతంలో ఏకీకృతమయ్యాయి. వెనుక భాగంలో యూ ఆకారపు లైటింగ్ డిజైన్ వాహనం యొక్క ఆధునికతను ప్రతిబింబిస్తుంది. మొత్తం మీద, ఇది సొగసైన, శాస్త్రీయంగా రూపుదిద్దుకున్న భవిష్యత్ ఎలక్ట్రిక్ ఎస్యూవీగా నిలుస్తోంది.

### హైదరాబాద్ ఇనార్బిట్ మాల్‌లో న్యూ బ్యాలెన్స్ రెండో స్టోర్ ప్రారంభం




ప్రపంచ ప్రసిద్ధ అథ్లెటిక్ బ్రాండ్ న్యూ బ్యాలెన్స్ హైదరాబాద్‌లో తన రెండవ స్టోర్‌ను ఇనార్బిట్ మాల్‌లో ప్రారంభించింది. ఇది సౌత్ సిటీ క్యాపిటల్ మాల్‌లోని ప్రస్తుత స్టోర్ తరువాత మరో ముఖ్యమైన విస్తరణగా నిలుస్తోంది. భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ఈ బ్రాండ్, నాణ్యత, రన్నింగ్ టెక్నాలజీ, స్టైల్ కలయికతో వినియోగదారులకు ఆధునిక అనుభవాన్ని అందిస్తోంది. ఇనార్బిట్ మాల్ స్టోర్ సాంప్రదాయ రిటైల్ స్థలాన్ని మించి, బ్రాండ్ ఆత్మను ప్రతిబింబించేలా రూపుదిద్దబడింది. కొత్త కలెక్షన్లు, నూతన డిజైన్, అథ్లెట్ ప్రేరణతో కూడిన ఉత్పత్తులను వినియోగదారులు అనుభవించేందుకు ప్రత్యేక ఈవెంట్ నిర్వహించబడింది. న్యూ బ్యాలెన్స్ ఇండియా కంట్రీ మేనేజర్ రజనీష్ దాదర్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఫిట్‌నెస్ పట్ల పెరుగుతున్న ఆసక్తి, సజీవ కమ్యూనిటీ సంస్కృతి ఈ విస్తరణకు సరైన వేదికగా నిలుస్తోందని తెలిపారు.

### హైదరాబాద్ దేశంలో నాలుగో అతిపెద్ద క్రిప్టో కేంద్రంగా నిలిచింది

భారతదేశంలో అతిపెద్ద క్రిప్టో ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ అయిన కాయిన్‌స్విచ్ విడుదల చేసిన “ఇండియాస్ క్రిప్టో పోర్ట్‌ఫోలియో: హౌ ఇండియా ఇన్వెస్ట్స్” రిపోర్ట్ ప్రకారం, హైదరాబాద్ క్రిప్టో పెట్టుబడుల్లో దేశవ్యాప్తంగా నాలుగో స్థానాన్ని కొనసాగించింది. నగరంలోని పెట్టుబడిదారుల 70.4% పోర్ట్‌ఫోలియోలు లాభంలో ఉన్నాయని నివేదిక వెల్లడించింది. హైదరాబాద్ పెట్టుబడిదారులు డేటా ఆధారిత, దీర్ఘకాల దృష్టితో కూడిన శాస్త్రీయ పెట్టుబడి పద్ధతులను అవలంబిస్తున్నారని రిపోర్ట్ స్పష్టం చేసింది. క్రిప్టో పెట్టుబడుల్లో జెన్‌జెడ్ వయస్సు వర్గం (18–25) 37.6% వాటాతో ముందంజలో ఉండి, కాగా మిలీనియల్స్ 37.3% వద్ద ఉన్నారు. పెద్ద క్యాప్ ఆస్తులు 37.3%, మిడ్ క్యాప్ 32%, స్మాల్ క్యాప్ 6.7% వాటాలను కలిగి ఉన్నాయి. జూలై 2025 అత్యంత చురుకైన ట్రేడింగ్ నెలగా నమోదైంది, బిట్‌కాయిన్ ర్యాలీతో వ్యాపార పరిమాణాలు గరిష్ఠ స్థాయికి చేరాయి. కాయిన్‌స్విచ్ వైస్ ప్రెసిడెంట్ బాలాజీ శ్రీహరి ప్రకారం, భారత క్రిప్టో మార్కెట్ పరిపక్వ దశలోకి ప్రవేశిస్తోందని, భవిష్యత్తులో టియర్ 2 మరియు టియర్ 3 నగరాలు ఈ అభివృద్ధికి దిశానిర్దేశం చేయనున్నాయని పేర్కొన్నారు.

## నష్టాల్లో ముగిసిన సూచీలు



ముంబయి: మార్కెట్ అంచనాలకు అనుగుణంగానే అమెరికా ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లలో పావు శాతం కోత విధించింది. అదే సమయంలో భవిష్యత్ వడ్డీరేట్ల కోతపై కీలక సంకేతాలు ఇచ్చింది. ఈ ఏడాదిలో మరోసారి రేట్ల కోత ఉండబోదని ఫెడ్ చీఫ్ జెరోమ్ పోవెల్ హింట్ ఇచ్చారు. దీంతో మదుపర్ల సెంటిమెంట్ దెబ్బతింది. దీంతో ప్రపంచ మార్కెట్లతో పాటు మన మార్కెట్ సూచీలు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. అదే సమయంలో అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒప్పందం కుదురుతుందన్న వార్తల వేళ మదుపర్లు అప్రమత్తత పాటించారు. ముఖ్యంగా మెటల్, ఐటీ, ఎఫ్ఎంసీసీ, ఫార్మా స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి.

సెన్సెక్స్ ఉదయం 84,750.90 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,997.13) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. చివరికి 592.67 పాయింట్ల నష్టంతో 84,404.46 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 176.05 పాయింట్లు నష్టపోయి 25,877.85 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.70గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎల్‌అండ్‌టీ, బీఈఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ, అదానీ పోర్ట్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.53 ఆలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3986 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## హైదరాబాదు 2025 స్టార్టప్‌లలో ఆధునిక రంగాలు ప్రాధాన్యం




హైదరాబాదులో స్టార్టప్‌ల రంగంలో వాయుసేన, సాఫ్ట్‌వేర్ సేవలు, విద్యా సాంకేతికత ప్రముఖంగా ఉన్నాయి. లింక్డ్ఇన్ 2025 టాప్ స్టార్టప్‌ల జాబితా ప్రకారం, స్కైరూట్ ఎరోస్పేస్ ప్రథమ స్థానంలో ఉంది, రీసైకల్ రీక్వల్ రెండో స్థానంలో, స్వైప్ సాస్ కంపెనీ మూడో స్థానంలో నిలిచాయి. ఈ జాబితా ఉద్యోగ వృద్ధి, నైపుణ్య ఆకర్షణ, మరియు టాప్ ట్యాలెంట్ ఆకర్షణ ఆధారంగా రూపొందించబడింది. ఆకాశయాన, రక్షణ రంగంలో స్కైరూట్ ఎరోస్పేస్, జేమ్ ఎరోస్పేస్ వంటి సంస్థలు ముఖ్యమైన సామర్థ్యాలను నిర్మిస్తున్నాయి. విద్యా రంగంలో ఫ్రాంట్‌లైన్స్ ఎడ్యుటెక్, భాంజు, కోస్మూల్ వంటి సంస్థలు కొనసాగుతున్నాయి. జీవితశాస్త్ర, లైఫ్ సైన్స్ రంగంలో విజెన్ లైఫ్ సైన్స్, మరియు ఎఐ ఆధారిత సాస్ కంపెనీలైన క్రెడ్జెనిక్స్, స్వైప్ ఉద్యోగావకాశాలను పెంచుతున్నాయి. లింక్డ్ఇన్ నిపుణులు నీరాజిత బెనర్జీ సూచన ప్రకారం, ఉద్యోగ అవకాశాలను తెలుసుకోవడానికి కంపెనీల విస్తరణ, నూతనతను మాత్రమే కాకుండా ఆచరణాత్మక వ్యాపార నమూనాలను కూడా పరిశీలించాలి. ఆధునిక స్టార్టప్‌లలో స్థిరమైన నాయకత్వం, నైపుణ్య అభివృద్ధి, మరియు సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టడం ముఖ్యమే. వ్యాపార విస్తరణ, ఫండింగ్, ఉత్పత్తి ప్రారంభాలు మరియు మార్కెట్ విస్తరణలను గమనించడం ద్వారా అవకాశాలను ముందుగానే గుర్తించవచ్చు. సమస్య పరిష్కారం, నూతనత, మరియు ఆచరణ శ్రమ కలిసిన కంపెనీలలో చేరడం ద్వారా మీరు నిరంతర వృద్ధి సాధించవచ్చు.

## భారత యువ వినూత్నతల్లో సామ్‌సంగ్ 2025 విజేతలు




సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో 2025 కార్యక్రమంలో భారత యువత ప్రావీణ్యాన్ని ప్రదర్శించింది. ఈ ఏడాది గెలిచిన టాప్ నాలుగు జట్లు ు పర్సెవియా (బెంగళూరు), నెక్స్ట్‌ప్లే.ఏఐ (ఔరంగాబాద్), పారాస్పీక్ (గుర్గాం) మరియు పృథ్వీ రక్షక (పలాము) ు ఐఐటి ఢిల్లీలో ఇన్క్యుబేషన్ సాయం కోసం ఒక్కో కోటి రూపాయల గ్రాంట్ అందుకున్నాయి. ఈ జట్లు తమ ప్రోటోటైప్స్‌ను వాస్తవ ప్రపంచ సమస్యలకు అనుగుణంగా విస్తరించేందుకు మెంటార్‌షిప్ మరియు సాంకేతిక మద్దతు పొందనున్నాయి.

వివిధ విభాగాల్లో నాలుగు థీమ్‌లను ఆధారంగా పంచుకున్న ఈ పోటీలో, యువత క్రీడలు, ఆరోగ్యం, పరిసరాలు, మరియు సమాజ సేవల కోసం సాంకేతిక పరిష్కారాలను రూపొందించింది. పర్సెవియా గోచరతల సమస్యలను ఎఐ చాపీతో పరిష్కరించే గ్లాసెస్ రూపొందించింది. నెక్స్ట్‌ప్లే.ఏఐ క్రీడల్లో సరైనత, సమానత్వం కోసం ఎఐ వెర్చువల్ కోచ్ మరియు రిఫరీ వ్యవస్థను అందించింది. పారాస్పీక్ డీప్-లెర్నింగ్ ద్వారా అస్పష్ట వాగ్మిని సాఫీగా మార్చే పరికరాన్ని తయారు చేసింది. పృథ్వీ రక్షక గ్రీన్ యాప్ ద్వారా పునర్వినియోగం మరియు వృక్షం సంరక్షణలో సామాజిక అవగాహన కలిగించింది.

టాప్ 20 జట్లు ఒక్కో లక్ష రూపాయలు మరియు గెలాక్సీ జెడ్ ఫ్లిప్ స్మార్ట్‌ఫోన్లను పొందాయి. ఈ కార్యక్రమం స్టార్టప్ ఇండియా, మెయిటి స్టార్టప్ హబ్, అటల్ ఇన్నోవేషన్ మిషన్ వంటి సంస్థలతో బహు-సంవత్సర భాగస్వామ్యాలను స్థాపించింది. ఈ విధంగా యువతను సాంకేతిక నైపుణ్యాలతో శక్తివంతం చేసి, భారతదేశంలో ఇనోవేషన్ వాతావరణాన్ని మరింత విస్తరించింది.

ప్రతి రాష్ట్రం నుంచి విద్యార్థులు పాల్గొని, చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రతిభా ప్రదర్శనలు అందించటం గమనార్హం. సాంకేతిక పరిజ్ఞానం మరియు ఐఐటీ ఢిల్లీ ఫిట్టు లాబ్స్ మద్దతుతో, ఈ యువ వినూత్నతల శక్తి సమాజాన్ని మార్చే సామర్థ్యాన్ని కలిగి ఉంది. సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో 2025 భారత యువతను శిక్షణ ఇచ్చి, భవిష్యత్ సాంకేతిక పరిష్కారాలను రూపొందించేందుకు ప్రేరేపిస్తోంది.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా జాగ్రత్తా అవగాహన వారాన్ని ఆచరించేది

BOI
Relationship beyond banking

ముంబై, 30 అక్టోబర్ 2025: ప్రభుత్వ రంగ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 27 అక్టోబర్ నుండి 2 నవంబర్ 2025 వరకు జాగ్రత్తా అవగాహన వారాన్ని నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం “విజిలెన్స్: మన అందరి బాధ్యత” అనే అంశంపై ఈ వారాన్ని నిర్వహిస్తున్నారు. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ %ఁ% సీఈఓ శ్రీ రజనీష్ కర్ణాటక్, 27 అక్టోబర్ 2025న హిందీలో సమగ్రత ప్రమాణాన్ని అడిగారు. ఈ సందర్భంగా, బ్యాంక్ సిబ్బంది హెడ్ ఆఫీస్ ప్రాంగణంలో మానవ గొలుసును ఏర్పరచి, జాగ్రత్తా మరియు సమగ్రత సందేశాన్ని ప్రదర్శించారు. బ్యాంక్ అన్ని కార్యకలాపాల్లో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం, నైతికతను పాటించేందుకు కట్టుబడి ఉంది. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సివిసి) సూచనల ప్రకారం, పిఐడిపిఐ ఫిర్యాదులను ప్రేరేపించే, అవగాహన పెంపొందించే చర్యలు తీసుకుంటోంది.

జనాలకు అవగాహన కల్పించడానికి గ్రామ సభ్యాలు, ఫిర్యాదు పరిష్కార శిబిరాలు, క్విజ్‌లు, వ్యాస, చిత్రకళ, రంగోలి, ఆడియో-విజువల్ సెషన్స్, సైబర్ ఫ్రాడ్‌లు పై వర్క్‌షాపులు నిర్వహించబడ్డాయి.

పాఠశాల, కళాశాల విద్యార్థుల కోసం వ్యాసం, వాదనల వంటి పోటీలు కూడా నిర్వహించబడ్డాయి. విజిలెన్స్ అవగాహన వారాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ చివరి వారం నిర్వహిస్తారు, ఇది సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతితో సమకాలీనంగా వస్తుంది. ఈ కార్యక్రమం, బ్యాంక్ ఆఫ్ ఇండియా సమగ్రత, పారదర్శకత మరియు బాధ్యతాయుతతలో కట్టుబడిని, మరియు చురుకైన పౌర పాలుపనిలో భాగస్వామ్యం ద్వారా అవగాహన పెంపును పునరుద్ధరిస్తుంది.

## టీసీఐ రెండు త్రైమాసికం ఆర్థిక వృద్ధి ప్రకటించింది

TCI
LEADERS IN LOGISTICS

ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (టీసీఐ) 2025 సెప్టెంబర్ 30 వరకు రెండవ త్రైమాసికంలో 8% రేవెన్యూ వృద్ధిని నమోదు చేసింది. ఈ కాలంలో ఇబిఐటిడిఏ 7% పెరిగి ₹1624 కోట్లకు చేరింది, %ూూ% 6% వృద్ధి పొందింది. కాన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ రిపోర్ట్‌లలో రెండు ప్రదర్శనలు సానుకూలంగా ఉన్నాయి. 6 నెలల వ్యవధిలో కూడా రేవెన్యూ 8.3%, ఇబిఐటిడిఏ 9.3%, పిఏటి 11% వృద్ధి చూపింది. వ్యవస్థాపకులు, ఆటో, ఎఫ్ఎంసిజి మరియు కన్స్యూమర్ డ్యూరబుల్స్ డిమాండ్ పెరుగుదల వల్ల స్థిరమైన ప్రదర్శన సాధించినట్లు పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 అమలుతో సరళీకృత పన్ను విధానం, వేగవంతమైన సరఫరా, వేర్‌హౌసింగ్ విస్తరణ, ఆటోమేషన్ మరియు మల్టిమోడల్ లోజిస్టిక్స్ పై పెట్టుబడులు కొనసాగించబడుతున్నాయి. పర్యావరణ సుస్థిరతపై కూడా శ్రద్ధ పెట్టడం జరిగింది. గ్రీన్ ఫ్లీట్, ప్రత్యామ్నాయ ఇంధన సాంకేతికత, శుద్ధి శక్తి, వ్యర్థ నిర్వహణ, మోడల్ మార్పు వ్యూహాలు చేపట్టబడ్డాయి. టిసిఐ-ఐఐఎం బాంగ్లోర్ ల్యాబ్ రూపొందించిన టిఇఎంటి టూల్ డిపిఐఐటి ద్వారా స్వీకరించబడింది, దీని ద్వారా లోజిస్టిక్స్ పరిశ్రమలో ఉత్సర్గలను కొలవడం సులభమైంది.

## ఫ్లిప్‌కార్ట్ ఆన్‌లైన్ షాపింగ్‌లో సైబర్ భద్రత

Flipkart

భారతీయులు ఆన్‌లైన్ షాపింగ్‌కు ఎక్కువగా వెళ్లడం వలన సైబర్ మోసాల సంఖ్య కూడా పెరుగుతోంది. ఫేక్ లింకులు, ఫిషింగ్ కాల్స్, మాలిషియస్ యాప్స్ వంటి ఉపాయాలతో అవినీతిజనులు వినియోగదారులను మోసం చేయడానికి ప్రయత్నిస్తారు.

స్కామ్ కాల్స్, సోషల్ ఇంజినీరింగ్ వంటి మోసపు చర్యలకు జాగ్రత్తగా ఉండాలి. ఫ్లిప్‌కార్ట్ ఎప్పుడూ ఓటిపి, పిన్, సివివి వంటి వ్యక్తిగత సమాచారాన్ని అడగదు. “చాలా మంచి డీల్స్” వంటి ఆఫర్లకు లోబడకూడదుబీ అధికారిక యాప్ ద్వారా మాత్రమే డీల్స్ ధృవీకరించాలి.

ఎస్ఎంఎస్, ఇమెయిల్, పాప్-అప్ లింక్స్ వలన వచ్చే మాలిషియస్ లింక్‌లను ఫాలో అవ్వకూడదు. ఫేక్ వెబ్‌సైట్లను గుర్తించడానికి స్పెల్లింగ్ పొరపాట్లు, లోగోలు, సెక్యూరిటీ సర్టిఫికెట్ లేకపోవడం వంటి సూచనలను చూడాలి.

ఖాతా భద్రత కోసం బలమైన, ప్రత్యేక పాస్‌వర్డ్ ఉపయోగించాలి, యాప్‌లు, బ్రౌజర్ కాషే, డౌన్‌లోడ్‌లను పరిశీలించి, అవసరమైతే ఫ్యాక్టరీ రీసెట్ చేయాలి. సందేహాస్పద కార్యకలాపాలను వెంటనే ఫ్లిప్‌కార్ట్ హెల్ప్ సెంటర్‌కు రిపోర్ట్ చేయాలి. జాగ్రత్తగా ఉండడం, సరైన వనరులను ధృవీకరించడం మోసాలను నివారించగలిగే మార్గం.

## డెకథ్లాన్ కిప్స్టా రెసిస్ట్ ఫుట్‌బాల్ సిరీస్ విడుదల



డెకథ్లాన్ భారతదేశంలోని విభిన్న ఉపరితలాల్లో ఆడే ఫుట్‌బాల్ క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా కిప్స్టా రెసిస్ట్ ఫుట్‌బాల్ సిరీస్‌ను ప్రారంభించింది. ఇది పూర్తిగా భారతదేశంలో తయారు చేయబడినది మరియు స్థానిక అవసరాలను తీర్చే విధంగా రూపకల్పన చేయబడింది. ఈ సిరీస్ కఠిన, తడి, అసమాన మైదానాలలోనూ స్థిరమైన పనితీరును అందిస్తుంది.

ట్రైనింగ్ హై రెసిస్ట్ బాల్ – ట్రైనింగ్ హై రెసిస్ట్ బాల్ భారతదేశంలోని విభిన్న ఆట ఉపరితలాలను సైతం తట్టుకునే రీతిలో విశ్వసనీయత కోసం రూపొందించబడింది. దృఢమైన, రాపిడి-నిరోధక రబ్బరు బయటి పొరతో తీర్చిదిద్దబడింది, ఇది సాధారణ శిక్షణ మరియు వినోద మ్యాచ్‌ల కోసం దీర్ఘకాలిక పనితీరును నిర్ధారిస్తుంది. కఠినమైన నేల, బురద, కంకర మరియు కృత్రిమ లేదా సహజ గడ్డిపై ఉపయోగించడానికి అనుకూలం, బంతి దృఢత్వం మరియు బౌన్స్ కోసం ఫిఫా ప్రాథమిక ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. ఇది సరసమైన ధర వద్ద బలమైన సాంకేతిక పనితీరును అందిస్తుంది, ఎక్కువ మంది ఆటగాళ్లు స్థిరంగా మరియు నమ్మకంగా శిక్షణ పొందేందుకు వీలు కల్పిస్తుంది. క్లబ్ హై రెసిస్ట్ బాల్ – పోటీ మరియు క్లబ్-స్థాయి ఆట కోసం క్లబ్ హై రెసిస్ట్ బాల్ రూపొందించబడింది, మెరుగైన నియంత్రణతో కలిపి మెరుగైన మన్నికను అందిస్తుంది. ఫోమ్ తో కూడిన దాని రబ్బరు బాహ్య కవర్ లామినేషన్ కఠినమైన ఉపరితలాలపై నిరోధకతను కొనసాగిస్తూ మృదువైన అనుభూతిని మరియు ఖచ్చితమైన బంతి ప్రతిస్పందనను అందిస్తుంది. అంతేకాకుండా, థర్మోఫ్యూజన్ స్టిచింగ్ టెక్నాలజీ బంతి యొక్క మెరుగైన జీవితకాలాన్ని నిర్ధారిస్తుంది. కృత్రిమ మరియు సహజ గడ్డి నుండి కంకర మరియు బురద వరకు బహుళ మైదానాల్లో ఉపయోగం కోసం ఇంజనీరింగ్ చేయబడింది, ఇది నాణ్యత మరియు స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఫిఫా ప్రాథమిక ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. క్రీడను ప్రజాస్వామ్యీకరించడంలో డెకథ్లాన్ నమ్మకాన్ని ప్రతిబింబిస్తూ, క్లబ్ హై రెసిస్ట్ బాల్ సరసమైన ధరకు అధునాతన పనితీరును అందిస్తుంది, వారి ఆటను ఉన్నతీకరించాలని కోరుకునే ఆటగాళ్లకు మద్దతు ఇస్తుంది.

డెకథ్లాన్ ఫుట్‌బాల్ కమ్యూనిటీని ప్రోత్సహించడానికి, సిరీస్ సరసమైన ధరలో అందుబాటులో ఉంది. అన్ని స్థాయిల ఆటగాళ్లు తమ నైపుణ్యాన్ని పెంచుకోవడానికి, ఆటను ఆనందించడానికి, ఫుట్‌బాల్ యొక్క నిజమైన సంతోషాన్ని అనుభవించడానికి వీలు కల్పిస్తుంది. ఈ సిరీస్ ఇప్పుడు అన్ని డెకథ్లాన్ స్టోర్లలో మరియు ఆన్‌లైన్ ద్వారా (http://www.decathlon.in) లో లభిస్తుంది.

### జస్ట్‌డయల్ నివేదికలో వాహన శోధనల విపరీత పెరుగుదల వెల్లడి

జస్ట్‌డయల్ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం, భారత్‌లో ఆటోమొబైల్ శోధనల్లో భారీ పెరుగుదల నమోదైంది. సెప్టెంబర్ నుండి అక్టోబర్ మధ్యకాలం వరకు, రెండు చక్ర వాహనాల శోధనలు దేశవ్యాప్తంగా 306% పెరిగాయి, కాగా నాలుగు చక్ర వాహనాల శోధనలు 193% పెరిగాయి. ఈ వృద్ధి ప్రధానంగా పండుగ సీజన్ కొనుగోలు ఉత్సాహం మరియు జీఎస్టీ తగ్గింపు ప్రభావంతో చోటుచేసుకుంది. హైదరాబాద్‌లో రెండు చక్ర వాహనాల శోధనలు 129% పెరగగా, ఢిల్లీ, ముంబై, పుణే, చెన్నై, బెంగళూరు వంటి నగరాలు కూడా గణనీయ వృద్ధిని చూపించాయి. పెట్రోల్ మరియు డీజిల్ చిన్న కార్లపై పన్ను రేటు 28% నుండి 18%కు తగ్గించడంతో కొనుగోలు సామర్థ్యం పెరిగింది. దీంతో ఎంట్రీ-లెవల్ మరియు కాంపాక్ట్ వాహనాలపై ఆసక్తి గణనీయంగా పెరిగింది. నాలుగు చక్ర వాహనాల శోధనల్లో బెంగళూరు (+153%), ముంబై (+125%), పుణే (+123%) నగరాలు ముందంజలో ఉన్నాయి. పండుగ ఉత్సాహం మరియు పన్ను సడలింపులు కలిసి దేశంలోని ఆటోమొబైల్ మార్కెట్ పునరుజ్జీవనానికి దోహదం చేస్తున్నాయని నివేదిక వెల్లడించింది. భరించగలిగే సామర్థ్యం, ఆకాంక్ష మరియు ప్రాప్యత కలయిక భారత ఆటోమొబైల్ రంగాన్ని కొత్త వృద్ధి దిశగా తీసుకెళ్తోంది.

### హెచ్‌సిఎల్ టెక్, టాలెంట్స్ ఆఫ్ ఎండియర్మెంట్ ఏఐ విద్యా భాగస్వామ్యం




హెచ్‌సిఎల్ టెక్ మరియు టాలెంట్స్ ఆఫ్ ఎండియర్మెంట్ (టాలెన్) కలిసి ఏఐ ఆధారిత లెర్నింగ్ మరియు డెవలప్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా ఎచ్సీఎల్‌టెక్ యొక్క లిలికెరీర్ షేపర్‌లిలి ప్లాట్‌ఫారమ్ మరియు టాలెన్ యొక్క విద్యా, నియామక నూతన విధానాలను సమన్వయం చేయడం ద్వారా భవిష్యత్‌కు సిద్ధమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం. ఈ ప్రాజెక్ట్‌లో హైరింగ్ సొల్యూషన్‌లు, పాత్ర ఆధారిత నైపుణ్యాభివృద్ధి, టెక్ ప్రోగ్రామ్‌లు, ఏఐ ఆధారిత లెర్నింగ్ ఉత్పత్తులు, మాస్టర్‌క్లాస్‌లు వంటి అంశాలు ఉంటాయి. ఎచ్సీఎల్‌టెక్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి శ్రీమతి శివశంకర్ మాట్లాడుతూ, “ఏఐ వేగం, వ్యాప్తిని తెస్తుంది, కానీ మార్పు దిశను నిర్ణయించేది మానవ విలువలే” అని అన్నారు. టాలెన్ వ్యవస్థాపకుడు డా. అబెద్ బైదాస్ ప్రకారం, భవిష్యత్ కార్యాలయాలు డిజిటల్ పురోగతితో పాటు మానవతా విలువలతో కూడి ఉండాలని, ఈ భాగస్వామ్యం నైపుణ్యం మరియు నైతికత సమతుల్యాన్ని నెలకొల్పడానికే ఉద్దేశించబడిందని పేర్కొన్నారు. ఈ ఏఐ ఆధారిత విద్యా వ్యవస్థ సంస్థలలో నూతన ఆవిష్కరణ, నాయకత్వం మరియు మానవ విలువలను సమన్వయం చేయనుంది.

### ఐఎస్బీ ప్రారంభించిన ఏఐ ఫ్యాక్టరీ - బాధ్యతాయుత ఆవిష్కరణ కేంద్రం



ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ) తన ఏఐ వెంచర్ ఇనిషియేటివ్ లో భాగంగా “ఏఐ ఫ్యాక్టరీ”ని ప్రారంభించింది. హైదరాబాద్ క్యాంపస్‌లో జరిగిన ఈ ఆవిష్కరణలో 650కి పైగా పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, కార్పొరేట్ నాయకులు పాల్గొన్నారు. ఈ ప్లాట్‌ఫారమ్ భారతదేశంలోని కృత్రిమ మేధస్సు సామర్థ్యాన్ని సమాజానికి ఉపయోగకరమైన, మార్కెట్‌కి సిద్ధమైన పరిష్కారాలుగా మలచడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఏఐ ఫ్యాక్టరీ ద్వారా ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, పరిశోధకులు తమ ఆలోచనలను బాధ్యతాయుతమైన, ప్రభావవంతమైన పరిష్కారాలుగా మార్చుకునే అవకాశం పొందుతారు. ఇది ఆరు ముఖ్య ఇంజిన్‌లతో పనిచేస్తుంది %–% ఏఐ ల్యాబ్స్, డిస్కవరీ మార్కెట్‌ప్లేస్, స్కేల్ సపోర్ట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యాక్సెస్, రెస్పాన్సిబుల్ ఏఐ ఫ్రేమ్‌వర్క్‌లు, మరియు రీసెర్చ్ టు వెంచర్ అనువర్తనం. ఇప్పటికే ఆల్జీమర్ అంచనా, వ్యవసాయ రోబోటిక్స్, స్థానిక భాషలలో ఏఐ పరిష్కారాల వంటి ప్రాజెక్ట్‌లతో ఈ కార్యక్రమం పనిచేస్తోంది. ప్రొఫెసర్ భగవాన్ చౌదరి మాట్లాడుతూ, “ఏఐ ఫ్యాక్టరీ అనేది ప్రతిభ, పరిశోధన మరియు పరిశ్రమ సమన్వయం ద్వారా దేశంలో ప్రభావవంతమైన ఏఐ పరిష్కారాలను అందించే కీలక దశ” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాధన్ పిల్లుట్ల, దీపా మణి, సుధీర్ వోలేటి వంటి అధ్యాపకులు పాల్గొంటున్నారు. ఆరోగ్యం, వ్యాపార వ్యవస్థలు, ప్రవర్తనా శాస్త్రాల రంగాల్లో బాధ్యతాయుత ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించడం ఈ ప్రణాళిక యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈవెంట్‌లో ఐఎస్బీ తన ఐ-వెంచర్ విభాగం ద్వారా మఫ్సిస్ ఫౌండేషన్, ఏడబ్ల్యూఎస్, టి-హబ్, టి-ఏఐఎమ్ (నాస్కామ్ ఆధ్వర్యంలో), జ్యుపిటర్ ఏఐ ఫౌండేషన్, ఐఐఐటి హైదరాబాద్, కెఎంసీ మణిపాల్ వంటి సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యాలు భారతదేశంలో బాధ్యతాయుత, సమగ్ర, స్థిరమైన ఏఐ ఆవిష్కరణలకు పునాది వేయనున్నాయి.

### ఫెడెక్స్ హెచ్చరిక -నకిలీ ఉద్యోగ మోసాలపై సైబర్ జాగ్రత్తలు

FedEx

ఉద్యోగాల కోసం పోటీ పెరుగుతున్న నేపథ్యంలో, నకిలీ రిక్రూట్‌మెంట్ మోసాలు వేగంగా విస్తరిస్తున్నాయని ఫెడెక్స్ హెచ్చరించింది. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ “ఆన్‌లైన్ జాబ్ ఫ్రాడ్” ను అధికారిక నేరంగా గుర్తించింది. మోసగాళ్లు విశ్వసనీయ బ్రాండ్ పేర్లను దుర్వినియోగం చేసి, అభ్యర్థుల నుండి శిక్షణ, వీసా ప్రాసెసింగ్ లేదా అప్లికేషన్ ఫీజుల పేరుతో డబ్బు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే నకిలీ విదేశీ నియామక నెట్వర్క్‌లపై చర్యలు తీసుకుంటూ, మోసపోయిన కార్మికులను రక్షించడం ద్వారా సమస్య తీవ్రతను వెల్లడించింది. ఫెడెక్స్ సూచనల ప్రకారం, అధిక ఆదాయం వాగ్దానాలు, అత్యవసర చెల్లింపుల అభ్యర్థనలు, అనధికార ఇమెయిల్స్ లేదా వాట్సాప్ సందేశాలు, రిఫరల్ స్కీములు, నకిలీ వెబ్‌సైట్లు వంటి లక్షణాలు మోసాలకు సూచికలు. అభ్యర్థులు ఎప్పుడూ అధికారిక కంపెనీ పేజీల ద్వారానే ఉద్యోగ సమాచారాన్ని ధృవీకరించాలి, ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లింపులు చేయకూడదు. విదేశీ అవకాశాల కోసం భారత రాయబార కార్యాలయాల ద్వారా నిర్ధారణ చేయాలి. మోసం అనుమానం ఉన్నవారు 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయవచ్చు లేదా (http://www.cybercrime.gov.in) లో ఫిర్యాదు చేయవచ్చు. ఫెడెక్స్ నియామక ప్రక్రియలో ఎటువంటి చార్జీలు వసూలు చేయదని స్పష్టంగా తెలిపింది.

### భారత ఇన్సుర్‌టెక్ 2025లో ఎఐ తో విప్లవాత్మకం

BCG
INDIA INSURTECH ASSOCIATION

భారత ఇన్సుర్‌టెక్ పరిశ్రమ 2024 నాటికి డాలర్లు 15.8 బిలియన్ విలువ, డాలర్లు 0.9 బిలియన్ ఆదాయంతో 2019 కంటే 10 రెట్లు పెరిగింది. దేశంలో 2 యూనికోర్న్ కంపెనీలు, 8 ప్లేయర్లు డాలర్లు 100 మిలియన్ నుంచి 1 బిలియన్ మధ్య, 45ం ప్లేయర్లు 1 మిలియన్ పైగా విలువ కలిగినవి. గ్లోబల్ ఇన్సుర్‌టెక్ ఫండింగ్ 2024లో డాలర్లు 4.1 బిలియన్‌కు తగ్గగా, ఎపిఎసిలో తగ్గడం, ఇఎంఇఎలో పెరుగుదల ట్రెండ్ లోటు చూపింది. భారతంలో హెల్త్ ఇన్సుర్‌టెక్ కంపెనీలు 5 పెద్ద డీల్స్‌లో 4 వరకు భాగస్వామ్యం కలిగి, మొత్తం ఫండింగ్‌లో 70% పైగా వాటా వహించాయి. జెన్ ఎఐ పరిశ్రమలో రెండవ అత్యధిక ఆమోదం పొందిన రంగంగా నిలుస్తోంది. అమ్మకాలు, అండర్‌రైటింగ్, క్లెయిమ్స్, రీన్యూయల్స్, సర్వీసింగ్ తదితరంలో జెన్ ఎఐ వినియోగంతో 10%-20% అండర్‌రైటింగ్ సామర్థ్యం, 15%-20% ఏజెంట్ ఉత్పాదకత, 20-30 తక్కువ సేవా ఖర్చులు, 3%-7% క్లెయిమ్ పేయౌట్ సమర్థత సాధించబడుతుంది. జెన్ ఎఐ భారత ఇన్సురెన్స్ వ్యవస్థకు డాలర్లు 4 బిలియన్ లాభ అవకాశాన్ని అందిస్తోంది, ఇది డాలర్లు 6 బిలియన్ ప్రస్తుత లాభంతో పోలిస్తే 60% పెరుగుదల. ఇది డాలర్లు 25 బిలియన్ అదనపు ఆదాయం, డాలర్లు 3 బిలియన్ ఖర్చు తక్కువ చేయడం ద్వారా సాధ్యమవుతుంది. విజన్ “విక్సిత్ భారత్” లక్ష్యాలను చేరుకోవడానికి, ఇండస్ట్రీ 13%-15% వార్షిక ప్రీమియం వృద్ధిని సాధించాలి. జెన్ ఎఐ విస్తరణ కోసం 2-3 అధిక విలువా ప్రాంతాలపై దృష్టి పెట్టడం, డేటా నాణ్యత పెంపు, సాంప్రదాయ మరియు జనరేటివ్ ఎఐ మధ్య సమతుల్యం, స్రవంతి అంతర్జాతీయ మోడల్, వ్యూహాత్మక ఇన్సుర్‌టెక్ భాగస్వామ్యాలు అవసరం. భారతదేశంలో 34,000 జిపియులు, 1,000 కస్టమైజ్ డేటాసెట్‌లు, మల్టీలింగ్వల్ ఎఐ మోడల్స్ వంటి ఆధునిక వనరులు సపోర్ట్ చేస్తాయి. ఇలాంటి సాంకేతిక ఆధారంతో జెన్ ఎఐ ద్వారా భారత ఇన్సురెన్స్ పరిశ్రమ సమగ్రంగా, సమర్థవంతంగా, మరియు అంతర్జాతీయంగా మోడల్ సెట్ చేయగలదు. ఇందులో ముఖ్యంగా ఇండస్ట్రీ మొత్తం స్థాయిలో జనరేటివ్ ఎఐను విస్తరించడం. ప్రస్తుతానికి 90% పైగా ఇన్సూరర్లు పైలట్ ప్రాజెక్ట్‌లు ప్రారంభించినప్పటికీ, కేవలం 7% మాత్రమే ఎంటర్‌ప్రైజ్ స్థాయిలో విస్తరించారు. పూర్తి సామర్థ్యాన్ని సాధించడానికి ఎండ్-టు-ఎండ్ విధానం అవసరం: ప్రక్రియలు, విధానాలు, మరియు ఉద్యోగుల భవిష్యత్ మోడల్స్ పునరావిష్కరించడం, అధిక విలువా వాడుక సందర్భాలను ప్రాధాన్యం ఇవ్వడం, మరియు టెక్నాలజీ-మానవ సమతుల్యాన్ని క్రమంగా అమలు చేయడం. జనరేటివ్ ఎఐ ఆధారిత పరిష్కారాలు వ్యూహాత్మకంగా నింపబడతాయి, వ్యవస్థలోకి సమగ్రంగా కొరతల రహిత, వినియోగదారులకు మెరుగైన అనుభవాన్ని అందించే మార్గం ఏర్పడుతుంది.



"మీ ముఖాన్ని ఎల్లప్పుడూ సూర్యరశ్మి వైపు ఉంచండి మరియు నీడలు మీ వెనుక పడతాయి." - వాల్ట్ విట్‌మన్



"ప్రపంచం మన ఊహకు కాన్వాస్ మాత్రమే." హెన్రీ డేవిడ్ థోరో



"మీరు సరిపోయేలా కాకుండా, ప్రభావం చూపడానికి జన్మించారు." ఫ్రాంజ్ కాఫ్కా

# అభివృద్ధి చేయని పార్టీలు మనకెందుకు?

● ఆర్జేడీ-కాంగ్రెస్ లది '5-కే' సర్కార్ అంటూ విమర్శలు ● బయటకు కలిసి ఉన్నట్టు కనిపించినా అంతర్గతంగా కొట్లాడుకునే నేతలు ● బిహార్‌ను ఆర్‌జేడీ-కాంగ్రెస్ ఎప్పటికీ అభివృద్ధి చేయలేవు ● బిహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

పట్నా: ఆర్?జేడీ, కాంగ్రెస్ బిహార్‌ను ఎప్పటికీ అభివృద్ధి చేయలేవని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ పార్టీలు దశాబ్దాలుగా బిహార్‌ను పాలించినా కేవలం ద్రోహం, తప్పుడు వాగ్దానాలు మాత్రమే ఇచ్చాయని ఆరోపించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముజఫర్‌పూర్‌లో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, ఆర్?జేడీ-కాంగ్రెస్‌పై ఈ మేరకు విరుచుకుపడ్డారు. రెండు పార్టీల మధ్య ఉన్న సంబంధం నీళ్లు, నూనె లాంటిదని విమర్శించారు.

'బిహార్ మధురమైన భాషను, సంస్కృతిని ప్రపంచంలోని ప్రతి మూలకు వ్యాప్తి చేయడం, గౌరవాన్ని పెంచడం, అభివృద్ధి చేయడం ఎన్?డీఏ, బీజేపీకి అతి పెద్ద ప్రాధాన్యత. వికసిత్ భారత్ కోసం వికసిత్ బిహార్ చాలా అవసరం. ఆర్?జేడీ, కాంగ్రెస్ బిహార్‌ను ఎప్పటికీ అభివృద్ధి చేయలేవు. కాంగ్రెస్ ఆర్?జేడీ కూటమి పాలన ఐదు 'కే' పదాల్లో చెప్పొచ్చు. కట్టా(దేశంలో తయారు చేసిన నాటు తుపాకీలు-అక్రమం), క్రూరతా(క్రూరత్వం), కటుత (దురుద్దేశం), కుశాసన (సుపరిపాలన లేకపోవడం), కరప్షన్(అవినీతి). కాంగ్రెస్- ఆర్?జేడీ పార్టీల నేతలు బయటకు కలిసి ఉన్నట్టు కనిపించినా అంతర్గతంగా కొట్లాడుకుంటారు. బిహార్‌లో ఆర్?జేడీ పాలనలో 35వేల నుంచి 40వేల కిడ్నాప్‌లు జరిగాయి. ఆ పరిస్థితి ఎంత భయంకరంగా ఉందో నేటి యువత ఊహించలేరు. ఏడుస్తూ, బాధపడుతూ ఉన్న తల్లిదండ్రుల బాధలు అప్పట్లో ఆర్?జేడీకి ఏమాత్రం పట్టనట్టు ఉండేవి. నేటికీ కూడా ప్రజల సంతోషం లేదా దుఃఖం గురించి ఎలాంటి ఆందోళన లేదు' అని ప్రధాని మోదీ మండిపడ్డారు.



**బిహార్‌ను ఎప్పటికి అభివృద్ధి చేయలేరు : మోదీ**ఆర్?జేడీ- కాంగ్రెస్? పార్టీలు ఎక్కడ ఉంటే అక్కడ ఆటవిక రాజ్యం వస్తుందని ప్రధాని మోదీ విమర్శించారు. ఎక్కడైతే ఆర్?జేడీ, కాంగ్రెస్ పార్టీల దుష్పరిపాలన ఉంటుందో అక్కడ అభివృద్ధి జాడ కనిపించదని అన్నారు. ఎక్కడ అవినీతి ఉంటుందో అక్కడ సామాజిక న్యాయం జరగదని చెప్పారు. పేదల హక్కులు దోచుకుంటారని, కొన్ని కుటుంబాలు మాత్రమే అభివృద్ధి చెందుతాయని అన్నారు. అలాంటి వ్యక్తులు బీహార్‌కు ఎప్పటికీ మంచి చేయలేరని ఆరోపించారు. ఆర్?జేడీ అధికారంలో ఉన్న సమయంలో షోరూంలో నుంచి వాహనాలను దోచుకెళ్లారని అన్నారు.

**'ఛఠ్ పూజను డ్రామాగా పేర్కొన్న కాంగ్రెస్- ఆర్‌జేడీ'**

ఛఠ్ పూజను కాంగ్రెస్-ఆర్?జేడీ డ్రామాగా పేర్కొన్నాయని, ఈ అవమానాన్ని బిహార్ ప్రజలు ఎన్నేళ్లయినా మర్చిపోరని ప్రధాని చెప్పారు. ఛఠ్ పండగకు యునెస్కో వారసత్వ గుర్తింపు తీసుకొచ్చేందుకు ఎన్?డీఏ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. 'ఛఠ్? పూజ తర్వాత ఇది నా మొదటి బిహార్ పర్యటన. ఇది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఈ పండుగు భక్తికి మాత్రమే కాదు. సమానత్వానికి నిలయం. ఛఠ్? పాటలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఓ పోటీని నిర్వహించనుంది. పోటీ విజేతను ప్రజలే నిర్ణయిస్తారు. వచ్చే ఏడాది ఛఠ్? పండుగకు ముందు విజేతలను గుర్తిస్తారు. ఛఠ్? పూజ సంప్రదాయాలను యువత పాటల ద్వారా పెద్ద నుంచి నేర్చుకుంటారు. దానిని దృష్టిలో పెట్టుకుని బహుళ కళాకారులతో కలిసి మేం ఈ ఛఠ్? పాటల పోటీని నిర్వహిస్తాం. ఇందులో దేశవ్యాప్తంగా అన్ని భాషల ప్రజలు పోటీ పడటానికి అవకాశం లభిస్తుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.






# అఫ్గాన్ సార్వభౌమత్వానికి కట్టుబడి ఉన్నాం

**భారత్ విదేశాంగశాఖ**



న్యూఢిల్లీ : అఫ్గానిస్థాన్-పాకిస్థాన్ మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న ఘర్షణలపై భారత్ స్పందించింది. అఫ్గాన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, స్వాతంత్ర్యానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పాక్ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడింది. సీమాంతర ఉగ్రవాదం కొనసాగింపును ఓహక్కుగా భావిస్తున్నట్లు కనిపిస్తోందని ధ్వజమెత్తింది. కాబుల్‌తో చర్చలు విఫలమవడానికి భారత్ కారణమంటూ పాక్ ఆరోపించిన నేపథ్యంలో విదేశాంగశాఖ ఈ విధంగా స్పందించింది. "అఫ్గానిస్థాన్ తన సొంత భూభాగాన్ని పాలించుకోవడంపై పాకిస్థాన్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని యథేచ్ఛగా కొనసాగించే హక్కు ఉందని పాక్ భావిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ చర్యలను పొరుగు దేశాలు ఆమోదించవు. అఫ్గాన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, స్వాతంత్ర్యానికి భారత్ కట్టుబడి ఉంది" అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ స్పష్టం చేశారు. అఫ్గాన్‌పై ఈ నెల ప్రారంభంలో పాకిస్థాన్ దాడులు జరపడం ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైంది. అయితే, సరిహద్దులో కాల్పుల విరమణ, సీమాంతర ఉగ్రవాదం తదితర అంశాలపై తుర్కియే వేదికగా ఇటీవల ఆ రెండు దేశాలు చర్చలు జరిపినప్పటికీ అవి విఫలమయ్యాయి. ఇదే అంశంపై పాక్ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పందిస్తూ.. తాలిబన్లను భారత్ నియంత్రిస్తోందని, వాళ్లు భారత్ చేతిలో కీలుబొమ్మలుగా మారారని ఆరోపించారు. అఫ్గాన్‌తో చర్చలు విఫలమవడానికి భారత్ కారణమని అక్కసు వెళ్లగక్కిన విషయం తెలిసిందే.

# లూవ్రా మ్యూజియంలో ఆభరణాల చోరీ..

**ఐదుగురు అనుమానితులు అరెస్ట్**



లావ్రా : ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్ట్ మ్యూజియం లూవ్రా లో భారీ చోరీ జరిగిన విషయం తెలిసిందే. మ్యూజియంలోని అపోలో గ్యాలరీ నుంచి దాదాపు 102 మిలియన్ డాలర్ల విలువైన ఆభరణాలను దొంగలు అపహరించారు. ఈ కేసులో తాజాగా ఐదుగురు అనుమానితుల్ని పోలీసులు గురువారం అరెస్ట్ చేసినట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఫ్రెంచ్ మీడియా నివేదించింది. కాగా, ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు అనుమానితుల్ని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. విచారణలో ఈ దోపిడీలో తమ ప్రమేయం ఉందని నిందితులు అంగీకరించినట్లు పారిస్ ప్రాసిక్యూటర్ లారే బెకువా తెలిపారు.ఫ్రాన్స్ రాజధాని పారిస్లో ప్రసిద్ధి చెందిన లూవ్రా మ్యూజియంలో ఈనెల 19న భారీ చోరీ జరిగింది. మోనాలిసా లాంటి ప్రసిద్ధి చెందిన చారిత్రక కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియంలో నెపోలియన్ కాలం నాటి ఆభరణాలను అపహరించారు. స్కూటర్పై వచ్చిన చోరులు మోటారు రంపాలను చేతబట్టి నిర్మాణంలో ఉన్న సీస్ ఫేసింగ్ ముఖ ద్వారం ద్వారా ప్రవేశించి అపోలో గ్యాలరీలోని గదిలోకి చేరడానికి హైడ్రాలిక్ లిఫ్ట్ను ఉపయోగించారు.అనంతరం అమూల్యమైన ఆభరణాలను అపహరించారని ఫ్రాన్స్ మంత్రి లారెంట్ నూనెజ్ పేర్కొన్నారు. ఇది అతి పెద్ద చోరీగా అభివర్ణించారు. చోరీ సమయంలో అపోలో గ్యాలరీలో ఫ్రెంచ్ క్రౌన్ జ్యువెల్స్ ప్రదర్శన జరుగుతుందని వివరించారు. ఈ చోరీ అంతా ఏడు నిమిషాల్లో ముగిసిందన్నారు. నెపోలియన్, సామ్రాజ్ఞిల ఆభరణాల సేకరణ నుంచి తొమ్మిది ఆభరణాలను దొంగలు దోచుకున్నారని తెలిపారు.

# రూటు మార్చారని బీమా ఇవ్వరా?

**ప్రమాద భాదితుడి పరిహారం నిలపకూడదు..**
**మీరు వాహన యజమాని నుంచి రికవరీ చేసుకోండి**
**సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ :పరిహారం చెల్లింపు విషయంలో బీమా కంపెనీలకు సంబంధించి సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రూట్ పర్మిట్ ఉల్లంఘన వంటి సాంకేతిక కారణాలు చెప్పి బాధితుడికి పరిహారం నిరాకరించడం సరికాదని పేర్కొంది. ఓ ప్రమాదంలో బాధితుడి తప్పిదం లేదని.. అలాంటప్పుడు అతడికి పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. అంతేకాదు సంబంధిత పరిహారాన్ని వాహన యజమాని నుంచి రికవరీ చేసుకోవచ్చని గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు సమర్థనీయమని పేర్కొంది. కర్ణాటకలో అక్టోబర్ 7, 2014లో వేగంగా వచ్చిన ఓ బస్సు బైక్ను ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో బైక్పై ఉన్న వ్యక్తి స్పాట్లోనే చనిపోయాడు. ఈ కేసులో బాధితుడికి వడ్డీతో కలిపి రూ.18.86లక్షల పరిహారం ఇవ్వాలని మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చింది. ఈ పరిహారం సరిగ్గా లెక్కించలేదని పిటిషనర్, మరోవైపు ప్రమాదానికి కారణమైన వాహనం రూట్ పర్మిట్ను ఉల్లంఘించిందని బీమా కంపెనీ ఆరోపిస్తూ అక్కడి హైకోర్టును ఆశ్రయించాయి.

విచారించిన హైకోర్టు బాధితుడికి పరిహారం చెల్లించాల్సిందేనని బీమా సంస్థకు స్పష్టం చేసింది. అయితే, దానిని వాహన యజమాని నుంచి రికవరీ చేసుకునేందుకు అనుమతిచ్చింది. దీనిని సవాలు చేస్తూ బీమా సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. మరోవైపు రికవరీకి వీలు కల్పించడాన్ని సవాలు చేస్తూ వాహన యాజమాని కూడా సుప్రీంకు వెళ్లారు. విచారించిన జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ రెండు అప్పీళ్లను తోసిపుచ్చింది. సాంకేతిక కారణాలు చెప్పి బాధితుడికి పరిహారం నిరాకరించడం సరికాదని, అది సహజ న్యాయ భావనకు విరుద్ధమని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో బాధితుడికి పరిహారం చెల్లించాలని, దాన్ని యజమాని నుంచి రికవరీ చేసుకోవడం సమర్థనీయమేనని పేర్కొంది.

# వర్క్‌పర్మిట్ ఆటోమెటిక్ విధానం రద్దు


**ట్రంప్ సరికొత్త ఆదేశాలు జారీ**
**హెచ్-1 బి హోల్డర్ల జీవిత భాగస్వాములపై ఎక్కువ ప్రభావం..**
**భారతీయులపై గణనీయమైన ప్రభావం చూపనున్న కొత్త రూల్స్..**



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరసగా భారతీయులకు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తున్నాడు. ఇప్పటికే, ట్రంప్ ఇమ్మిగ్రేషన్, వలస విధానాలను కఠినతరం చేశాడు. ఇప్పుడు ఆయన దృష్టి హెచ్-1బి వీసాలపై పడింది. ఈ వీసాలు దుర్వినియోగం అవుతున్నాయని, అమెరికన్ల ఉద్యోగాలను కొల్లగొడుతున్నారని ట్రంప్ ప్రభుత్వంలోని వ్యక్తులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే, తాజాగా ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ మరో బాంబును పేల్చింది. కొత్తగా తీసుకున్న నిబంధనలతో H-1B వీసాదా రుల జీవిత భాగస్వాములు, ఎఫ్-1 విద్యార్థుల ు, అమెరికాలో ఆశ్రయం కోరే వారిని ప్రభావితం చేస్తుంది. ఈ మార్పులు %ఎ-1దీ% వీసాదారులలో అత్యధిక వాటాను కలిగి ఉన్న భారతీయ వర్కర్లను ప్రభావితం చేస్తాయి.గతంలో బైడెన్ ప్రభుత్వం మెచ్-1బి హోల్డర్ల జీవిత భాగస్వాములు (హెచ్-4), ఎఫ్-1 విద్యార్థులు లకు ఎంప్లాయ్ మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్స్ ఆటోమెటిక్‌గా పునరుద్ధరించబడేవి. అయితే, తాజా నిర్ణయాలతో ఇకపై వీరి వర్క్ పర్మిట్‌లను రీన్యూ చేయించుకోవడానికి పరిశీ లన ప్రక్రియను తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. అంటే, ఇకపై ఆటోమెటిక్ పునరుద్ధరణ ఉండబోదు. ఖచ్చితంగా వర్క్ పర్మిట్ల కోసం స్క్రీనింగ్, పరిశీలనకు గురి అవుతారు. F-1 విద్యార్థులు అంటే చదవు పూర్తి చేసిన తర్వాత ఉద్యోగం ప్రారంభిం చే వారికీ, అప్లికేషన్ ఆలస్యమైతే ఉద్యోగం తాత్కాలికంగా ఆగిపోవచ్చు. 2024లో అమెరికాలో 4.22 లక్షల మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. మొత్తం విదేశీ విద్యార్థుల్లో 27శాతం. హెచ్-4 వీసా హోల్డర్లు , వీరిలో చాలా మంది హెచ్-1B హోల్డర్ల భార్యలు/భర్తలు ఉన్నారు. వీరికి వర్క్ పర్మిట్ లేకపోతే కుటుంబ ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుంది. అధికారిక గణాంకాల ప్రకారం, అమెరికాలో హెచ్-1%దీ% వీసాల 71% భారతీయులు ఉన్నారు."2025 అక్టోబర్ 30 లేదా తర్వాత ఈఏడి రీన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్న విదేశీయులకు ఇకపై ఆటోమెటిక్ ఎక్స్టెన్షన్ ఉండదు. ఇది ఎక్కువ వెట్టింగ్ ప్రక్రియకు లోనవుతారు. తద్వారా మోసం లేదా హానికర ఉద్దేశ్యాలు ఉన్నవారిని గుర్తించవచ్చు." అని అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ వివరణ ఇచ్చింది.

# ట్రంప్ వ్యాఖ్యలను ఖండించే ధైర్యం లేదా?

● అదానీ, అంబానీ, ప్రధానిదే భారత్ అనుకుంటున్నారు
● నలంద ఎన్నికల ర్యాలీలో రాహుల్ గాంధీ
● ప్రధాని మోడీపై విమర్శల వర్షం



పట్నా : భారత్-పాక్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలను ఖండించే ధైర్యం ప్రధాని మోదీకి లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. నీతీశ్ కుమార్ పాలనలో బిహార్ పేపర్ లీకేజీలు, పేలవమైన ఆరోగ్య మౌలిక సదుపాయాలకు నిలయంగా మారిందని ఆరోపించారు. బిహార్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు భూమి లేదని అమిత్ షా అన్న వ్యాఖ్యలపై రాహుల్ మండిపడ్డారు. అదానీ లాంటి వ్యాపారవేత్తలకు రూపాయికే భూమి ఎలా కేటాయిస్తున్నారని ప్రశ్నించారు. లోక్సభ ఎన్నికల్లో ఓటు చోరీ ద్వారానే ఎన్డీఏ అధికారం చేపట్టిందని రాహుల్ మరోసారి ఆరోపించారు. రెండు భారత్దేశాలు ఉన్నాయని, అందులో ఒకటి అదానీ, అంబానీ, మోదీ లదే అని విమర్శించారు. మరొకటి తనది, ప్రజలదేని, ఏమి చేసినా ఉద్యోగాలు రావని పేర్కొన్నారు. గురువారం బిహార్లోని నలందలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ ప్రధాని మోదీపై ఈ మేరకు విరుచుకుపడ్డారు.

'ఒక హిందూస్థాన్ అదానీ, అంబానీ, ప్రధాని మోదీ లది. రెండో హిందూస్థాన్ మీది (ప్రజలు). రెండో దాంట్లో ఏమి చేసినా మీకు (ప్రజలు) ఉద్యోగాలు రావు. ఎందుకంటే ప్రధాని మోదీ అదానీ, అంబానీల చేత చైనా వస్తువులను విక్రయించాలని చూస్తున్నారు. వాటిని దేశ పౌరులతో పాటు బిహారీలు కొనుగోలు చేసేలా చూస్తున్నారు. ప్రధాని మోదీ ఇక్కడకు (బిహార్) వచ్చి యువతకు ఒక్క మాట చెప్పారు. బీజేపీ మొబైల్ డేటా ఛార్జీలను తగ్గించిందని చెప్పారు. తద్వారా యువత ఫేస్బుక్, ఇన్స్టాలో రీల్స్ చేసుకుంటున్నారని చెప్పారు. నేను బిహార్ యువతను ఒక్కటి అడుగుతున్నాను. రీల్స్, ఇన్స్టా చూడటం ద్వారా ఏమైనా ప్రయోజనం ఉందా? ఇన్స్టా చూస్తే మీ జేబులోకి డబ్బు చేరుతుందా? మీరు ఇన్స్టా, ఫేస్బుక్ చూస్తే అంబానీ జేబులోకి డబ్బు వెళుతుంది' అని రాహుల్ గాంధీ అన్నారు.



# చైనాపై ఆంక్షల సడలింపులు

● జిన్‌పింగ్‌తో ట్రంప్ చర్చలు ● ఆ వెంటనే టారిఫ్‌ల నుంచి చైనాకు ఊరట..!
● చైనా పై టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్టు ట్రంప్ ప్రకటన

వాషింగ్టన్ : అమెరికా-చైనాల మధ్య వాణిజ్య ఉద్రిక్తలు కొనసాగుతోన్న వేళ ఇరు దేశాల అధినేతలు డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్‌ల భేటీ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. దక్షిణ కొరియా వేదికగా వీరిద్ద రూ గురువారం భేటీ అయ్యారు. దాదాపు రెం డు గం టల పాటు అంతర్గతంగా సమావేశమైన వీరు పలు కీలక అం శాలపై చర్చలు జరిపారు. జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనాపై టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు.

**ఫెంటనిల్ టారిఫ్‌ల తగ్గింపు.. :** "జిన్‌పింగ్ తో భేటీ అద్భుతంగా జరిగింది. మా సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయి.ఫెంటనిల్ తయారీలో వాడే ముడి ఉత్పత్తుల రవాణాను కట్టడి చేసేందుకు జిన్‌పిం గ్ తీవ్రం గా శ్రమిస్తారని నేను విశ్వసిస్తున్నా. అందుకే ఫెంటనిల్ పేరుతో చైనాపై విధించిన 20శాతం సుంకాలను 10శాతానికి తగ్గిస్తున్నా. దీంతో బీజింగ్‌పై మొత్తం టారిఫ్‌లు 57శాతం నుంచి 47శాతానికి దిగి రానున్నాయి. ఇక,అమెరికా సోయాబీన్ ఉత్పత్తుల కొను గోళ్లను చైనా తక్షణమే పునరుద్ధరించేందుకు అంగీ కారం కుదిరింది" అని ట్రంప్ వెల్లడించారు.

**రేర్ ఎర్త్‌పై కుదిరిన డీల్..** అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా తెలిపారు. ఇకపైచైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాలఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. ఈ ఖనిజాలను ఏడాది పాటు అగ్రరాజ్యానికిఎగుమతి చేసేలాఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ అరుదైన ఖనిజాల కారణంగానే ఇటీవల ట్రంప్ చైనాపై 100శాతం సుంకాల హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. తాజా డీల్ తో బీజింగ్‌కు ఊరట లభించినట్లయ్యింది. ఇక చైనాతో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కూడా కుదరనున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు.

**జిన్పింగ్‌కు 12/10..** ఈ సందర్భంగా చైనా అధ్య క్షుడిపై ట్రంప్ ప్రశంసలుకురిపించారు. జిన్‌పింగ్ గొప్ప నేతఅని, ఆయనకు 10కి 12మార్కులు ఇస్తానని అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం నా అమెరికాతో కలిసి పనిచేసేందుకు చైనా అంగీకరించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తాను చైనాలో పర్య టిస్తానని వెల్లడించారు. ఆ తర్వాత వీలు చూసుకుని జిన్‌పింగ్ కూడా అమెరికాకు వస్తారని అన్నారు.

**ఎయిర్‌పోర్టులోనే ఎందుకు..?** జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీకి దక్షిణకొరియాలోని బూసాన్ నగరంలో గల అంతర్జాతీయఎయిర్‌పోర్టు వేదికైంది. విమానాశ్రయంలో వీరిద్దరూసమావేశమవడంపై కొంతమంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే, షెడ్యూల్ కారణాల వల్లే మీటింగ్‌ను ఇక్కడ ఏర్పాటుచేయాల్సి వచ్చిందని అధి కారిక వర్గాలు వెల్లడించాయి. వాస్తవానికి ట్రంప్ బుధవారమే దక్షిణ కొరియా నుంచి వెళ్లిపోవాల్సింది. దాని కంటే ముందు నిన్న సాయంత్రం జిన్‌పింగ్‌తో భేటీ అవ్వాలని అమెరికా అధ్యక్షుడు భావించారు. సమయా భావం కారణంగా సమావేశాన్ని గురువారంఉదయా నికి మార్చారు. చివరి నిమిషంలో నిర్ణయం తీసుకో వడంతో.. ఎయిర్‌పోర్టులోనే భేటీకి ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. ఈ సమావేశం అనంతరం దక్షిణ కొరియా నుంచి ట్రంప్ వెళ్లిపోయారు.

# రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయా..?

● ఇక డైరెక్ట్‌గా కాంట్రాక్టర్‌కే ఫోన్ చేయొచ్చు! ● రోడ్లు బాలేకపోతే మేమెందుకు బద్నాం కావాలి?
● ఇక నుంచి కాంట్రాక్టర్, సెక్రటరీ, ఇంజినీర్ల పేర్లు, నంబర్లతో బోర్డులు● కేంద్ర రవాణ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



న్యూఢిల్లీ : దేశంలో రోడ్ల ఆధ్వాన్న నిర్వహణపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున దుమారం చెలరేగుతున్న నేపథ్యంలో కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. రోడ్ల నాణ్యత విషయంలో తామెందుకు బద్నాం కావాలని ప్రశ్నించారు. రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్, పర్యవేక్షించిన సెక్రటరీ, ఇంజినీర్లకు బాధ్యత లేదా అని నిలదీశారు. రోడ్ల నిర్మాణం, నిర్వహణలో వాళ్లకూ బాధ్యత, భాగస్వామ్యం ఉందన్నారు. ఇక నుంచి నిర్మాణం చేసే అన్ని రోడ్లపై కాంట్రాక్టర్, సెక్రెటరీ, ఇంజినీర్ల పేర్లు, మొబైల్ నెంబర్లు తప్పకుండాప్రదర్శిస్తామని ఆయన ప్రకటించారు. స్మార్ట్ రోడ్ల భవిష్యత్తు, భద్రత, స్థిరత్వంపై జరిగిన సమావేశంలో నితిన్ గడ్కరీ ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.


రోడ్ల కాంట్రాక్టు పనులు దక్కించుకున్న ఏజెన్సీలు, కాంట్రాక్టర్లు నాణ్యతతో నిర్మాణం చేయాలని గడ్కరీ అన్నారు. వాళ్లు నాణ్యత లేకుండానిర్మిస్తే మంత్రులుగా తామెందుకు బద్నాం కావాలని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో మీడియా కూడా తమ ఫొటోలను ప్రదర్శించి బాధ్యులను చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. కాంట్రాక్టర్, ప్రభుత్వ సెక్రెటరీ ఫొటోలు ఎందుకు ప్రచురించడం లేదన్నారు.ఇక నుంచి రోడ్ల పై నిర్మాణం చేసే కాంట్రాక్టర్ లేదా ఏజెన్సీపేరు, ప్రభుత్వకార్యదర్శి పేరు, పర్యవేక్షణ చేస్తున్న ఇంజినీరు పేరుతో పాటు మొబైల్ నెంబర్‌తో బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. ఇలా చేయడం మూలంగా నాణ్యతా ప్రమాణాలు లేకుండా నిర్లక్ష్యంగా ఎవరు రోడ్లు నిర్మిస్తున్నారో ప్రజలకు తెలిసిపోతుందన్నారు. రోడ్ల నిర్వహణలో విఫలమైతే ప్రజలే నేరుగా వారికి ఫోన్ చేసి ప్రశ్నిస్తారన్నారు.

ప్రజలు కేంద్రంగా మౌలిక సదుపాయాల కల్పన జరగాలని, సౌకర్యవంతంగా ఉండాలని గడ్కరీ సూచించారు. 2027 నాటికి భారత్ ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి సాధించాలని ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా నిర్ణయించారన్నారు. దేశంలో రోడ్డు, రవాణా రంగం ఆర్థిక వృద్ధిలో, పెట్టుబడులు, ఉపాధి కల్పనలో ముందున్నదన్నారు. ప్రస్తుత జాతీయ రహదారుల ద్వారా ప్రతి ఏడాది రూ. 55 వేల కోట్ల ఆదాయం సమకూరుతుండగా, వచ్చే రెండేళ్లో రూ.1.4 లక్షల కోట్లకు చేరుకుంటుందని ఆయన వెల్లడించారు. రానున్న రెండేళ్లలో 80 లక్షల టన్నుల వ్యర్థ ప్లాస్టిక్ ను రోడ్డు నిర్మాణంలో వినియోగించాలని మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. శుద్ధి చేసిన నీటిని రోడ్లపై నాటిన మొక్కలు, చెట్లకు వినియోగిస్తామన్నారు.

ప్రధాన పోర్టులు, జాతీయ రహదారులను అనుసంధానం చేస్తూ, ప్రస్తుతం 25వేల కిలోమీటర్ల పొడవునా ఉన్న రెండు లేన్ల జాతీయ రహదారులను నాలుగు లేన్లుగా మార్చేందుకు రూ.2 లక్షల కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. దీని వల్ల పర్యాటక, ఆధ్యాత్మిక టూరిజం, స్పోర్ట్స్ అడ్వెంచర్స్ పెరుగుతుందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో వెచ్చించే ప్రతి రూపాయితో మూడు రూపాయల ఆదాయం వస్తుందన్నారు. దేశంలో జరిగే గూడ్స్ రవాణాలో జాతీయ రహదారుల వాటా 80 శాతం, విమానయానంలో ఒకశాతం, ఇతరత్రా లాజిస్టిక్స్ ద్వారా 18 శాతం ఉందన్నారు. రోడ్డు నెట్ వర్క్ ను పెంచడంతో లాజిస్టిక్స్, ఇంధన వ్యయం తగ్గుతుందని కేంద్ర రోడ్డు,రవాణాశాఖ మంత్రినితిన్ గడ్కరీ వివరించారు.

# భారతదేశానికి అతిపెద్ద దౌత్య విజయం..

**చాబహార్ పోర్టు ఆంక్షల నుంచి భారత్కు మినహాయింపు..**
**ఆరు నెలల పాటు మినహాయింపు ఇచ్చిన అమెరికా..**



న్యూఢిల్లీ : భారత్కు అత్యంత కీలకమైన, వ్యూహాత్మకమైన ఇరాన్లోని చాబహార్ పోర్టుపై ఇటీవల అమె రికా ఆంక్షలు విధించింది. అయితే, ఇప్పుడు అమెరికా విధించిన ఆంక్షల నుంచి భారతదేశానికి 6 నెలల మినహాయింపు ఇచ్చినట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. ఈ మినహాయింపులు సెప్టెంబర్ 29 నుంచి అమలులోకి వచ్చినట్లు మంత్రిత్వ శాఖ గురువారం వెల్లడించింది. సెప్టెంబర్ 18న, ట్రంప్ ప్రభుత్వం ఇరాన్లోని ఈ పోర్టు కార్యకలాపాలపై 2018లో ఇచ్చిన ఆంక్షల మినహాయింపును రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పోర్టు నిర్మాణంలో భారత్ కీలక భాగస్వామిగా ఉంది. ఇది భారత ప్రయోజనాలకు విఘాతం కలిగించిం ది. ఇరాన్పై ఒత్తిడిని పెంచేందుకు అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది.తాజాగా అమెరికా ఇచ్చిన ఆంక్షల మినహాయింపు భారత్, చాబహార్ పోర్టులో యూఎస్ జరిమానాలు ఎదుర్కోకుండా పని కొనసాగించడానికి అనుమతిస్తుంది. పాకిస్తాన్ను బైపాస్ చేసి మధ్య ఆసియాతో వాణిజ్య మార్గాన్ని ఏర్పాటు చేసుకునేందుకు చాబహార్ పోర్టు భారత్కు చాలా ముఖ్యం. దీంతో పాటు పాకిస్తాన్లోని గ్వాదర్ పోర్టుకు చెక్ పెట్టేందుకు చాబహార్ పోర్టు భారత్కు వ్యూహాత్మక ప్రాధాన్యత అందిస్తుంది.

**భారత్కు చాబహార్ చాలా కీలకం:**2018లో చాబహార్ పోర్టును భారత్ ప్రారంభించింది. పాకిస్తాన్ నుంచి కాకుండా ఆఫ్ఘనిస్తాన్కు వెళ్లేందుకు, అక్కడి నుంచి సెంట్రల్ ఆసియా చేరేందుకు ఈ పోర్టు కీలకం. పాకిస్తాన్ బలూచిస్తాన్ ప్రావిన్సులో గ్వాదర్ పోర్టును చైనా అభివృద్ధి చేస్తోంది. దీనికి కౌంటర్గా చాబహార్ ఉపయోగప డుతుంది. అయితే, 2021లో తాలిబన్లు అధికారంలోకి రావడంతో చాబహార్ ప్రాముఖ్యత తగ్గింది. అయితే, ఇప్పుడున్న జియోపొలిటిక్స్లో భారత్-ఆఫ్ఘనిస్తాన్ బంధం మరింత బలప డింది. పాకిస్తాన్-ఆఫ్ఘాన్ లకు అసలు పడటం లేదు. దీంతో చాబహార్ పోర్టు మరోసారి తన ప్రాధాన్యతలోకి వచ్చింది.చాబహార్ పోర్టు ఇరాన్ దక్షిణ తీరంలోని సిస్తాన్-బలూచిస్తాన్ ప్రావిన్స్లో ఉంది. భారతదేశం ఈ ఓడరేవులో షాహిద్ బెహెష్టి టెర్మినల్ను నిర్వహిస్తోంది. పొరుగున ఉన్న ఆఫ్ఘనిస్తాన్ కూడా చాబహార్ పోర్టును ఎంతో విలువైనదిగా భావిస్తుంది. ఎందుకంటే ఇది పాకిస్తాన్ను దాటవేసి అరేబియా సముద్రం ద్వారా భారత్ను ఆఫ్ఘనిస్తాన్ను కలుపుతుంది.

# ప్రపంచాన్ని కుదిపేసిన రష్యా..

**సముద్రంలో మాస్కో డ్రోన్ సునామీ!**

మాస్కో : రష్యా ప్రపంచాన్ని కుదిపేసింది. తాజాగా మాస్కో నీటి అడుగున అణు జలాంతర్గామి డ్రోన్ను పరీక్షించింది. ఈ విషయాన్ని స్వయంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వెల్లడించారు. పుతిన్ ప్రకటన అమెరికా, యూరోపియన్ యూనియన్లో ప్రకంపనలు సృష్టించదని విశ్లేషకులు చెబుతున్నారు. పుతిన్ ప్రకటన ప్రభావం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తక్షణ అణు పరీక్షకు ఆదేశించేలా చేసిందని నిపుణులు పేర్కొన్నారు.

**సముద్రంలో సున్నామీ సృష్టించిన పోసిడాన్** ..తాజాగా రష్యా నీటి అడుగున ప్రయోగించిన డ్రోన్కు పోసిడాన్ అని పేరు పెట్టనట్లు సమాచారం. ఈ డ్రోన్ సామర్థ్యాల గురించి ఇంకా ఎటువంటి సమాచారం విడుదల కాలేదు. అణు సామర్థ్యం గల ఆటోమేటిక్ మానవరహితజలాంతర్గామిడ్రోన్‌పోసిడాన్ను పరీక్షించినట్లు పుతిన్ పేర్కొన్నారు. ఇది రష్యాలోని అత్యంత శక్తివంతమైన సర్మత్ క్షిపణి కంటే శక్తివంతమైనదని ఆయన వెల్లడించారు. పోసిడాన్ డ్రోన్ను జలాంతర్గామి నుంచి పరీక్షించారు. ఈ డ్రోన్లో పెద్ద జలాంతర్గామి రియాక్టర్ కంటే 100 రెట్లు చిన్న అణు విద్యుత్ ప్లాంట్ అమర్చారు.సమరత్ క్షిపణిని త్వరలో రష్యన్ సైన్యంలోకి చేర్చనున్నట్లు పుతిన్ చెప్పారు. పోసిడాన్ రియాక్టర్ అసాధారణమైనదని, దాని నిర్మాణంలో అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగించారని ఆయన పేర్కొన్నారు. 2018లో దేశాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో పుతిన్ మాట్లాడుతూ.. అణు సామర్థ్యం గల డ్రోన్ అభివృద్ధి గురించి ప్రస్తావించారు. తాజాగా మంగళవారం పరీక్ష సమయంలో పోసిడాన్ డ్రోన్ విజయవంతమైందని పుతిన్ వెల్లడించారు. అయితే దానికి సంబంధించిన మరిన్ని వివరాలను ఆయన అందించలేదు.పోసిడాన్ డ్రోన్ గురించి అధ్యక్షుడు పుతిన్ వివరించనప్పటికీ, తీరప్రాంతాల సమీపంలో పేల్చడానికి దీనిని రూపొందించారని రష్యన్ మీడియాలో కథనాలు వచ్చాయి. దీని పేలుడు రేడియోధార్మిక నీటితో నిండిన



"కొన్నిసార్లు మీకు అందుబాటులో ఉన్న ఏకైక రవాణా విశ్వాసం యొక్క లీపు."
- మార్గరెట్ షెపర్డ్



"మీరు ఇష్టపడేది చేయండి మరియు మిగిలినవి అనుసరిస్తాయి."
- చిమమండా న్గోజీ అడిచీ



"మీ కలలు మీ భయాల కంటే పెద్దవిగా ఉండనివ్వండి మరియు మీ చర్యలు మీ మాటలు."
- క్రిస్టీన్ కెయిన్

# చెన్నై- కలకత్తా జాతీయ రహదారిపై యాక్సెస్ కంట్రోల్ కారిడార్ ఏర్పాటు

- ముప్పవరం నుంచి కాజా వరకు విస్తరణ ● 14 ప్యాకేజీలుగా విభజన ● విస్తరణకు అవసరమైన భూముల సేకరణ
- యాక్సిస్ రోడ్డు అభివృద్ధి చేస్తే పెరగనున్న వాహనాల వేగం ● ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో జాతీయ రహదారులను విస్తరించేందుకు కూటమి ప్రభుత్వం విస్తృతంగా సన్నాహాలు చేస్తోంది. రహదారుల విస్తరణకు అవసరమైన భూములను కూడా ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఇందుకోసం భూసేకరణ కూడా అతి త్వరలో చేపట్టబోతోంది. తాజా సమాచారం మేరకు సుమారు 100 కిలోమీటర్ల పరిధిలో రోడ్డు విస్తరణకు అవసరమైన భూములను సర్వే ద్వారా సేకరించబోతోంది. ముప్పవరం నుంచి గుంటూరు జిల్లా కాజా వరకు యాక్సెస్ కంట్రోల్ కారిడార్ ను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది. దీన్ని బట్టి బాపట్ల జిల్లా ముప్పవరం నుండి గుంటూరు జిల్లా ఖాజా వరకు ఈ రోడ్డు నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించినట్లు తెలుస్తోంది. బాపట్ల జిల్లా ముప్పవరం నుండి కాజా వరకు సుమారు 100 కిలోమీటర్లు దూరం ఉంటుందని ప్రాథమికంగా నేషనల్ హైవే అథారిటీ అధికారులు అంచనా వేశారు. చెన్నై నుండి కలకత్తా జాతీయ రహదారి అభివృద్ధిలో భాగంగా దీనిని నిర్మిస్తారు.

ప్రస్తుతం ఇది ఆరు వరుసలుగా ఉన్నప్పటికీ యాక్సెస్ కంట్రోల్ కారిడార్ కాదు. కొత్తగా యాక్సెస్ కంట్రోల్‌గా అభివృద్ధిచేస్తే వాహనాలు మరింత వేగంగా రాకపోకలు సాగించేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ తయారీకి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) సన్నాహాలు చేస్తోంది. అయితే గత ఏడాది నుంచి ఈ రహదారిపై వాహనాల రాకపోకలు రద్దీగా ఉంది. ఈ రద్దీని తట్టుకునేలా ఈ కారిడార్ నిర్మాణం జరుగుతుంది. వాహన రద్దీని దృష్టిలో పెట్టుకునే బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ యాక్సెస్ కంట్రోల్ కారిడార్ పేరిట.. శ్రీసత్యసాయి జిల్లాలో బెంగళూరు-హైదరాబాద్ హైవే-44లోని కొడికొండ నుంచి బాపట్ల జిల్లాలో చెన్నై-కోల్‌కతా హైవే-16పై ముప్పవరం వరకు కొత్త హైవే నిర్మిస్తున్నారు. 342 కి.మీ. మేర ఈ కారిడార్‌ను 14 ప్యాకేజీలుగా విభజించారు. . నాలుగు వరుసల ఈ కారిడార్ ముప్పవరం వద్ద చెన్నై-కోల్‌కతా హైవేలో కలుస్తుంది. దీనివల్ల ఇప్పటికే చెన్నై-కోల్‌కతా హైవేలో ప్రయాణించే వాహనాలతోపాటు.. అదనంగా కొడికొండ-ముప్పవరం కొత్త హైవే నుంచి వాహనాలు వచ్చి కలుస్తాయి. దీనివల్ల ఎన్‌హెచ్-16పై రద్దీ బాగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు దీనిని దృష్టిలో పెట్టుకొని.. ముప్పవరం నుంచి కాజ సమీపంలోని విజయవాడ పశ్చిమ బైపాస్ మొదలయ్యే ప్రాంతం వరకు 100 కి.మీ. మేర ఇప్పుడున్న హైవేను యాక్సెస్ కంట్రోల్ కారిడార్‌గా అభివృద్ధి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్ణయించారు.

మూడు, నాలుగు చోట్లే హైవేపైకి ప్రవేశం

ప్రస్తుతం అనేక గ్రామాల వద్ద చెన్నై-కోల్‌కతా హైవేపైకి వెళ్లేందుకు, హైవే నుంచి గ్రామాల్లోకి మళ్లేందుకు వీలుంటోంది. యాక్సెస్ కంట్రోల్ కారిడార్‌గా అభివృద్ధి చేస్తే ఎక్కడికక్కడ హైవేపైకి వాహనాలు వెళ్లేందుకు వీలుండదు.

100 కి.మీ.లో నాలుగైదు చోట్ల మాత్రమే హైవేపైకి ప్రవేశించేందుకు, బయటకు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఈ 100 కి.మీ. పరిధిలో కొన్నిచోట్లే సర్వీస్ రోడ్లు ఉన్నాయి. యాక్సెస్ కంట్రోల్ కారిడార్‌లో భాగంగా ఇకపై ఇరువైపులా



పూర్తిస్థాయిలో రెండేసి వరుసలతో (మొత్తం నాలుగు వరుసలు) సర్వీస్ రోడ్లు నిర్మిస్తారు. ఈ కారిడార్‌ను అభివృద్ధి చేయడం వల్ల చెన్నై, బెంగళూరు వైపుల నుంచి వచ్చే వాహనాలు వేగంగా రాజధాని అమరావతికి చేరుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది.

యాక్సెస్ కంట్రోల్ కారిడార్‌గా ఎన్‌హెచ్-16ను అభివృద్ధి చేసేందుకు వీలుగా సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) తయారుచేసేందుకు సలహా సంస్థను ఎంపిక చేసేందుకు నేషనల్ హైవే అథారిటీ ఏర్పాట్లు చేస్తోంది. దీనికోసం ఎన్‌హెచ్ఏఐ టెండర్లను ఆహ్వానించింది. సలహా సంస్థ ఎంపికయ్యాక అది డీపీఆర్ రూపొందిస్తుంది. ఇది పూర్తి కాగానే ముప్పవరం నుంచి ఖాజా వరకు మరోసారి సర్వే చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నారు.

# ఏపీలో భిక్షాటన నిషేధం

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- నిరుపేదలకు పునరావాసం కల్పించే దిశగా చర్యలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ 'భిక్షాటన నివారణ (సవరణ) చట్టం- 2025' ను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ద్వారా నిరుపేదలకు పునరావాసం కల్పించి, వ్యవస్థీకృత భిక్షాటనను నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు జీవోను కూడా జారీ చేసింది. మరోవైపు, సీపీ బ్రౌన్ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించి, సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలకు రూ.10 కోట్లు మంజూరు చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో భిక్షాటనపై నిషేధం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ జీవోను జారీ చేసింది. 'భిక్షాటన నివారణ (సవరణ) చట్టం%-% 2025' అధికారికంగా అమల్లోకి వచ్చింది. ఈ కొత్త ఈ చట్టం అమలుతో ఇకపై రాష్ట్రంలో ఎవరూ భిక్షాటన చేయకూడదు. ఈ నెల 15న చట్టానికి గవర్నర్ ఆమోదముద్ర వేయగా.. ఈనెల 27న జీవోను విడుదల చేశారు. ఈ మరకు న్యాయశాఖ సెక్రటరీ గొట్టాపు ప్రతిభా దేవి జీవో ఎంఎస్ నంబర్ 58ను విడుదల చేశారు. ఈ 'భిక్షాటన నివారణ (సవరణ) చట్టం%-% 2025' ను సంక్షేమ, పోలీసు శాఖ సమన్వయంతో అమలు చేస్తారు. రాష్ట్రంలో భిక్షాటన మాఫియాకు అడ్డుకట్ట వేయడంతో పాటుగా.. వ్యవస్థీకృత భిక్షాటనను పూర్తిగా నిర్మూలించాలని నిర్ణయం తీసుకున్నారు. నిరుపేదలకు పునరావాసం కల్పించాలన్న లక్ష్యంతో చట్టాన్ని అమలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా చాలామంది భిక్షాటన చేస్తుంటారు.. అలా వచ్చిన డబ్బులతో జీవనం సాగిస్తుంటారు. కొన్ని రాష్ట్రాలు యాచకులకు సహాయం చేస్తూ ఉపాధి కల్పిస్తోంది.. వారు భిక్షాటన వైపు వెళ్లకుండా అవసరమైన చర్యలు తీసుకుంటోంది. అయితే యాచకుల్ని అడ్డుకోవడం కాదని.. వారికి సాయం అందించి ఉపాధి కల్పించడమే లక్ష్యమంటున్నారు. ఈ చట్టం అమల్లోకి వస్తే యాచకుల్ని శిక్షించరు. ప్రభుత్వాలతో పాటుగా స్వచ్ఛంద సంస్థల సాయంతో వారికి పునరావాసం కూడా కల్పిస్తారు. ఏపీ మాత్రమే కాదు రెండు నెలల క్రితం మిజోరాంలో కూడా భిక్షాటనపై నిషేధం విధించారు. తాజాగా ఏపీ ప్రభుత్వం చట్టాన్ని అమలు చేస్తూ జీవోను జారీ చేసింది. మరి ఈ చట్టం ఎలా అమలవుతుందనేది చూడాలి.

# నర్సింగ్ స్కూళ్లు, కళాశాలల అవకతవకలపై విచారణ జరపాలి

- నర్సింగ్' ప్రమోషన్లలో గోల్మాల్ గుట్టును బయటపెట్టాలి
- కోఠి లోని వైద్య విద్య సంచాలకుల కార్యాలయం ముందు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి నిరసన





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నర్సింగ్ స్కూళ్లు, కళాశాలల అవకతవకలపై పూర్తి స్థాయి విచారణ జరిపి,చర్యలు తీసుకోవాలని, డీఎంఈ, నర్సింగ్ రిజిస్ట్రార్, సీనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కోఠి లోని మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించి, అనంతరం డైరెక్టర్ నరేంద్ర కుమార్ పేషీలో ఏఐవైఎఫ్ రాష్ట్ర బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ. కల్లూరు ధర్మేంద్ర. మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నర్సింగ్ స్కూళ్లు, కళాశాలల అవకతవకలపై విచారణ జరపాలి. గత 5 సంవత్సరాలుగా ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవో ప్రకారం సంబంధిత చిరునామాల్లో నర్సింగ్ స్కూల్స్ మరియు కళాశాలలు నిర్వహించకుండా ఇతర ప్రాంతాల్లో, జిల్లాల్లో నిర్వహిస్తున్నారని, అలాగే ఒకే భవనంలో 2 నుండి 6 ఇన్స్టిట్యూషన్స్ నిర్వహించడం, భవనాలు, ఫ్యాకల్టీ, మౌలిక వసతులు, విద్యార్థులు క్లినికల్ సైడ్ ప్రాక్టీస్ చేస్తున్నారా లేదా అనే విషయాల పట్ల బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థుల భవిష్యత్తును, ప్రభుత్వ వ్యవస్థని భ్రష్టు పట్టించిన ఈ అధికారుల పైన, మరియు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ లో నర్సింగ్ ఎడ్యుకేషన్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దాసు కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ ల పైన ఏసీబీ ద్వారా విచారణ చేయించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా నర్సింగ్ కళాశాలల్లో లెక్చరర్ ప్రమోషన్లలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటున్నదని, ఏడాదిగా ప్రమోషన్లు చేపట్టకపోవడంతో దాదాపు 200 మందికిపైగా నర్సింగ్ ఆఫీసర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. స్టాఫ్ నర్సులుగా పనిచేస్తూ ఎంఎస్సీ నర్సింగ్ చేసిన వారికి ఈ పదోన్నతులు ఇవ్వాల్సి ఉండగా.. అధికారుల అలసత్వం కారణంగా ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 560 లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉండగా, ఇటీవల 93 మందికి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించారని, దీంతో ఖాళీల సంఖ్య 653కు చేరిందన్నారు. అదేవిధంగా నర్సింగ్ ఆఫీసర్లకు లెక్చరర్ పోస్టులు ఇప్పిస్తానని చెప్పి డీఎంఈ కార్యాలయంలో పని చేసే ఓ మహిళాధికారి గతంలో 100 మంది వద్ద ఒక్కొక్కరి నుంచి రూ.10 వేలు వసూలుచేసినట్టు ఆరోపణలున్నాయన్నారు. ఇటీవల 12 మందికి అర్హత లేకున్నా.. ప్రమోషన్లు కల్పిస్తానని చెప్పిన సదరు మహిళాధికారి ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.2 లక్షలు వసూలు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు.

రాష్ట్రంలో నర్సింగ్ విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ.. తగిన సంఖ్యలో బోధనా సిబ్బంది లేకపోవడంతో తరగతుల నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. కొత్తగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో శాశ్వత అధ్యాపకులు లేకపోవడం వల్ల క్లినికల్ శిక్షణ సజావుగా సాగడంలేదన్నారు. రాష్ట్రంలోని కొన్ని నర్సింగ్ కాలేజీల్లో 20 మంది అధ్యాపకులు ఉండాల్సి ఉండగా.. కేవలం ఇద్దరు చొప్పున ఉన్నారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నర్సింగ్ స్కూళ్లు, కళాశాలల అవకతవకలపై పూర్తి స్థాయి విచారణ జరిపి,చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్ రాష్ట్ర సమితి సభ్యులు ఆర్. బాలకృష్ణ, పి. శివ కుమార్, షేక్ మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విపత్తుగా గుర్తించాలి


- రైతులకు పెద్ద మొత్తంలో నష్టపరిహారం చెల్లించాలి
- నష్టం అంచనాలు తక్కువగా ఉన్నాయి
- పంటలతోపాటు ఆస్తి నష్టం కూడా అధికమే : షర్మిల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల కోరారు. మొంథా తుపానుకు రైతులు భారీగా నష్టపోయారని, వారిని ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుండాలని గురువారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. ఏపీలో 20 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే, అధికారులు కేవలం 2.88 లక్షల ఎకరాల్లోనే నష్టం జరిగినట్లు తక్కువ అంచనా వేశారని, ఇది రైతుల్ని మోసం చేయడమేనని ఆమె అన్నారు. ఇది కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసంగా మేము పరిగణనిస్తున్నామని తెలిపారు. వెన్నుముక లాంటి రైతన్నకు అండగా నిలబడే సమయం ఇదని పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో పెద్దన్న పాత్ర పోషించే చంద్రబాబు రాష్ట్రానికిది ఆపద కాలమనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పంటలతో పాటు ఆస్తి నష్టం అధికమేనని చెప్పారు. సర్వం కోల్పోయిన వారి సంఖ్య లక్షల్లోనే ఉందని తెలిపారు. మోడీ మోసాలు చూస్తూ ఇన్నాళ్లు మోకరిల్లిన సీఎం చంద్రబాబు.,ఇప్పుడైనా నోరు విప్పాలన్నారు. జాతీయ విపత్తుగా గుర్తించాలని డిమాండ్ చేయండని కోరారు. జరిగిన నష్టానికి కేంద్రం నుంచి పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం తీసుకురావాలని సూచించారు. తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి...

- కాంగ్రెస్ పార్టీని ఆదరించండి... భారీ మెజార్టీతో గెలిపించండి
- జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సీహెచ్ విజయ రమణ రావు,ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. గడిచిన రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, "రైజింగ్ తెలంగాణ" కోసం భవిష్యత్తు ప్రణాళికలను ప్రజలకు వివరించారు. ప్రతిపక్షాలు పనిగట్టుకొని కావాలని చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే అజెండాగా పని చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి స్థానికంగా పాల్గొననున్న "కార్నర్ మీటింగ్" ఏర్పాట్లపై స్థానిక నాయకులతో కలిసి సమీక్షించారు. పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతి వ్యూహాలపై కేడర్ కు దిశా నిర్దేశం చేశారు.

# మొంథా తుఫాన్ ప్రభావంతో 4,47,864 ఎకరాల్లో పంట నష్టం

- వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల్లో ఎక్కువగా పంట నష్టం ● వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదిక పంట నష్టం వివరాలు వెల్లడి
- పూర్తి స్థాయి సర్వేతో పంట నష్టం పెరగొచ్చు ● నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకుంటాం ● వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మొథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పంట నష్టంపై ప్రాథమిక నివేదికను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం నాడు ఒక ప్రకటనలో ప్రకటించారు. తుఫాన్ ప్రభావంతో 12 జిల్లాల్లో 179 మండలాల్లో 2,53,033 మంది రైతులకు చెందిన 4,47,864 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ,పూర్తి స్థాయిలో సర్వే చేశాక పంట నష్టం పెరగొచ్చని మంత్రి తుమ్మల వెల్లడించారు. పంట నష్టం ప్రాథమిక వివరాలు చూస్తే వరి 2,82,379 ఎకరాల్లో పత్తి 1,51,707 ఎకరాల్లో నష్టపోయినట్లు నివేదికలో తెలిపారు. పంట నష్టం ఎక్కువగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో చోటు చేసుకుంది. 1,30,200 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లగా ,తరువాత స్థానంలో ఖమ్మం జిల్లా 62,400 ఎకరాల్లో, నల్గొండ జిల్లాలో 52,071 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక నివేదికలో తెలిపారు..... నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకుంటాం... మంత్రి తుమ్మల మొథా తుఫాన్ ప్రభావంతో నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. వరద ప్రభావిత జిల్లాల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటిస్తారని రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తుమ్మల ప్రకటించారు. ఎకరాకు ఎంత పంట నష్ట పరిహారం ఇవ్వాలో సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకుంటామని మంత్రి తుమ్మల వెల్లడించారు.

# ఢిల్లీలో భారత్ ఇంటర్నేషనల్ రైస్ కాన్ఫరెన్స్

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తెలంగాణ స్టాల్..




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గురువారం నాడు న్యూఢిల్లీలోని భారత్ మండపం హాల్ నెం.14లో నిర్వహించిన భారత్ ఇంటర్నేషనల్ రైస్ కాన్ఫరెన్స్లో .. తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. తెలంగాణ బియ్యం ఎగుమతి సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసే ఉద్దేశంతో ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొనట్టు.. తెలంగాణ రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ కమిషనర్, స్టీఫెన్ రవీంద్ర వివరించారు. ఈ సమావేశానికి వచ్చిన వివిధ దేశాల ప్రతినిధుల దృష్టిని తెలంగాణ స్టాల్ ఆకర్షించింది. కువైట్, ఆఫ్రికా దేశాల ప్రతినిధి.. ఎన్సీఈఎల్ ఎండీ ఉనుపోమ్ కౌసిక్, ఇండియన్ రైస్ ఎక్స్‌పోర్టర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ప్రేమ్ గార్గ్, దేశవ్యాప్తంగా ఉన్న అనేక మంది ప్రముఖ బియ్యం ఎగుమతిదారులు తెలంగాణ స్టాల్‌ను సందర్శించారు. ఎంటీయూ 1010, ఆర్ఎన్ఆర్ 15048, బీపీటీ 5204, కేఎన్ఎం 1638, కేఎన్ఎం 118 – జై శ్రీరామ్, హెచ్ఎంటీ సోనా, చిట్టిముత్యాలు వంటి ప్రీమియం రకాల బియ్యాన్ని తెలంగాణ స్టాల్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ.. 'తెలంగాణలో పండించే బియ్యాన్ని ఇప్పటికే ఫిలిప్పిన్స్‌కు ఎగుమతి చేస్తున్నాం. అలాగే మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేసేలా ప్రయత్నాలు చేస్తున్నాం. బియ్యం ఎగుమతి పెరిగితే.. తెలంగాణ రైతులకు చాలా మేలు జరుగుతుంది' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ కమిషనర్, ఎక్స్-అఫీషియో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం. స్టీఫెన్ రవీంద్ర, సెక్రెటరీ కోఆర్డినేషన్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ అదనపు డైరెక్టర్ రోహిత్ సింగ్ ,ఇతర పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓడితేనే అసెంబ్లీ ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది

## సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కాంగ్రెస్‌పై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్ లో కాంగ్రెస్‌పై కేటీఆర్ ట్వీట్ చేశారు. ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తోంది . అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తుంది. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆపదమొక్కులు మొక్కుతున్నది. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన డిపాజిట్‌ను కోల్పోయేలా ప్రజలు చేసినప్పుడు మాత్రమే, 2023లో వారు ఇచ్చిన ఆరు హామీలు, 420 వాగ్దానాలను అమలు చేయడం కాంగ్రెస్ ప్రారంభిస్తుంది. కాంగ్రెస్ మరియు దాని నాయకత్వానికి గుణపాఠం చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సరైన వేదిక కానీ కేటీఆర్ అన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దామోదర రాజనర్సింహా, జూపల్లి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం జోరుగా సాగుతోంది. ఎర్రగడ్డ డివిజన్ లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా.. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఛత్రపతి శివాజీ నగర్, ఆనంద్ నగర్, బంజారా నగర్, ప్రేమ్ నగర్, ఓల్డ్ సుల్తాన్ నగర్, నూర్ మజిద్, న్యూ సుల్తాన్ నగర్, జామా మజిద్, నేతాజీ నగర్, రాజీవ్ నగర్ లో గడగడపకు తిరుగుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పేదల సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ. 500కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. నవీన్ యాదవ్ స్థానికుడు కావడంతో ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో రోడ్లు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఆయన గెలుపుతో జూబ్లీహిల్స్ అభివృద్ధి వేగవంతం అవుతుందని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసి పని చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, డా. రాజేష్ రెడ్డి, శ్రీగణేష్, డైరీ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు, కార్పొరేటర్ విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆకలి తీర్చిన అంగన్వాడిలు

# అభినందిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వరద ప్రభావం తీవ్రంగా ఉన్న హన్మకొండలోని సమ్మయ్యనగర్, అమరావతినగర్, టీవీ టవర్ ప్రాంతాల్లో వరద ప్రభావిత ప్రాంతాల నుండి రక్షించబడిన పిల్లలకు వేడిగా వండిన బాలమృతం పంపిణీ చేసిన అంగన్వాడి సిబ్బంది. అంగన్వాడి సిబ్బంది చొరవ తీసుకొని చిన్నారుల ఆకలి తీర్చినందుకు అభినందించిన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముందా తుఫాను నేపథ్యంలో అంగన్వాడి సిబ్బంది చర్యలను అభినందించిన మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా పాల్గొన్నారు.

# డిజైన్, ఇన్నోవేషన్‌కు ఏఐసిటీఈ కట్టుబడి ఉంది

- ఐసీటీ చైర్మన్ ప్రొ. టి.జి. సీతారామ్ ● తెలంగాణకు వర్ధమాన్ కాలేజ్‌కి ఏఐసిటీఈ నోడల్ సెంటర్‌గా ఎంపిక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇన్నోవేషన్, డిజైన్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్షిప్ (ఐడీఈ ) పై రెండు రోజుల సామర్థ్యాభివృద్ధి వర్క్‌షాప్ గురువారం శంషాబాద్ సమీపంలోని వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్ మానవ కేంద్రిత పద్ధతిలో సృజనాత్మకత, సమస్య పరిష్కారం, డిజైన్ థింకింగ్‌పై దృష్టి సారించింది. వివిధ కేస్ స్టడీలు, ఇన్నోవేషన్ మోడ్యూల్‌లు, మరియు వర్ధమాన్ ఇన్క్యూబేషన్ సెంటర్ సందర్శన కార్యక్రమంలో భాగంగా ఉన్నాయి. ఈ బూట్‌క్యాంప్‌ను ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటీఈ ), మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ సెల్ (ఎంఐసీ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ, ఎన్సిఈఆర్టీ %ు%, స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్, వాధ్వానీ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ దేశవ్యాప్త కార్యక్రమం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టితో రూపుదిద్దుకుంది. విద్యార్థులు ఇన్నోవేషన్ అంబాసిడర్లలో సృజనాత్మకత, డిజైన్ మరియు ఎంటర్‌ప్రెన్యూరియల్ నైపుణ్యాలను పెంపొందించడం దీని లక్ష్యం.

ఈ కార్యక్రమాన్ని ఏఐసిటీఈ చైర్మన్ ప్రొ. టి.జి. సీతారామ్, వైస్ చైర్మన్ డా. అభయ్ జెరే, దీరజ్ సాహు, అదనపు కార్యదర్శి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ, కేంద్ర ప్రభుత్వం , 21 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 26 లొకేషన్లలో వర్చువల్‌గా ప్రారంభించారు. హైదరాబాద్‌లో జరిగిన స్థానిక ప్రారంభోత్సవానికి యోగేష్ వాధవాన్, ఏఐసిటీఈ – ఎంఐసీ ప్రతినిధి (మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, న్యూ ఢిల్లీ) హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వర్ధమాన్ కాలేజ్‌ను తెలంగాణ రాష్ట్రానికి నోడల్ సెంటర్‌గా ఎంపిక చేసిన కారణం, దాని బలమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు ఇన్నోవేషన్ ఇన్క్యూబేషన్ అనుభవం అని తెలిపారు. ఈ శిక్షణలో 80 మంది ప్రతినిధులు జిల్లా విద్యా అధికారులు, , జిల్లా సైన్స్ అధికారులు, డీఐఈటీ , అధ్యాపకులు పాల్గొన్నారు. స్థానిక ప్రారంభోత్సవంలో ప్రముఖ అతిథులుగా పీ. రాజీవ్, జాయింట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష, తెలంగాణ ప్రభుత్వం తో పాటు యోగేష్ వాధవాన్, ఏఐసిటీఈ ప్రతినిధిబీ షేక్ వసీం మరియు డా. రాజేశ్ కందులా, వాధ్వానీ ఫౌండేషన్‌బీ ప్రొ. జె.వి.ఆర్. రవీంద్ర, ప్రిన్సిపల్ నోడల్ సెంటర్ హెడ్ మరియు డా. జె. కృష్ణచైతన్య, నోడల్ సెంటర్ ఎస్పీఓసి పాల్గొన్నారు. వర్చువల్ గా ప్రారంభోత్సవంలో ప్రొ. టి.జి. సీతారామ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం మూడు దశల్లో జరుగుతుందని తెలిపారు. మొదటి దశలో 7 లొకేషన్లు, తదుపరి దశల్లో 8 మరియు 11 లొకేషన్లు నవంబర్ ప్రారంభం మరియు మధ్యలో జరుగుతాయని వివరించారు. "డిజైన్ థింకింగ్ మానవ కేంద్రిత ఆవిష్కరణ దృక్పథం 'వికసిత భారత్' సాధనలో కీలక పాత్ర పోషిస్తుంది," అని ఆయన అన్నారు. "ఎడ్యుకేషన్ ఆఫీసర్లు మార్పు రాయబారులు. విద్యార్థుల్లో ఇన్నోవేషన్ విత్తనాలను నాటండి. జాబ్ సీకర్స్ కాకుండా జాబ్ గివర్స్ సృష్టిద్దాం," అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 21 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 1,500 మంది అధికారులను శిక్షణ ఇవ్వడం లక్ష్యమని ఆయన తెలిపారు. అనంతరం దీరజ్ సాహు





మాట్లాడుతూ, ఇన్నోవేషన్ అనేది ఉత్పత్తులకే పరిమితం కాకుండా ప్రక్రియలు, సేవలు రూపాంతరం చెందడం కూడా అని పేర్కొన్నారు. తక్షణ డెలివరీ, అగ్రిగేషన్ మోడల్స్ వంటి ఉదాహరణలు పరిశ్రమలను ఎలా మార్చాయో వివరించారు. డా. అభయ్ జెరే మాట్లాడుతూ, ఈ ఐడీఈ బూట్‌క్యాంప్ భారత్‌లో తొలిసారిగా జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమమని, ఇది ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ విజన్‌తో ప్రేరణ పొందిందని తెలిపారు.

ప్రొ. జె.వి.ఆర్. రవీంద్ర, ప్రిన్సిపల్ మాట్లాడుతూ, "మన తరగతులను ఇప్పుడు ఇన్నోవేషన్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్షిప్ కేంద్రాలుగా మార్చే సమయం వచ్చింది. వర్ధమాన్ ఇప్పటికే 30%-%40 స్టార్టప్‌లను ఇన్క్యూబేట్ చేసింది, వీటిలో కొన్ని ఆదాయం ఆర్జించే దశలో ఉన్నాయి," అన్నారు. డా. కృష్ణ చైతన్య జనపాటి మాట్లాడుతూ ఈ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ముగుస్తుందని వెల్లడించారు.

# సీఆర్ నాయుడుకు టీడబ్ల్యూజేఎఫ్ నివాళులు

## ముగిసిన అంత్యక్రియలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః అనారోగ్యంతో మరణించిన సీనియర్ పాత్రకేయుడు చెరుకూరి రంగయ్య నాయుడు అలియాస్ సీఆర్ నాయుడు భౌతిక కాయానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ తరపున నివాళులర్పించారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్ గురువారం పటాన్ చెరు భీరంగూడలోని సిఆర్ నాయుడు నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సీఆర్ నాయుడు భార్య ఝాన్సీలక్ష్మీ, కూతురు హిమబిందు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# క్రైసెస్ మేనేజ్ మెంట్

# కింగ్ చంద్రబాబు

## సంక్షోభాలను ఎన్నెన్నో విపత్తులను అధిగమించి వచ్చిన నేత

## క్రైసిస్ మేనేజ్మెంట్ స్కిల్స్‌లో బాబుకు ఎవరూ పోటీయే కారంటున్న టిడిపి



**సంక్షోభాలను అధిగమించి వచ్చిన నేత చంద్రబాబు. ఎన్నెన్నో విపత్తులను కూడా ఆయన ఎదుర్కొన్నారు. అందుకే జాతీయ స్థాయిలో సైతం గుర్తింపు పొందారు. ఆయన ముఖ్యమంత్రి అయిన కొత్తలో ఒడిస్సాకు పెను విపత్తు వచ్చింది. ఆ సమయంలో నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు. అప్పట్లో ఒడిస్సా బాధితులకు సహాయ చర్యలు చేపట్టడంలో ఏపీ ముందు వరుసలో నిలిచింది. ఇప్పటికీ ఒడిస్సా వాసులు దానిని గుర్తు చేసుకుంటారు. చంద్రబాబు హయాంలో వచ్చిన అన్ని తుఫానులను ధీటుగా ఎదుర్కొన్నారు. ప్రజల మధ్యకు వచ్చి సహాయక చర్యల్లో పాల్గొనేవారు. యథాస్థితికి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేసేవారు. అయితే గత అనుభవాల దృష్ట్యా.. భారత వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికల నేపథ్యంలో చంద్రబాబు ముందస్తుగానే రంగంలోకి దిగారు. ఏపీ ప్రజలను రక్షించేందుకు కృషి పై ఇప్పుడు జనబాహుళ్యంలో చర్చనీయాంసమవుతోంది. ఎవరెన్ని విమర్శలకు దిగినా క్రైసెస్ మేనేజ్ మెంట్లో చంద్రబాబును అగ్రభాగాన నిలిపిందనటంలో ఏమాత్రం సందేహం లేదెవ్వరికీ మరోమారు ఆయన ఎదుర్కొన్న విపత్తులప ఓసారి పరికిస్తే...**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంటే సంక్షోభాల నుంచి ఒడ్డున పడేసే సాధకుడు. తుఫాన్లు, వరదలు ఇలాంటివి ఏవి వచ్చినా అద్భుతమైన క్రైసెస్ మేనేజ్ మెంట్ చేయడంలో దిట్ట.గతంలో విశాఖ హుదూద్ తుఫాను నుంచి మొదలు భయంకరమైన తిత్లీ, బుడమేరు వరదల దాకా చెప్పుకుంటూ పోతే ఇవన్నీ చంద్రబాబు హయాంలోనే వచ్చినా ఆయన దీటుగా ఎదుర్కొన్నారు. ఆయన మామూలుగానే పద్దెనిమిది గంటలు పని చేస్తారు. ఇక విపత్తు సమయంలో ఆయన నిరంతరం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ప్రజల ప్రాణాలను కాపాడడం, విపత్తులను ఎలా ఎదుర్కోవాలో ఆయన అనుభవం ఆయనకు నేర్పింది.తాజాగా కోస్తా ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తున్న మొంథా తుఫాను సమయంలో కూడా చంద్రబాబు నాయుడు అదే క్రైసిస్ మేనేజ్ మెంట్ స్కిల్స్ ని చూపిస్తున్నారు.ప్రకృతి విపత్తులు అన్నవి సర్వసాధారణం. అయినా చంద్రబాబు ఏలుబడిలోనే అవి ఆయనకు కఠిన పరీక్షలు పెడుతున్నాగాని నెరవని ధీరుడు. ప్రస్తుతం మొంథా తుఫాను సమయంలో కూడ చంద్రబాబు నాయుడు సమర్ధత మరోసారి బయట పడింది. “ప్రకృతి విపత్తులను అడ్డుకోలేం కాని వాటి నష్టాన్ని నియంత్రించగలం, నష్ట తీవ్రతను తగ్గించగలం, మరీ ముఖ్యంగా మనుషుల ప్రాణాలను కాపాడగలం” అన్న ధీమా ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడంలో అపార అనుభవం ఉన్న చంద్రబాబుకే ఉంది. చంద్రబాబు అనుభవం, విజన్ ఆపత్కాల పరిస్థితుల్లో రాష్ట్రానికి ఎంతో ఉపయోగ పడుతోంది. అందుకే ఆయన ఆంధ్రుల పాలిట ఆపద్బాంధవుడయ్యారు.సమస్య వచ్చినప్పుడే అసలైన లీడరు ఎవరో తెలుస్తుంది. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్ని ఉపద్రవాలు ముంచు కొంచినా చాకకక్యంగా ఎదురొడ్డి నిలిచారు. సమస్యలు, ఇబ్బందులు ఉన్నచోట తాను ఉన్నానంటూ ధైర్యానిచ్చారు. ఎన్ని ఆటు పోట్లు వచ్చినా ధైర్యంగా “పవర్ హౌస్ “లా నిలబడ్డారు. విపత్కర పరిస్థితుల గురించి వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలతో అధికార యంత్రాంగాన్ని ఉరుకులు పరుగులు పెట్టిస్తారు. ముందస్తు జాగ్రత్తలతోనే ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూస్తూ ఆపత్కాల సమయంలో చంద్రబాబు నాయుడు బాధ్యతాయుతంగా చేస్తున్న కార్యక్రమాలను చూసి దేశం వ్యాప్తంగా నివ్వెరపోతున్నారు.ఏడు పదుల వయస్సులో ఆయన సాహసాన్ని చూసి జాతీయ మీడియా సైతం తెగ మెచ్చుకుంటుంది.

**హుద్ హుద్ సమయంలోలి :** 1996 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోకోనసీమ ప్రాంతంలో పెద్ద విపత్తు సంభవించింది. న ఆ పరిస్థితుల్లో కూడ ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఆ తర్వాత 2014 అక్టోబర్ 12వతేదీన హుద్ హుద్ తుఫాను వచ్చింది. ఈ సారి హుద్ హుద్ విశాఖపట్నాన్ని ఒక ఊపు ఊపింది. దీంతో చంద్రబాబు కొన్నిరోజులు విశాఖలోనే బస చేసి సహాయక చర్యలను దగ్గర ఉండి పర్యవేక్షించి నేను మీకు అండగా ఉన్నాననే నమ్మకాన్ని ప్రజలకు కలిగించారు.

### అపార అనుభవం..

చంద్రబాబు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి. పైగా సీనియర్ మోస్ట్ లీడర్. ప్రధాని నరేంద్ర మోడీ లాంటి నేత సైతం గౌరవంగా చూసుకుంటున్నారు. చంద్రబాబును వ్యక్తిగతంగా, రాజకీయపరంగానే వ్యతిరేకించారు కానీ.. చంద్రబాబు పనిని తప్పు పట్టిన సందర్భాలు లేవు. అంతెందుకు చంద్రబాబు పార్టీకి ప్రత్యర్థిగా ఉండే కాంగ్రెస్ పాలకులు, నేతలు సైతం ఆయన పనితీరును అభినందిస్తుంటారు. మొన్నటికి మొన్న ఏపీకి గూగుల్ డేటా సెంటర్ వచ్చే క్రమంలో దేశవ్యాప్తంగా వివిధ పార్టీల నేతలు ఎంతగానో అభినందించారు. చంద్రబాబు శక్తియుక్తులను పరోక్ష సమావేశాల్లో గుర్తు చేసుకున్న వారు ఉంటారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం గుడ్డిగా చంద్రబాబు చేసే ప్రతి పనిని విమర్శించడం చేస్తోంది. ఇది ఎంత మాత్రం సహేతుకం కాదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

**తిత్లీ సమయంలోనూ:** 2018 అక్టోబర్ లో వచ్చిన తిత్లీ తుఫాను ప్రభావంతో ఉత్తరాంధ్ర ప్రాంతం ఎక్కువగా నష్టపోయింది. పంటలతో పాటు ఆస్తి నష్టం కూడ ఎక్కువగానే జరిగింది. ఆ సమయంలో చంద్రబాబు శ్రీకాకుళానికి హుటాహుటిన వెళ్ళారు. సాధారణ పరిస్థితులు వచ్చేవరకు అక్కడే ఉండి బస్ లోనే బస చేశారు. తుఫానును ఆపే శక్తి ఎవరికి ఉండదు. కానీప్రాణ నష్టం జరగకుండా చంద్రబాబు తీసుకున్న చర్యలతో ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా సమర్ధవంతంగా ఎదుర్కొంటారనే పేరు వచ్చింది.

**విజయవాడ వరదలు:** గత ఏడాది సెప్టెంబర్ లో వచ్చిన బుడమేరు వరద వల్ల విజయవాడ నగరం జలమయమైంది. అయితే తన జీవితంలో ఇలాంటి ఘోర విపత్తును చూడలేదని బాధితులు మాటలు వింటుంటే చాలా బాధేసిందని చెప్పిన చంద్రబాబు రోజుల తరబడి విజయవాడ కలెక్టరేట్ లోనే ఉండి ప్రజలను ఆదుకున్న సంగతిని ఇప్పటికీ ప్రతి ఒక్కరు గుర్తు చేసుకుంటున్నారు. డబ్బై అయిదేళ్ళ వయస్సులో ఆయన అధికారులు, మంత్రులతో సమానంగా వరద ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజలకు మనో ధైర్యం ఇచ్చిన సంఘటనలు కళ్ళ ముందు కనిపిస్తూనే ఉన్నాయి,ఎలాంటి విపత్కర పరిస్థితినైనా సమర్ధవంతంగా ఎదుర్కొనే లీడరు చంద్రబాబు తప్ప మరో నాయకుడు మచ్చుకైనా కనిపించరంటే అతిశయోక్తి కాదు. అదీ సీఏం చంద్రబాబు పాలనా దక్షతకు నిదర్శనం. అందుకే చంద్రబాబు ప్రజాహృదిలో చిరస్థాయిగా నిలిచే నాయకుడు.

**సీఎంగా ఆయన ప్రధాన విధి..**

తుఫాను సహాయ కార్యక్రమాఅపార అనుభవం..చంద్రబాబు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి. పైగా సీనియర్ మోస్ట్ లీడర్. ప్రధాని నరేంద్ర మోడీ లాంటి నేత సైతం గౌరవంగా చూసుకుంటున్నారు. చంద్రబాబును వ్యక్తిగతంగా, రాజకీయపరంగానే వ్యతిరేకించారు కానీ.. చంద్రబాబు పనిని తప్పు పట్టిన సందర్భాలు లేవు. అంతెందుకు చంద్రబాబు పార్టీకి ప్రత్యర్థిగా ఉండే కాంగ్రెస్ పాలకులు, నేతలు సైతం ఆయన పనితీరును అభినందిస్తుంటారు. మొన్నటికి మొన్న ఏపీకి గూగుల్ డేటా సెంటర్ వచ్చే క్రమంలో దేశవ్యాప్తంగా వివిధ పార్టీల నేతలు ఎంతగానో అభినందించారు. చంద్రబాబు శక్తియుక్తులను పరోక్ష సమావేశాల్లో గుర్తు చేసుకున్న వారు ఉంటారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం గుడ్డిగా చంద్రబాబు చేసే ప్రతి పనిని విమర్శించడం చేస్తోంది. ఇది ఎంత మాత్రం సహేతుకం కాదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం ముఖ్యమంత్రిగా ఆయన విధి. ఆయన అప్రమత్తంగా ఉంటేనే మీడియా సైతం బాధ్యత వహించి ప్రచారం చేస్తుంది. ముందస్తు చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవకాశం ఉంది. చంద్రబాబు ఇష్టం లేకుంటే ఆయన చేసే పనులను కూడా పట్టించుకోకపోతే సరిపోతుంది.

**అనంతాత్మకుల కొండబాబు**
**9494408878**

### మొంథా విపత్తు

## చంద్రబాబుకు కొత్తటాస్క్



మొంథా తుఫాను చంద్రబాబు నాయుడు సమర్ధతకు టాస్క్ అయినప్పటికీ అపార అనుభవంతో దీటుగా ఎదుర్కొంటు న్నారు. కోస్తాజిల్లాలో నష్ట నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం వల్లే ఒక్క ప్రాణం నష్టం జరగలేదని చెప్పాలి. వారంరోజులు ముందు నుంచే హెచ్చరికలు జారీ చేయడం,పాఠశాలలకు సెలవులు ఇవ్వడమే కాక తుఫాను ప్రభావిత ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించారు. ఈ నిధులు అప్పటికప్పుడు ఖర్చు చేసేలా అధికారులకు స్వేచ్ఛ నిచ్చారు. ఎస్డీఆర్ ఎఫ్‌తో పాటు ఎన్డీఆర్ ఎఫ్ బృందాలను సిద్ధం చేసి తుఫాను ను ఎదుర్కొనేందుకు అవసరమైన సన్నద్ధతను, సమర్ధతను చంద్రబాబు నాయుడు చాటి చెప్పారు. తుఫాను తీవ్రతను దృష్టిలో ఉంచుకుని జీరో రిస్క్ ను ఏవిధంగా తీసుకోవాలో అధికారులకు దిశా నిర్ధేశం చేసి సక్సెస్ అయ్యారు.తీర లోతట్టుప్రాంతాల నుంచి ప్రజలను ప్రత్యేక శిబిరాలకు తరలించారు. ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, ఇతర వస్తువులు పంపిణీ చేశారు. 2707 తుఫాను ప్రభావిత గ్రామాలను ముందుగానే గుర్తించి ఎలాంటి నష్టం జరగకుండా తీసుకున్న చర్యలతో మొంథా తోక ముడిచిందనే చెప్పవచ్చు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 27 వేల సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశారు. విద్యుత్ ,టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. జాతీయ రహదార్లపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 851 జెసీబీలు,757 క్రేన్లు అందుబాటులో ఉంచారు. ఈ రకంగా ముందస్తు కార్యాచరణ అమలు చేయడమనేది ఒక్క చంద్రబాబు కే సాధ్యమైంది.



## ప్రకృతి సవాళ్ళకు ఎదురెళ్ళి

ప్రజలు కష్టాల్లో ఉన్నారంటే.. ప్రకృతి సవాళ్ళకు ఎదురెళ్ళడం చంద్రబాబుకు కొత్త కాదు. నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రయాణంలో అందుకు ఎన్నో ఉదంతాలు, ఘట్టాలు లేకపోలేదు.హుదూహుదూ, తిత్లీ, బుడమేరు వరదల సమయంలో కూడ ఆయనకుకష్టంలో ఉన్న ప్రజల తప్ప మరొకటి లేదు. అందుకే రేయింబవళ్ళు వాటికి ఎదురెళ్ళారు. తాను కనిపిస్తే కష్టంలో ఉన్న ప్రజలకు కొండంత ధైర్యమని నమ్మారు. ఏ విపత్కరపరిస్థితుల్లోనైనా క్షేత్రస్థాయి పర్యటనలలో ప్రజలను కలుస్తూ మరో వైపు పరిస్థితి తీవ్రతపై అధికారులతో సమీక్షలు చేస్తూ.. ఇంకొక పక్క కేంద్రానికి పరిస్థితిని వివరిస్తూ అన్నీ తానై నడిపించడం చంద్రబాబుకే సాధ్యమైంది.ప్రస్తుతం మొంథా తుఫాను విషయంలోను అదే పద్దతిని అనుసరిస్తూ ఎక్కడ ప్రాణ ,ఆస్తీ నష్టం జరగకుండా కాపాడగలిగారంటే అది చంద్రబాబుకు ఉన్న ముందు చూపనే చెప్పాలి.



# భారత్-ఆస్ట్రేలియా సెమీస్ రీమ్యాచ్



2025 వన్డే క్రికెట్ వరల్డ్కప్లో అసలైన మ్యాచ్కు సమయం ఆసన్నమైంది. సొంతగడ్డపై వరల్డ్ కప్ గెలవాలన్న కలకు టీమ్ఇండియా కేవలం రెండడుగుల దూరంలో ఉంది. కానీ, ఫైనల్కు వెళ్లాలంటే ముందుగా అసలు సిసలైన ప్రత్యర్థిని దాటాలి. గురువారం (అక్టోబర్ 30) నవీ ముంబయిలోని డి.వై. పాటిల్ స్టేడియంలో జరిగే సెమీ ఫైనల్ కేవలం ఒక మ్యాచ్ కాదు, అదొక ఎమోషనల్ ఫైట్. 8 ఏళ్ల నాటి చరిత్రను రిపీట్ చేయాలని భారత్, ఆనాటి పరాభవానికి ప్రతీకారం తీర్చుకోవాలని ఆస్ట్రేలియా ఇరు జట్లు డూ ఆర్ డై మ్యాచ్లో తలపడేందుకు రెడీ అయ్యాయి.

**2017లో 'కౌర్' తుపాన్ ఇన్నింగ్స్ :** సరిగ్గా 8 ఏళ్ల క్రితం 2017లో ఇంగ్లాండ్లోని డెర్బీలో జరిగిన సెమీ ఫైనల్ను గుర్తు చేసుకోవాలి. ఆ రోజు ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో, అప్పటి కెప్టెన్ మిథాలీ రాజ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ, భారత్కు ఆరంభంలోనే షాక్ తగిలింది. స్మృతి మంధాన (6 పరుగులు), పూనమ్ రౌత్ (14 పరుగులు) త్వరగా ఔట్ అయ్యారు. మిథాలీ (36 పరుగులు), దీప్తి శర్మ (25పరుగులు) కాసేపు నిలబడ్డా, స్కోరు నెమ్మదిగా సాగింది. ఆ టైమ్లో క్రీజులోకి వచ్చిన హర్మన్ప్రీత్ కౌర్ ఆడిన ఇన్నింగ్స్ చరిత్రలో నిలిచిపోయింది. ఆస్ట్రేలియా బౌలర్లకు చుక్కలు చూపిస్తూ కేవలం 115 బంతుల్లోనే 20 ఫోర్లు, 7 సిక్సర్లతో అజేయంగా 171 పరుగులు చేసింది. ఆ ప్రళయాన్ని ఆసీస్ బౌలర్లు ఇప్పటికి మర్చిపోలేరు. దీంతో భారత్ భారీ స్కోర్ సాధించింది.

**ఒక్క ఇన్నింగ్స్తో ఫైనల్కు!**

హర్మన్ప్రీత్ కౌర్ ఆ మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో, వర్షం కారణంగా 50 ఓవర్ల మ్యాచ్ను 42 ఓవర్లకు కుదించినా, భారత్ 4 వికెట్ల నష్టానికి 281 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఆ తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన ఆస్ట్రేలియా, భారత బౌలర్ల ధాటికి 40.1 ఓవర్లలో 245 పరుగులకే కుప్పకూలింది. అలెక్స్ బ్లాక్వెల్ (90) ఒక్కరే పోరాడినా, దీప్తి శర్మ 3 వికెట్లు, జులన్ గోస్వామి, శిఖా పాండే చెరో 2 వికెట్లు తీసి ఆసీస్ను దెబ్బకొట్టారు. దీంతో ఇండియా 36 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్కు దూసుకెళ్లింది.

**త్రుటిలో చేజారిన కప్పు!**

2017లో సెమీ ఫైనల్లో ఆస్ట్రేలియాపై అంతటి అద్భుతమైన విజయం సాధించిన టీమ్ఇండియా ఆఖరి మెట్టుపై బోల్తా పడింది. ఫైనల్లో ఆతిథ్య ఇంగ్లాండ్తో జరిగిన హోరాహోరీ పోరులో భారత్ 9 పరుగుల స్వల్ప తేడాతో ఓడిపోయింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 228 పరుగుల లక్ష్య ఛేదనలో, టీమ్ఇండియా 48.4 ఓవర్లలో 219 పరుగులకు ఆలౌటైంది. దీంతో స్వల్ప తేడాతో ఓడి వరల్డ్ కప్పు మిస్ చేసుకుంది. ఆ ఓటమితో భారత అభిమానుల గుండెలు పగిలాయి.

**సొంతగడ్డపై చరిత్ర సృష్టిస్తారా?**

సరిగ్గా 8 ఏళ్లకు భారత్కు మరో అగ్ని పరీక్ష ఎదురైంది. ఇప్పుడు మళ్లీ అదే సీన్ రిపీట్ అవుతోంది. అవే జట్లు, అవే సెమీ ఫైనల్లో తలపడనున్నాయి. ఈసారి ఆస్ట్రేలియా 2017 ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలనే కసితో బరిలోకి దిగుతోంది. మరోవైపు, టీమ్ఇండియా 2017 నాటి మ్యాజిక్ను రిపీట్ చేసి, ఈసారి సొంతగడ్డపై జరుగుతున్న టోర్నీలో ఫైనల్కు దూసుకెళ్లాలని పట్టుదలగా ఉంది. 2017లో ఆ అద్భుత ఇన్నింగ్స్ ఆడినప్పుడు హర్మన్ప్రీత్ కౌర్ అప్పుడప్పుడే ఎదుగుతున్న ప్లేయర్ మాత్రమే. కానీ, ఇప్పుడు ఆమే కెప్టెన్గా జట్టును నడిపిస్తోంది. సొంతగడ్డపై, వేలాది మంది అభిమానుల మధ్య హర్మన్ బ్యాట్ మరోసారి గర్జిస్తుందా? ఆనాటి ప్రళయాన్ని రిపీట్ చేసి, టీమ్ఇండియాను ఫైనల్కు తీసుకెళ్తుందా? అని ఫ్యాన్స్ కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. ఏదేమైనా బలమైన ఆసీస్ను ఒత్తిడి ఉండే రసవత్తరంగా ఉండడం ఖాయం!



# టైటాన్స్ ప్రయాణానికి తెర



ప్రొకబడ్డీ లీగ్ 12వ సీజన్లో తెలుగు టైటాన్స్ అద్భుత ఆటకు తెరపడింది. గత కొన్నేళ్ల పేలవ ప్రదర్శనను వెనక్కి నెట్టి ఈ సీజన్లో గొప్పగా ఆడిన టైటాన్స్.. క్వాలిఫయర్-2లో పోరాడి ఓడింది. బుధవారం హోరాహోరీగా సాగిన మ్యాచ్లో పుణెరి పల్టాన్ 50-45తో టైటాన్స్పై విజయం సాధించి ఫైనల్కు చేరుకుంది. పదో సీజన్లో ఛాంపియన్గా నిలిచిన పుణెరి.. పీకేఎల్లో ఫైనల్ చేరడమిది నాలుగోసారి. టైటిల్ కోసం శుక్రవారం ఆ జట్టు దబంగ్ దిల్లీని ఢీకొంటుంది. ఈ సీజన్లో అందరి అంచనాలనూ తలకిందులు చేస్తూ అద్భుత ప్రదర్శనతో క్వాలిఫయర్కు అర్హత సాధించిన టైటాన్స్.. పుణెరిపైనా మెరుగ్గానే ఆడింది. వరుసగా రెండో మ్యాచ్లోనూ 20 మార్కును దాటిన భరత్ హుడా 22 పాయింట్లతో టైటాన్స్ను గెలిపించడానికి గట్టి ప్రయత్నమే చేశాడు. ఆ జట్టులో విజయ్ మలిక్ 10 పాయింట్లు సాధించాడు. పుణెరి తరఫున ఆదిత్య షిండే 21 పాయింట్లు కొల్లగొట్టగా.. పంకజ్ మోహితే 10 పాయింట్లతో మెరిశాడు. ఆరంభంలో పుణెరి దూకుడుతో టైటాన్స్ 1-10తో వెనుకబడింది. దీంతో మ్యాచ్ ఏకపక్షం అవుతుందేమో అనిపించింది. కానీ తెలుగు జట్టు పుంజుకుని ప్రత్యర్థికి చేరువగా వచ్చింది. విరామ సమయానికి పుణెరి 24-20తో ఆధిక్యంలో నిలిచింది. ద్వితీయార్ధంలో టైటాన్స్ గట్టిగానే పోరాడినా ఫలితం లేకపోయింది.

# రష్మిక, సహజ శుభారంభం



చెన్నై: భారత్లో జరుగుతున్న మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ)-250 లెవెల్ ఏకైక టోర్నమెంట్ చెన్నై ఓపెన్లో తొలి రోజు భారత క్రీడాకారిణులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. భారత నంబర్వన్, తెలంగాణ అమ్మాయి సహజ యామలపల్లి... భారత రెండో ర్యాంకర్, తెలంగాణకే చెందిన భమిడిపాటి శ్రీవల్లి రష్మిక శుభారంభం చేసి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. అయితే 'లక్కీ లూజర్' హోదాలో మెయిన్ 'డ్రా'లో చోటు పొందిన వైష్ణవి అడ్కర్... 'వైల్డ్ కార్డు'తో ఆడిన రైజింగ్ స్టార్ మాయా రాజేశ్వరన్ తొలి రౌండ్లోనే వెనుదిరిగారు. ప్రపంచ 658వ ర్యాంకర్ మాయా రాజేశ్వరన్తో జరిగిన మ్యాచ్లో ప్రపంచ 346వ ర్యాంకర్ రష్మిక 6-1, 6-4తో గెలిచింది. 69 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్లో రష్మిక రెండు ఏస్లు సంధించి, ఒక డబుల్ ఫాల్ట్ చేసింది. తన సర్వీస్ను రెండుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్ను ఐదుసార్లు బ్రేక్ చేసింది. రష్మిక తన తొలి సర్వీస్లో 32 పాయింట్లకుగాను 26 పాయింట్లు, రెండో సర్వీస్లో 20 పాయింట్లకుగాను 6 పాయింట్లు స్కోరు చేసింది. ప్రపంచ 207వ ర్యాంకర్ ప్రిస్కా నుగ్రోహో (ఇండోనేసియా)తో జరిగిన మ్యాచ్లో ప్రపంచ 344వ ర్యాంకర్ సహజ 6-4, 6-2తో విజయం సాధించింది. 2 గంటలపాటు జరిగిన ఈ మ్యాచ్లో 'బర్త్డే గర్ల్' సహజ తన సర్వీస్ను మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్ను ఆరుసార్లు బ్రేక్ చేసింది. తొలి సర్వీస్లో 37 పాయింట్లకుగాను 22 పాయింట్లు... రెండో సర్వీస్లో 27 పాయింట్లకుగాను 14 పాయింట్లు స్కోరు చేసింది.

మరో తొలి రౌండ్ మ్యాచ్లో వైష్ణవి 1-6, 2-6తో ప్రపంచ 78వ ర్యాంకర్, మూడో సీడ్ డొనా వెకిచ్ (క్రొయేషియా) చేతిలో ఓడిపోయింది. ప్రిక్వార్టర్ ఫైనల్స్లో డొనా వెకిచ్తో సహజబీ ప్రపంచ 117వ ర్యాంకర్ కింబర్లీ బిరెల్ (ఆస్ట్రేలియా)తో రష్మిక తలపడతారు.

**రియా-రుతుజా జోడీ సంచలనం :** మహిళల డబుల్స్ విభాగంలోనూ భారత జోడీలకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. తొలి రౌండ్లో రియా భాటియా-రుతుజా భోస్లే జోడీ 6-2, 6-2తో మూడో సీడ్ దలీలా జకుపోవిచ్-నికా రాడిసికి (స్లొవేనియా) జంటను బోల్తా కొట్టించి క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. 80 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్లో భారత జోడీ తమ ప్రత్యర్థుల సర్వీస్ను ఆరుసార్లు బ్రేక్ చేసి, తమ సర్వీస్ను రెండుసార్లు కోల్పోయింది. మరో మ్యాచ్లో మాయా రాజేశ్వరన్-వైష్ణవి అడ్కర్ (భారత్) జంట 6-2, 1-6, 10-7తో 'సూపర్ టైబ్రేక్'లో అమీనా అన్శ్బా-ఈడెన్ సిల్వా (బ్రిటన్) జోడీపై గెలిచి ముందంజ వేసింది. అయితే అంకిత రైనా-శ్రీవల్లి రష్మిక (భారత్) జోడీకి మాత్రం తొలి రౌండ్లోనే ఓటమి ఎదురైంది. అంకిత-రష్మిక జంట 6-7 (2/7), 2-6తో మాయి హొంటామా-అకీకో ఒమాయి (జపాన్) ద్వయం చేతిలో పరాజయం పాలైంది.

# పంత్ జెర్సీపై కోహ్లి ఫ్యాన్స్ ఫైర్

టెస్టు క్రికెట్లో టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లి ఉన్నత శిఖరాలు అధిరోహించాడు. సంప్రదాయ ఫార్మాట్లో కెప్టెన్గా భారత్ను అగ్రస్థానంలో నిలిపిన కోహ్లి.. మొట్టమొదటి వరల్డ్ టెస్టు చాంపియన్షిప్లో జట్టును ఫైనల్కు చేర్చాడు. ఇక టీమిండియా తరఫున మొత్తంగా 123 టెస్టులు ఆడిన కోహ్లి.. 9230 పరుగులు సాధించాడు. ఇందులో 30 శతకాలు కూడా ఉన్నాయి. అయితే, అనూహ్య రీతిలో ఇటీవల ఇంగ్లండ్ పర్యటనకు ముందు తనకు ఇష్టమైన టెస్టు క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు కోహ్లి.

**భారత్- 'ఎ' జట్టు కెప్టెన్గా :** ఇదిలా ఉంటే.. ఇంగ్లండ్ పర్యటన సందర్భంగా గాయపడిన టీమిండియా స్టార్ రిషభ్ పంత్ రీఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. సౌతాఫ్రికా-'ఎ'తో అనధికారిక టెస్టు సిరీస్ సందర్భంగా పంత్ భారత్- 'ఎ' జట్టు కెప్టెన్గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలో ఇరుజట్ల మధ్య గురువారం బెంగళూరు వేదికగా తొలి టెస్టు మొదలైంది.

కోహ్లిని అవమానించిన పంత్?!.. ఫ్యాన్స్ ఫైర్


ఈ మ్యాచ్లో పంత్ '18' నంబర్ ఉన్న జెర్సీ ధరించడం కోహ్లి అభిమానులకు ఆగ్రహం తెప్పించింది. కాగా 18 నంబర్ విరాట్ కోహ్లిది అన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో.. "రిషభ్ పంత్ కావాలనే 18వ నంబర్ జెర్సీ ధరించి కోహ్లిని అవహేళన చేయాలని చూస్తున్నాడా?.. కోహ్లి అంటే పడని.. హెడ్కోచ్ గౌతం గంభీర్ దృష్టిలో పడి.. అతడిని ఆకట్టుకోవాలనే ఇలా చేస్తున్నాడా? అది కింగ్ కోహ్లి నంబర్. క్రీడా ప్రపంచంలో దిగ్గజ ఆటగాడు రిటైర్ అయిన తర్వాత అతడి గౌరవార్థం జెర్సీ నంబర్కు కూడా రిటైర్మెంట్ ఇవ్వాలి" అంటూ తీవ్ర స్థాయిలో కోహ్లి ఫ్యాన్స్ మండిపడుతున్నారు. కాగా ఇటీవల భారత్- 'ఎ' తరఫున ఇంగ్లండ్ లయన్స్తో మ్యాచ్లో పేసర్ ముకేశ్ కుమార్ కూడా 18 నంబర్ ఉన్న జెర్సీ ధరించగా ఇలాగే విమర్శలు వచ్చాయి.

**అసలు విషయం ఇదీ!**

ఈ నేపథ్యంలో బీసీసీఐ వర్గాలుతో మాట్లాడుతూ.. "భారత్- 'ఎ' జట్టులో జెర్సీ నంబర్లు ప్రత్యేకంగా ఎవరికీ కేటాయించబడవు. వాటిపై పేర్లు కూడా ఉండవు. కాబట్టి మ్యాచ్కు ముందు తమకు వచ్చిన జెర్సీలను ఆటగాళ్లు ధరిస్తారు. అంతర్జాతీయ స్థాయిలో మాత్రమే పర్టికులర్గా జెర్సీ నంబర్లకు ప్రాధాన్యం ఉంటుంది" అని తెలిపాయి.కాగా సౌతాఫ్రికా- 'ఎ'తో తొలి అనధికారిక టెస్టులో టాస్ గెలిచిన భారత్-'ఎ' తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో 79 ఓవర్లలో సౌతాఫ్రికా జట్టు ఏడు వికెట్ల నష్టానికి 285 పరుగులు చేసింది. భారత బౌలర్లలో తనుశ్ కొటియాన్ నాలుగు వికెట్లు తీయగా.. అన్షుల్ కాంబోజ్, గుర్నూర్ బ్రార్, మానవ్ సుతార్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.



# బేయర్న్కి 14వ వరుస విజయం



బుధవారం జరిగిన జర్మన్ కప్ రెండో రౌండ్లో కొలోన్లో 4-1 తేడాతో విజయం సాధించి బేయర్న్ మ్యూనిచ్ వరుసగా 14 విజయాల యూరోపియన్ రికార్డును నెలకొల్పడంతో హ్యారీ కేన్ డబుల్ గోల్స్ సాధించాడు. కేన్ మొదటి, టర్న్లో అద్భుతమైన కర్లింగ్ స్ట్రైక్ మరియు రెండవ భాగంలో హెడర్తో ఈ సీజన్లో 14 ఆటల్లో అతని గోల్స్ సంఖ్య 22కి చేరుకుంది. వింగర్లు లూయిస్ డియాజ్ మరియు మైఖేల్ ఒలిస్ కూడా 20 సార్లు జర్మన్ కప్ విజేతగా నిలిచారు. కొలోన్కు చెందిన రాగ్నార్ అచే ఓపెనర్ను స్కోర్షీట్లో చేర్చారు, ఇది ఈ సీజన్లో మొదటిసారిగా బేయర్న్ను వెనుకబడి ఉంచింది. 1992-93లో ఫాబియో కాపెల్లోకు చెందిన మిలన్ నెలకొల్పిన అన్ని పోటీలలో సీజన్ను ప్రారంభించడానికి 13 విజయాల రికార్డును బేయర్న్ విజయం మెరుగుపరిచింది - ఇది యూరప్లోని టాప్-ఫైవ్ లీగ్లలో మునుపటి ఉత్తమ స్కోరు.ఫామ్లో ఉన్న ఇంగ్లాండ్ కెప్టెన్ కేన్ బేయర్న్ రికార్డు బద్దలు కొట్టే పరుగులో రెండు హ్యాట్రిక్లు మరియు ఆరు బ్రేస్లు సాధించాడు, 14 మ్యాచ్లలో రెండింటిలో మాత్రమే గోల్ చేయలేకపోయాడు.బేయర్న్ కోచ్ విన్సెంట్ కొంపానీ కేన్ ఆల్ రౌండ్ సహకారాన్ని ప్రశంసించడంలో జాగ్రత్తగా ఉన్నాడు, ఎందుకంటే స్ట్రైకర్ లోతుగా పడిపోతూ ఆటను కొనసాగించాడు."ఇది కొన్నిసార్లు ఫన్నీగా ఉంటుంది - ఆట చివరిలో నేను హ్యారీ ఈరోజు స్కోర్ చేశాడా అని ఒకరిని అడిగాను మరియు అతను 'అవును, రెండు గోల్స్' అని చెప్పాడు," అని కొంపానీ జర్మనీకి చెందిన తో చెప్పాడు."కొన్నిసార్లు మీరు దానిని గమనించలేరు, ఎందుకంటే అతను జట్టు కోసం చేసే ఇతర పనులన్నీ."అంతకుముందు, బేయర్ లెవర్కుసేన్ 120 నిమిషాల తర్వాత రెండు గోల్స్ చేసి 10 మంది ఆటగాళ్ల పాడర్బోర్న్పై 4-2 తేడాతో గెలిచాడు.2024 జర్మన్ దేశీయ డబుల్ విజేతలకు నిరాశపరిచే రాత్రి స్పాట్-కిక్లకు వెళ్లడం గమ్యస్థానంగా అనిపించింది, ఆగస్టు నుండి ఓడిపోని వారి రెండవ డివిజన్ ప్రత్యర్థులపై లెవర్కుసేన్ బ్లష్లను తప్పించింది.అలెక్స్ గార్సియా ఆ తర్వాత పాడర్బోర్న్ ఈక్వలైజర్ కోసం ఒత్తిడి చేయడంతో ఫలితానికి మెరుపును జోడించాడు.నిర్ణీత సమయంలో, లెవెర్కుసేన్ తరపున అలెజాంద్రో గ్రిమాల్డో 60వ నిమిషంలో ఫ్రీ-కిక్ కొట్టాడు - ఈ సీజన్లో అతని నాలుగో డెడ్-బాల్ గోల్ - పాడెర్బోర్న్ ఆటగాడు స్టెఫానో మారినో 90వ నిమిషంలో గోల్ చేయడంతో రద్దయింది.తర్వాత అదనపు సమయంలో, గ్రిమాల్డో ఫ్రీ-కిక్కు దారితీసిన లాస్ట్-మ్యాన్ ఫౌల్ కారణంగా గంట ముందు 10 మంది పురుషులకు తగ్గించబడిన పాడెర్బోర్న్, 96 నిమిషాల్లో స్వెన్ మిచెల్ ద్వారా అద్భుతంగా ఆధిక్యంలోకి వెళ్ళాడు.కానీ మాజీ లివర్పూల్ సెంటర్-బ్యాక్ జారెల్ క్వాన్సా అదనపు-సమయ విరామానికి కొద్దిసేపటి ముందు 2-2తో స్కోరు సాధించాడు.2023-24లో విజేతలైన లెవెర్కుసేన్తో పాటు, లూకా జాక్వెజ్ మరియు కెప్టెన్ అటాకాన్ కరాజోర్ గోల్స్తో మెయిన్జ్తో 2-0తో గెలిచిన ప్రస్తుత కప్ హోల్డర్ స్టట్గార్ట్ కూడా చేరనున్నారు.సెంటర్-బ్యాక్ జాక్వెజ్ ఆరు నిమిషాలు మిగిలి ఉండగానే కార్నర్లో హెడ్తో పైకి లేచాడు. 73 నిమిషాలు ఆడిన తర్వాత, జర్మనీ మిడ్ఫీల్డర్ ఏంజెలో స్టిల్లర్ యొక్క తెలివైన డమ్మీ హోమ్ డిఫెన్స్ను మోసం చేసిన తర్వాత కరాజోర్ కౌంటర్లోకి దూసుకెళ్లాడు.లివర్పూల్ మాజీ గోల్ కీపర్ లోరిస్ కారియస్ తన షాల్కే జట్టును తోటి రెండవ డివిజన్ జట్టు డార్మ్స్టాడ్ట్ 4-0 తేడాతో ఓడించడంతో దురదృష్టకరమైన రాత్రిని ఎదుర్కొన్నాడు.బుధవారం జరిగిన ఇతర విజేతలు యూనియన్ బెర్లిన్, ఫ్రీబర్గ్, మాగ్డేబర్గ్ మరియు కైసర్స్లాటర్న్ చివరి 16లో బోరుస్సియా డార్ట్మండ్, హెర్తా బెర్లిన్, =దీ లీప్జిగ్, హాంబర్గ్, సెయింట్ పౌలి, బోరుస్సియా మోయెన్చెంగ్లాడ్బాచ్, హోల్స్టెయిన్ కీల్ మరియు బోచుమ్లతో చేరారు.

# సెమీస్లో సఫారీ సంచలనం



2025 వరల్డ్కప్లో ఫైనల్ తొలి బెర్తు కన్ఫార్మ్ అయ్యింది. తాజాగా జరిగిన తొలి ఫైనల్లో ఇంగ్లాండ్ను చిత్తుచేసిన సౌతాఫ్రికా ఫైనల్కు దూసుకెళ్లింది. వన్డే వరల్డ్కప్లో ఫైనల్కు చేరడం సౌతాఫ్రికా మహిళల జట్టుకు ఇదే తొలిసారి కావడం విశేషం. ఏకపక్షంగా సాగిన సెమీస్లో ఆ జట్టు 125 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ను చిత్తుగా ఓడించింది. 320 పరుగుల భారీ ఛేదనలో బరిలోకి దిగన ఇంగ్లాండ్ 42.3 ఓవర్లలో 194 పరుగులకే ఆలౌటైంది. మరిజేన్ కాప్ 5 వికెట్లతో ఇంగ్లాండ్ పతనాన్ని శాసించింది. నదైన్ డిక్లెర్క్ 2, అయబొంగా, లుజ్ చెరో 1వికెట్ పడగొట్టారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన 7 వికెట్ల నష్టానికి 319 పరుగులు చేసింది. కెప్టెన్ లారా వోల్వార్ట్ (169 పరుగులుబీ 143 బంతుల్లో సూపర్ సెంచరీతో చెలరేగడంతో సఫారీ జట్టుకు భారీ స్కోర్ దక్కింది. బ్రిట్స్ (45 పరుగులు) మరిజేన్ కాప్ (42 పరుగులు) రాణించాడు. చివర్లో చోలే (33 పరుగులు) మెరుపులు మెరిసింది.

సూర్య
విజయవాడ
శుక్రవారం
31 అక్టోబర్ 2025

suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# నవంబర్ 1, 2 తేదీల్లో సినిమాటికా ఎక్స్ పో 3వ ఎడిషన్




సినిమా అనేది ఒక కల. ఆ కలను సాకారం చేసేది సాంకేతికత, సృజనాత్మకత, మరియు కొత్త ఆవిష్కరణలు. అదే దిశలో సినిమాటికా ఎక్స్పో 2025 సినిమా భవిష్యత్తుకి వేదికగా ముందుకు సాగుతోంది. హైదరాబాద్ హైటెక్ సిటీలోని నవోటెల్ ICCలో నవంబర్ 1,2 తేదీలలో జరిగే ఈ "సినిమాటికా ఎక్స్పో 2025" ద్వారా ప్రపంచ సినిమా దిశగా మన అడుగులు వేస్తున్నాం. తెలుగు సినీ పరిశ్రమకు గర్వకారణమైన ఈ ఎక్స్పోను నేను, మరియు 'సినిక క్రియేటర్స్ కౌన్సిల్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వ మద్దతుతో, IndiaJoy సహకారంతో నిర్వహిస్తున్నాము. ఈ 3వ ఎడిషన్‌లో ఫుజిఫిల్మ్ వంటి ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్లు పాల్గొంటున్నాయి. సినిమాటోగ్రఫీ, VFX, వర్చువల్ ప్రొడక్షన్, AI ఫిల్మ్‌మేకింగ్ వంటి ఆధునిక సాంకేతికతలపై మాస్టర్ క్లాసులు, వర్క్‌షాప్‌లు మరియు నెట్‌వర్కింగ్ సెషన్లు జరగనున్నాయి. ఈ సంవత్సరం మా థీమ్ From Hollywood to Hyderabad: Building the Global Gateway of Cinema." ఇది కేవలం నినాదం కాదు, భారతీయ సినిమాను గ్లోబల్ వేదికపై నిలబెట్టే మా దృక్పథం. 2023లో ఇండియాలో తొలిసారి ఫిల్మ్‌టెక్ ఎక్స్పోగా "సినిమాటికా" గుర్తింపు పొందింది. 2024లో వర్చువల్ ప్రొడక్షన్ మరియు ఏఐ టెక్నాలజీని పరిచయం చేసి కొత్త దిశలో అడుగేసింది. 2025లో మన గౌరవనీయ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పిలుపు మేరకు "హాలీవుడ్ టు హైదరాబాద్" కాన్సెప్ట్‌తో భారతీయ సినిమాను అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లే కొత్త మైలురాయిగా ఈ ఎడిషన్ నిలుస్తుంది. సినిమా, టెక్నాలజీ, ఆర్ట్, మరియు కల్చర్‌లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భారత సినిమా పరిశ్రమలో సాంకేతిక విప్లవానికి మార్గదర్శకంగా నిలవడం మా లక్ష్యం. Where Filmmaking Meets the Future ఈ నినాదం కేవలం మాట కాదు, మన దిశను నిర్వచించే దారి. ఇది ఒక ఎక్స్పో కాదు. ఇది మన సినిమా భవిష్యత్తు కోసం మన సమిష్టి కృషి అవసరం. హైదరాబాద్ నుంచి హాలీవుడ్ దాకా, మన సృజనాత్మకతకు గ్లోబల్ వేదికగా నిలిచే ఈ ప్రయాణంలో ప్రతి సినీ ప్రొఫెషనల్, ప్రతి టెక్నీషియన్ భాగస్వామి కావాలి.

సినీమాటికా ఎక్స్పో 2025 సినిమా భవిష్యత్తుకి వేదిక!

తెలుగు సినిమా పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకున్న పి.జి విందా. 2004లో పరిశ్రమలో అడుగుపెట్టిన ఆయన తన అసాధారణ ప్రతిభతో అనతికాలంలోనే గొప్ప పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. రెండు దశాబ్దాలుగా ఆయన తెలుగు సినిమా రంగానికి సేవ చేస్తూనే.. ప్రపంచంలో ఎక్కడ నూతన టెక్నాలజీ ఉన్నా.. అక్కడికి వెళ్లి నేర్చుకునే తత్వం ఆయనది. అదే క్రమశిక్షణతో "సినిమాటికా ఎక్స్‌పో" అనే వేదికను స్థాపించారు. ప్రతీ సంవత్సరం మాదిరిగనే ఈ సంవత్సరం కూడా సినిమాటికా ఎక్స్ పో కార్యక్రమం నవంబర్ 1, 2 న హైటెక్స్ లో, నవొటల్ లో జరుగనుంది. గత సంవత్సరం సినిమాటికా ఎక్స్ పో కు మంచి రెస్పాన్స్ వచ్చిందని అన్నారు. ఈ సంవత్సరం బ్లాక్ బస్టర్ ఈవెంట్ ను నిర్వహిస్తున్నట్లు పి.జి విందా తెలిపారు. అలాగే ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆధారణ లభించిందని, 100 మందికి పైగా ఇంటర్ నేషనల్ ఎగ్జిబీటర్స్, స్పీకర్స్ ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫిల్మ్ మేకింగ్ గురించి, నూతన కెమెరాల గురించి అలాగే వీఎఫ్ఎక్స్ గురించి తెలుసుకోవచ్చని చెప్పారు. పి.జి విందా మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు నూతన టెక్నాలజీ నేర్చుకుంటే సినిమా ప్రపంచంలో అద్భుతాలు చేయొచ్చు అని చెప్పారు. ఓటీటీ అయినా మెయిన్ స్ట్రీమ్ అయినా ఈ వేదిక ద్వారా సినిమా అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని చెప్పారు. గత సంవత్సరంలో వేలాది మంది బ్లాగర్స్, కంటెంట్ క్రియేటర్స్, ఇన్ఫ్లూయె న్సర్స్ అలాగే ఫిల్మ్ మేకర్స్, షార్ట్ ఫిల్మ్ మేకర్స్, ఫిల్మ్ స్కూల్స్ లో మొత్తం కలిపి 40 వేలకు పైగా ఔత్సాహికులు ఈ వేదికపై కనెక్ట్ అయ్యారని చెప్పారు. తెలుగు పరిశ్రమ నుంచి కూడా అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు.

## "ది గర్ల్ ఫ్రెండ్" హై వోల్టేజ్ డ్రామా ప్రేక్షకుల్ని సర్ ప్రైజ్ చేస్తుంది

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యా నర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొంది స్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. జరిగిన ఇంటర్వ్యూలో "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా హైలైట్స్ తెలిపారు దర్శకుడు రాహుల్ రవీంద్రన్. నేను కాలేజ్ లో ఉన్నప్పుడు చూసిన ఒక ఇన్సిడెంట్ ఆధారంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా కథ రాశాను. అప్పట్లో వచ్చిన ఓ పాట కూడా నన్ను ఈ కథ రాసేందుకు ఇన్స్ ఫైర్ చేసింది. ఇలా టైమ్ ఉన్న ప్పుడు కొన్ని స్క్రిప్ట్స్ చేసుకున్నాను. ఆహా వాళ్లు మాకొక ప్రాజెక్ట్ చేయండి అని అడిగారు. వారికి "ది గర్ల్ ఫ్రెండ్" కథ పంపాను. నేను, రశ్మిక, గీతా ఆర్ట్స్ కాంబినేషన్ లో ఒక సినిమా చేయాల్సిఉండేది. "ది గర్ల్ ఫ్రెండ్" కథను అల్లు అరవింద్ గారు చదివి దీంట్లో సినిమాకు కావాల్సిన కంటెంట్ ఉంది. ఓటీటీకి వద్దు సినిమానే చేద్దామని అన్నారు. రశ్మిక, మా కాంబోలో ముందు అనుకున్న కథ పక్కన పెట్టి ఈ కథనే సినిమాగా మొదలుపెట్టాం. రశ్మికకు స్క్రిప్ట్ పంపినప్పుడు చదివి చెప్తానంది. రెండు రోజుల్లోనే స్క్రిప్ట్ మొత్తం కంప్లీట్ గా చదివి కాల్ చేసింది. ఈ మూవీ మనం వెంటనే చేస్తున్నాం, ఇలాంటి కథ ఆడియెన్స్‌కు చెప్పాలి, ఒక అమ్మాయిగా నేను ఈ కథకు చాలా కనెక్ట్ అయ్యాను, బయట ఉన్న అమ్మా యిలు అందరికీ నేను ఇచ్చే బిగ్ హగ్ ఈ సినిమా అని చెప్పింది. నేను ఏ కథ రాసినా నా స్నేహితులు సమం త, వెన్నెల కిషోర్, అడివి శేష్, డైరెక్టర్ సుజీత్..ఇలా కొంతమందికి పంపిస్తుంటా. అలా "ది గర్ల్ ఫ్రెండ్" కథ కూడా పంపాను. సమంతను ఈ సినిమాలో హీరోయిన్ గా అనుకున్నారనే వార్తలూ వచ్చాయి. సమంత ఈ స్క్రిప్ట్ చదివాక, నేను కాదు మరొక హీరోయిన్ అయితేనే ఈ మూవీకి బాగుంటారని సజెషన్ ఇచ్చింది. టీజర్, ట్రైలర్‌లో ఆడియెన్స్‌ను కావాలనే మిస్ డైరెక్ట్ చేశాం. మెయిన్ కంటెంట్ థియేటర్‌లో చూస్తేనే ఎం జాయ్ చేస్తారు. మీకు ట్రైలర్‌లో ఉన్న హై వోల్టేజ్ ఇం టెన్స్ డ్రామానే సెకండాఫ్‌లో ఉంటుంది. ఈ డ్రామా సర్ ప్రైజ్ చేస్తుంది. ఒక జంట లైఫ్ లో ఇలా జరిగింది అనేది నాకు తెలిసిన పద్ధతిలో చూపించాను. అంతే కానీ ఎలాంటి సందేశాలు, నీతులు చెప్పలేదు. సినిమా చూసి ఆడియెన్స్ ఆలోచించుకుంటారనే నమ్మకం ఉంది. నేను ఇవాళ మంచిది అనుకున్నది ఐదేళ్ల తర్వాత కరెక్ట్ కాదు అని నాకే అనిపించవచ్చు. అందుకే ఎవరికీ మెసేజ్‌లు ఇచ్చే ధైర్యం చేయను. ఇంటెన్స్ ఎమోషన్ ఉన్న లవ్ స్టోరీని రియలిస్టిక్ అప్రోచ్ లో చేశాం. రశ్మిక యానిమల్ సినిమా రిలీజై వందల కోట్ల రూపాయల వసూళ్లు సాధిస్తున్నప్పుడు నాకు కొంచెం భయమేసింది.



# టెన్షన్‌లో ప్రభాస్



ప్రభాస్ చిత్ర పరిశ్రమకొచ్చి దాదాపు పాతికేళ్లు అవుతుంది. నటుడిగా చాలా సినిమాలు చేసారు. వాటిలో రకరకాల పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించారు. ఎంతో మంది హీరోయిన్ల సరసన నటించారు. మరెంతో మంది దర్శకులు, నిర్మాతలతో కలిసి పని చేసారు. ఎన్నో సినిమా షూటింగ్ ల్లో పాల్గొన్నారు. అలాగే ఆ సినిమాలకు సంబంధించిన ఈవెంట్లకు హాజరయ్యారు. జనాలు ఎంత మంది ఉన్నా? వాళ్లు ముందు ధైర్యంగా నిలబడి మాట్లాడిన సందర్భా లెన్నో. ఇలా ఇంత అనుభవం ఉన్న స్టార్ కి కొత్త సినిమాలో నటించడం అంటే? కొత్తగా ఉత్సాహం వచ్చే పరిస్థితి ఉండదంటారు. %–%బాహుబలి%–%కి రెంట్టింపు టెన్షన్: ఎలాంటి బెణుకు లేకుండా షూటింగ్ ల్లో పాల్గొంటారు. కానీ ప్రభాస్ కి మాత్రం తాను ఏ సినిమా చేసినా? మొదటి రెండు రోజులు టెన్షన్ ఉంటుందట. సెట్స్ కు వెళ్లగానే కాళ్లు చేతులు ఒణుకుతాయన్నారు. కెమెరా ముందుకు వెళ్లగానే ఆ టెన్షన్ రెట్టింపు అవుతుందన్నారు. ఇలా రెండు రోజుల పాటు ఏ సినిమాకైనా ఇబ్బంది పడతానన్నారు. ఆ తర్వాత అక్కడ వాతావరణమంతా అలవాటు పడితే పని మామూలుగానే ఉంటుందన్నారు. ఎన్ని సినిమాలు చేసినా? ఏ సినిమాకైనా ఇది కామన్‌గా మారిపోయిందన్నారు. బాహుబలి సినిమా సమయంలో కూడా ఇలా టెన్షన్ పడినట్లు గుర్తు చేసుకున్నారు. మరికొంత మంది స్టార్లకు ఆరంభ సమస్య ఉంటుంది. కొత్త సినిమా మొదలైన మొదటి రోజు షూటింగ్ కి వెళ్లాలన్నా? వెళ్లిన తర్వాత ఎలా పని చేయాలి? అని ఆలోచనలో పడి గందరగోళానికి గురవుతారు. కెమెరా ముందు సరిగ్గా పెర్ఫార్మెన్స్ చేయలేరు. ఆ సమయంలో ఎన్ని టేక్‌లు తీసుకుంటారో? లెక్క కూడా ఉండదు. అప్పుడే దర్శకులు కూడా అసహనాకి గురై నటీనటులు పై కేకలు వేస్తుంటారు. ఇలాంటి పరిస్థితులు ఎక్కువగా కొత్త నటీనటులు చూస్తుంటారు. కెమెరా..ఆన్ సెట్స్ కొంత కాలం పాటు అలవాటు అయ్యే వరకూ దర్శకులకు కొత్త వాళ్లతో ఇలాంటి ఇబ్బందులు తప్పవు. అందుకే ఆయన మెగాస్టార్: అయితే సినిమాలంటే విపరీతమైన ఫ్యాషన్ ఉన్న నటులు మాత్రం ఎన్ని సినిమాల్లో నటించినా? కొత్త సినిమా మొదలవుతుందంటే ఒకే ఉత్సాహంతో పని చేస్తుంటారు. ఆ సినిమాని తొలి సినిమాగానే భావిస్తుంటారు. ఈ మాట ఎక్కువగా మెగాస్టార్ చిరంజీవి చెబుతుంటారు.

## మార్చి 19న 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'



రాకింగ్ స్టార్ యశ్ హీరో గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్'. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ, యశ్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇప్పటికే 'టాక్సిక్' మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాని హాలీవుడ్ స్థాయికి ధీటుగా తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమా రిలీజ్ వాయిదా పడనుందంటూ పుకార్లు వచ్చిన నేపథ్యంలో ఫిల్మ్ క్రిటిక్ తరణ్ ఆదర్శ్ నిర్మాతలను సంప్రదించి విడుదల తేదీపై క్లారిటీ తీసుకున్నారు. 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' సినిమా రిలీజ్ డేట్‌పై వచ్చిన రూమర్స్‌కి చెక్ పెట్టారు. సినిమా రిలీజ్ డేట్‌లో ఎలాంటి మార్పు లేదని నిర్మాతలు ప్రకటించినట్లే మార్చి 19, 2026కే విడుదలవుతుందని ప్రకటించారు. ఏప్రిల్ నెల నుంచి పోస్ట్ ప్రొడక్షన్‌లో భాగంగా విఎఫ్ఎక్స్ పనులు ప్రారంభమయ్యాయి. మరో వైపు యష్ ముంబైలో రామాయణ సినిమా షూటింగ్‌ను స్టార్ట్ చేశారు. టాక్సిక్ సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ వర్క్ వచ్చే ఏడాది జనవరి నుంచి ప్రారంభమవుతుంద'ని తెలియజేశారు. ఇంకా 140 రోజులు మాత్రమే ఉన్నాయని తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. టాక్సిక్ మూవీ మార్చి 19, 2026లో విడుదలవుతుందని పేర్కొంది. మెయిన్ ఫెస్టివల్స్ సీజన్ సందర్భంగా 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' రిలీజ్ కానుంది. గుడి పడ్వా, ఉగాది సహా ప్రాంతీయ నూతన సంవత్సర వేడుకలు ఒకేసారి వస్తున్నాయి. వీటితో పాటు ఈద్ పండుగ ఉండటం వల్ల ఈ రోజుల్లో బాక్సాఫీస్ దగ్గర సినిమా భారీ ప్రభావం చూపనుంది. కెజియఫ్ వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ తర్వాత యష్ నటిస్తోన్న సినిమా 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' . గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమా ఇంగ్లీష్, కన్నడలో తెరకెక్కుతోంది. దీన్ని హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.

## నందు, అవిక గోర్ రొమాంటిక్ థ్రిల్లర్ "అగ్లీ స్టోరీ"



నందు, అవికా గోర్ హీరోహీరోయిన్లగా నటిస్తున్న సినిమా 'అగ్లీ స్టోరీ'. రియాజియా ప్రొడక్షన్స్ పతాకం మీద సీహెచ్ సుభాషిణి, కొండా లక్ష్మణ్ ఈ చిత్రాన్ని నిర్మించగా ప్రణవ స్వరూప్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి శ్రీసాయికుమార్ దారా సినిమాటోగ్రఫీ చేయగా శ్రవణ్ భరద్వాజ్ సంగీతాన్ని అందించారు. శ్రీకాంత్ పట్నాయక్, మిథున్ సోమ ఎడిటింగ్ చేశారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదలైన టైటిల్ గ్లింప్స్, టీజర్, పాటలకు మంచి స్పందన లభించింది. కాగా ఈ చిత్రం నవంబర్ 21వ తేదిన ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్ర బృందం తెలిపారు. రొమాంటిక్ థ్రిల్లర్ జోనర్ లో రానున్న ఈ చిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

## యాక్షన్ డ్రామాలో కీర్తిసురేష్

సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. టాలీవుడ్ లో స్టార్ హీరో విజయ్ దేవరకొండతో వర్క్ చేస్తున్న అమ్మడు.. కోలీవుడ్ లో నటుడు మిష్కిన్ తో యాక్ట్ చేస్తున్నారని టాక్. అయితే తాజాగా కొత్త మూవీ అనౌన్స్‌మెంట్ వచ్చింది. మరోసారి మాలీవుడ్ సినిమా చేయనున్నారు అమ్మడు. కుంచాకో బోబన్ వల్లియుం తేట్టి పుల్లియుం తేట్టి ఫేమ్ రిషి శివ కుమార్ దర్శకత్వంలో కీర్తి సురేష్ యాక్షన్ డ్రామా చేయనున్నారు. పెపేగా ప్రసిద్ధి చెందిన ఆంటోనీ వర్గీస్ సరసన నటించనున్నారు. తొలిసారి ఆయనతో స్క్రీన్ ను షేర్ చేసుకోనున్నారు. రీసెంట్‌గా మేకర్స్.. పెపే కీర్తి ప్రాజెక్ట్‌గా సినిమాను ప్రకటిస్తూ డిటైల్స్ ను రివీల్ చేశారు. స్టోరీని విన్నాక పేపేతోపాటు కీర్తి సురేష్.. ప్రాజెక్ట్ పేపర్స్ పై అధికారికంగా సంతకం చేస్తున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. "యాక్షన్ అట్రాక్షన్ ను కలుస్తుంది. శక్తి శౌర్యాన్ని కలుస్తుంది! పెపే, కీర్తి సినిమాలో మొదటిసారిగా జతకట్టారు. ది డెమెస్నే కమ్స్ అలైవ్ సూన్‌గా సినిమాను వీక్షించండి" అంటూ రాసుకొచ్చారు. అయితే వీడియోలో కీర్తి సురేష్ చాలా అట్రాక్టివ్ గా కనిపించారు. స్పెషల్ సూట్ డ్రెస్ తో ఫిదా చేశారని చెప్పాలి. తన స్వాగ్ అండ్ నవ్వుతో మైమరపించారు. ఆమె మెడలో మంగళసూత్రం స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. అటు పెపే కూడా తనదైన మాస్ లుక్‌లో సందడి చేశారు. ఆయన వాకింగ్ స్టైల్ అయితే అందరినీ ఆకట్టుకుంది. ఇక సినిమా విషయానికొస్తే.. ఎవిఎ ప్రొడక్షన్స్, ఫస్ట్ పేజ్ ఎంటర్టైన్మెంట్, మార్గా ఎంట ర్టైనర్స్ బ్యానర్లపై మోను పజెదత్, ఎవి అనూప్, నవల వింధ్యన్, సిమ్మి రాజీవన్ గ్రాండ్‌గా నిర్మించనున్నారు. తారాగణం, కథాంశం, శైలి వివరణ తోపాటు సాంకేతిక సిబ్బంది గురించి మరిన్ని వివరాలు మరికొద్ది రోజుల్లో వెల్లడించనున్నారు. అయితే యాక్షన్ చిత్రం ఆర్‌డిఎక్స్‌లో చివరిసారిగా కని పించిన ఆంటోనీ వర్గీస్ ప్రస్తుతం పాల్ జార్జ్ దర్శకత్వం వహించిన కట్టా లన్ షూటింగ్‌లో ఉన్నారు. దుల్కర్ సల్మాన్ నటించిన రాబోయే చిత్రం ఐయామ్ గేమ్‌లో కూడా కనిపించనున్నారు. మరో వైపు కీర్తి సురేష్ గతంలో మలయాళ చిత్ర పరిశ్రమలో నటించిన కోర్టు డ్రామా చిత్రం వాషికి ప్రేక్షకుల నుంచి మిశ్రమ సమీక్షలు వచ్చాయి.



## పార్టీ మూడ్‌లో ముద్దుగుమ్మలు

బాలీవుడ్‌లో పార్టీలు అనేవి చాలా కామన్‌గా జరుగుతూ ఉంటాయి. దీపావళి సీజన్ లో ఎంతో మంది సెలబ్రిటీలు పార్టీలు ఇవ్వడం మనం చూస్తూనే ఉంటాం. బాలీవుడ్ స్టార్స్ అంతా కూడా హాజరు అయ్యే పార్టీలు జరుగుతూ ఉంటాయి. దీపావళి పార్టీలు మాత్రమే కాకుండా రెగ్యులర్‌గా ఏవో పార్టీలు జరుగుతూనే ఉంటాయి. బాలీవుడ్ స్టార్స్ సినిమాలతో కంటే ఎక్కువగా మీడియాలో పార్టీల కారణంగా ఉంటారు అనే టాక్ కూడా ఉంది. కొందరు ముద్దుగుమ్మలు సినిమాల్లో ఆఫర్లు లేకున్నా ఇలా పార్టీల్లో, సోషల్ మీడియాలో కనిపించడం ద్వారా వార్తల్లో నిలిచిన వారు ఉన్నారు. పార్టీలకు హాజరు అయితేనే ఇండస్ట్రీలో ఉన్నట్లు గుర్తిస్తారు అని చాలా మంది వ్యాఖ్యలు చేయడం మనం చూసే ఉన్నాం. పార్టీలకు హాజరు అయితేనే ఆఫర్లు రావడం జరుగుతుందని కొందరు ఇంటర్వ్యూల్లో మాట్లాడటం తెలిసిందే. తాజాగా అలాంటి పార్టీ ఫోటోలో వైరల్ అవుతున్నాయి. బాలీవుడ్ పార్టీలో ముద్దుగుమ్మలు... తాజాగా జరిగిన పార్టీలో బాలీవుడ్ స్టార్ కిడ్స్ అనన్య పాండే, సుహాన ఖాన్ లు పాల్గొన్నారు. ఇద్దరు కలిసి నటించిన సినిమాలు ఏమీ లేవు. అయినా కూడా ఇద్దరికి మంచి స్నేహం ఉంది. ఇద్దరూ కలిసి చాలా పార్టీల్లో పాల్గొనడం, అంతే కాకుండా రెగ్యులర్‌గా ఇద్దరూ జిమ్‌లో వర్కౌట్స్ సమయంలో కలవడం వంటి కారణాల వల్ల మంచి స్నేహితులు అయ్యారు. ఆ స్నేహం కారణంగానే తాజాగా ఒక పార్టీలో ఇలా సరదాగా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. సోషల్ మీడియాలో అనన్య పాండేకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అలాంటి అనన్య పాండే తన స్నేహితురాల్లతో కలిసి పార్టీలో పాల్గొనడంతో ఈ ఫోటోలు సహజంగానే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. వైట్ టాప్‌లో ఈ అమ్మడు మెరిసి పోతుంది అంటూ నెటిజన్స్ ఈ ఫోటోలకు తెగ కామెంట్స్ చేస్తున్నారు. సుహాన ఖాన్ సైతం వైట్ డ్రెస్‌లో కన్నుల విందు చేసింది. హీరోయిన్స్‌కి ఏమాత్రం తగ్గకుండా సుహాన ఖాన్ రెగ్యులర్‌గా ఫోటోలకు ఫోజ్‌లు ఇస్తూ నెట్టింట సందడి చేస్తూ ఉంటుంది. బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ కూతురు అయిన సుహాన ఖాన్ సహజంగానే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. అందమైన సుహాన ఖాన్ సైతం బాలీవుడ్‌లో ఇప్పటికే ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం ఈమె ఒకటి రెండు సినిమాలను చేస్తుంది. వాటికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇప్పటి వరకు సుహాన ఖాన్ చేసిన సినిమాలు పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. సొంత ఇమేజ్ తో ఆఫర్లను దక్కించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్న సుహాన ఖాన్ కి బాలీవుడ్‌లో మంచి బ్రేక్ దక్కాల్సి ఉంది. ఇప్పుడిప్పుడే కెరీర్ లో అడుగు పెడుతున్న ఈ అమ్మడు బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా నిలుస్తుందనే విశ్వాసంను చాలా మంది వ్యక్తం చేస్తూ కామెంట్ చేస్తున్నారు. లైగర్ సినిమాతో అనన్య పాండే టాలీవుడ్‌లో... ఇక అనన్య పాండే ఇప్పటికే బాలీవుడ్‌లో బిజీ హీరోయిన్ అయింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044